ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
## LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శనివారం, డిసెంబర్ 29, 2001

11శా. స. **VI** స. వాల్యూం -- **IV** నంబరు --3

శకసంవత్సరము - 1923, పుష్యం -8

***SATURDAY, THE 29th DECEMBER, 2001***

11 L.A. VI S. VOL-- IV No.3
**8 - PAUSH , 1923 - S.E.**

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( ఆరవ సమావేశము ః తొమ్మిదవరోజు )
## శనివారము, డిసెంబర్ 29, 2001

**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

## విషయ సూచిక


1. సభాకార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాత పూర్వక సమాధానములు
5. అర్జీల సమర్పణ
6. ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడిన అల్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయము
   జీ.వో. ఎమ్.ఎస్.నెం .610 అమలు గురించి
7. సభాసమక్షంలో ఉంచిన పత్రము

-----------

## సభాకార్యక్రమము

(సభ ప్రారంభం కాగానే కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సభ్యులు ''రు. 200 కోట్ల ఇండియా సిమెంట్ కుంభకోణంపై ఈ రోజే చర్చ చేపట్టాలి'' అనే ప్లకార్డ్సును డిస్ప్లే చేస్తూ వారి స్థానాలలో నిలబడినారు.)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి (మడకశిర) : మేడమ్ స్పీకర్, రు. 200 కోట్లు చేతులు మారాయి. ఇండియా సిమెంట్స్ గురించి డిస్కషన్ వస్తే బండారం బయట పడుతుందని రాకుండా చేస్తున్నారు. దీనిని డిస్కషన్‌కు రానివ్వండి. నిజానిజాలు బయటకు రావాలి. దోషులపై చర్య తీసుకోవాలి. ఇది ప్రజాస్వామ్యం. రు. 200 కోట్లకు సంబంధించిన ఫ్రాడ్.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరాలు)

డా. డి. శివరాం (కందుకూరు) : మేడమ్, రోజూ వారికి ఇదే తమాషా అయిపోయింది. సమయం వృధా చేస్తున్నారు. క్వశ్చన్ అవర్ తీసుకోండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః దీనిపై డిస్కషన్‌కు రానివ్వడం లేదని, డిస్కషన్ కావాలని వారన్నారు. ఆ మాట నిలబెట్టుకోమనండి. ఇండియా సిమెంట్ మీద చర్చ రానివ్వండి. వారి మాటకు కట్టుబడి ఉండమనండి. ఇండస్ట్రీస్ మినిస్టర్‌గారు ఉన్నారు. వారు డిస్కషన్‌కు గాను యాంగ్జయిటీగా ఉన్నారు.

MADAM SPEAKER: Adjournment Motion

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి (పులివెందల) ః అమ్మా, స్పీకర్‌గారూ, ...

(అంతరాయం)

MADAM SPEAKER: It is there in the agenda. Please resume your seat. I will not allow anybody. Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhar Reddy and others regarding sales tax and other exemptions to India Cements has been disallowed. Let us go to question hour.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః స్మాల్ సబ్మిషన్ స్పీకర్‌గారూ,

మేడమ్ స్పీకర్ః చెప్పండి ఏమిటి?

డా. వై.ఎస్ రాజశేఖర రెడ్డిః మేడమ్,..

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) ః మేడమ్ స్పీకర్, అది అజెండాలో ఉంది కదా? అజెండాలో ఉన్న దానికి కూడా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి టైం వేస్ట్ చెయ్యడం ఎందుకు? ముందు క్వశ్చన్ అవర్ కానివ్వండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అజెండాలో ఉన్న మాట వాస్తవమే. మేమూ చూశాము. ఈ రోజే కాదు. నాలుగు రోజుల నుంచీ రోజూ వస్తోంది. కానీ దురదృష్టం. డిస్కషన్‌కు మాత్రం రావడం లేదు. ఈ రోజు మీరు ఎస్యూరెన్స్ ఇవ్వండి. మీరు ఈ రోజున అన్ని ఐటెమ్స్‌ను పూర్తి చేస్తామని హామీ ఇవ్వండి. మాకు అభ్యంతరం లేదు. ఎక్కువ సేపు కూర్చోడానికి మాకు అభ్యంతరం లేదు. గం.1.30కి కావాలంటే సాధ్యం కాదు. ఈ రోజున చాలా ఇంపార్టెంట్ మ్యాటర్స్ ఉన్నాయి. షార్ట్ నోటీస్ క్వశ్చన్స్....

మేడమ్ స్పీకర్ః ఎజెండాలో ఉంది కదా? తెలిసిందే కదా?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అంత ఓపిక లేకపోతే ఎట్లాగమ్మా? షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ చాలా ఇంపార్టెంట్‌వి. వీకర్ సెక్షన్స్ హౌసింగ్ గురించి, ఇర్రిగేషన్ గురిచి, 610 జి.వొ గురించి ఉన్నాయి. లెఫ్ట్ ఓవర్ బిజినెస్ ఉంది. ఇవన్నీ పూర్తి కావాలంటే మధ్యాహ్నం గం. 1.30 లోపు సాధ్యం కాదు. ఎజెండా పూర్తి అయ్యే వరకూ హౌస్ కంటిన్యూ చేయండి. మేము కూర్చోడానికి సిద్ధంగా ఉన్నాము. ఏదో విధంగా పూర్తి చేసే బాధ్యత మీది. '' మీ వల్ల ఆలస్యం అయింది, మా వల్ల ఆలస్యం అయింది'' అని సాకు చూపితే కుదరదు. ఇష్యూ సీరియెస్‌నెస్‌ను బట్టి పోవాలి. ప్రభుత్వానికి స్పందించవలసిన బాధ్యత ఉంది.

( తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

ప్రభుత్వం స్పందించే విధానాన్ని బట్టే ప్రొలాంగ్ అవుతుంది. ఎట్టి పరిస్థితిలోను ఎజెండాను కంప్లీట్ చేసే బాధ్యత మీది. If necessary continue the sitting till 6.00 p.m.

మేడమ్ స్పీకర్ః  ఒక్క నాదే బాధ్యత కాదు. స్పీకర్‌కు మాత్రమే బాధ్యత ఉండదు. సభ్యులు కూడా కోఆపరేట్ చేసి, ఎజెండాలో ఇష్యూస్ పూర్తి చేయడానికి చూడాలి. అందరూ సహకరించాలని కోరుతున్నాను. క్వశ్చన్ అవర్, రూల్ 74, 304, షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ అన్నీ టైం డిసైడ్ చేసుకున్న ప్రకారం పోతే సమస్య రాదు. మీరంతా స్పీకర్‌కు సహకరించాలి. '' మా ఇష్టం వచ్చినట్లు మేము ఉంటాము, మీరు మాత్రం ఎజెండాను పూర్తి చెయ్యాలి'' అంటే స్పీకర్‌కు చాలా కష్టమవుతుంది.

(ఇంటరప్షన్స్)

డా. ఎం.వి. మైసూరా రెడ్డి (కమలాపురం) ః మేడమ్, మేము సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము.

మేడమ్ స్పీకర్ః రోజూ ఇదే మాట చెబుతున్నారు. మీకు తెలియదా? చూస్తున్నాం కదా?

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః టైం ఫిక్స్ చేయండి, ఇంపార్టెంట్ ఇష్యూస్.

మేడమ్ స్పీకర్ః సభ్యులు సహకరిస్తే అన్నీ పూర్తవుతాయి. ప్లీజ్ కూర్చోండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః మధ్యాహ్నం గం. 1.30కు ఇంత ఎజెండా పూర్తి కాదు.  It is impossible. ఎంత సేపయినా మేము సహకరిస్తాము. పూర్తి అయ్యే వరకూ సభ నడుస్తుందని హామీ ఇవ్వండి. ఎంత సేపయినా ఎజెండాను పూర్తి చేస్తామని హామీ ఇవ్వండి.

శ్రీ ఎన్. దివాకర రావు (లక్సెట్టిపేట) ః చెప్పండి మేడమ్, టైం ఎక్స్‌టెండ్ చెయ్యండి.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు) ః చిన్న మాట చెబితే అయిపోతుంది. ఎజెండా అయ్యే వరకూ సభ నడుపుతామని చెప్పండి.

మేడమ్ స్పీకర్ః ప్లీజ్ దయచేసి అందరూ కూర్చోండి. అందరూ సహకరిస్తే అవుతుంది.  క్వశ్చన్ నెం. 71 ....

MADAM SPEAKER: Please cooperate. We will see.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అజెండా కంప్లీట్ అయ్యే వరకూ హౌస్ నడుపుతామని చెప్పండి.

MADAM SPEAKER: I cannot say unless you cooperate with the Chair. How can I say?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః  చాలా ప్రధానమైన అంశాలున్నాయి.

ఉ.8.40

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) ః మేడమ్, చాలా ప్రధానమైన అంశాలున్నాయి.

మేడమ్ స్పీకర్‌: నేను ఎవరినీ ఎలవ్ చెయ్యడం లేదు. కూర్చోండి.

శ్రీ వనమా వెంకటేశ్వర రావు (కొత్తగూడెం) : ఒక మాట చెప్పండి. ఎజెండాను కంప్లీట్ చేస్తామని చెప్పండి.

( అధికార పక్షం నుండి అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: ఎజెండాను మీరు ఫిక్స్ చేశారు. మీతో సహకరిస్తాము. హౌస్‌టైం ఎక్స్‌టెండ్ చెయ్యమని కోరుతున్నాము.

మేడమ్ స్పీకర్‌: మీరంతా సహకరిస్తే అయిపోతుంది.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అన్నం కూడా తినకుండా కూర్చుంటాము.

మేడమ్ స్పీకర్‌: ముందు క్వశ్చన్ అవర్ కానివ్వరు. సహకరిస్తామని అంటారు. ఇదేం సహకారం?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: ఎజెండా కంప్లీట్ చెయ్యడానికి ఏం ఇబ్బంది? ఇంత పెద్ద ఎజెండా గం.1.30కి ఎట్లా కంప్లీట్ అవుతుంది? ఇది సాధ్యం కాదు. కంటిన్యూ చెయ్యండి.

మేడమ్ స్పీకర్‌: ఇప్పటికే 15 నిమషాలు వేస్ట్ అయింది.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి : నేను ఒక సజెషన్ ఇస్తాను మేడమ్. పెద్ద ఎజెండా కనుక మధ్యాహ్నం గం.1.30కు కాదంటున్నారు. ఫ్లోర్ లీడర్స్ సలహా తీసుకోండి.

మేడమ్ స్పీకర్‌: రోజూ చూస్తున్నాం కదా? గం. 1.30 తరువాత 10, 15 నిమిషాలు ఎట్లాగూ జరుగుతూనే ఉంది.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి: కాదనడం లేదు. లాస్ట్ డేస్‌కు వచ్చాం కనుక ముఖ్యమైన విషయాలున్నాయి కనుక అడుగుతున్నాము. కొంత టైం ఎక్స్‌టెండ్ చెయ్యండి. సహకరిస్తాము.

మేడమ్ స్పీకర్‌: ఎంత సహకారం వస్తుందో చూడాలి కదా?

డా. ఎం.వి. మైసూరా రెడ్డి: ఒక గంటో ఎంతో ఎక్కువ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్‌: సభ్యులు సహకరిస్తే అవుతుంది. లేకపోతే నేనేం చెయ్యను

డా. ఎం.వి. మైసూరా రెడ్డి: మేము సహకరిస్తాము. సమయం ఇవ్వండి.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి: మీకు ఇష్టం ఉండాలి కదా మేడమ్? లేదా మేము బయటకు పోతాము. మాట్లాడుకోమనండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః  అమ్మా, మీరు ఒక ఎక్స్‌పీరియెన్స్డ్ లీడర్.

మేడమ్ స్పీకర్ః అఫ్‌కోర్స్. మీరు కూడా అంతే.

డా.  వై.ఎస్. రాజశేఖర రెడ్డిః నా అంత కాకపోయినా అంతే. మేడమ్, దయచేసి కోరుతున్నాను. ఈ రోజు ఎజెండాను చూడండి. పూర్తి అయ్యే పరిస్థితి కనిపిస్తుందా?

మేడమ్ స్పీకర్ః ఎజెండా నాకూ తెలుసు. నేను అప్రూవ్ చేసిందేగా? 15 నిమిషాలు ఇప్పటికే వేస్ట్ అయింది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అదనంగా 3, 4 గంటలు కూర్చుందాము. చేద్దామని చెప్పండి. మీకు అసలు పూర్తి చెయ్యాలని ఉందా, లేదా?

మేడమ్ స్పీకర్ః మీరంతా సహకరిస్తే నాకెందుకు ఉండదు?

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కాగిత వెంకటరావు (మల్లేశ్వరం) ః అధ్యక్షా, వారు మీ మీదనే ఆరోపణ చెయ్యడం మంచిది కాదు. 20 నిమిషాల నుంచీ వారు సమయం వృధా చేస్తూ, మీ మీదనే ఈ రకంగా ఆరోపణ చెయ్యడం మంచిది కాదు.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి) ః రోజూ వారిది ఇదే విధానమా?

శ్రీ నోముల నర్సింహయ్యః  మేడమ్, 2 గంటల వరకో, 2.15 వరకో పెట్టండి. సరిపోతుంది.

మేడమ్ స్పీకర్ః ఛైర్ మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరైనది కాదు.

శ్రీ కాగిత వెంకట రావుః ఈ రకంగా వారు ఛైర్‌ను బెదిరించడం మంచిది కాదు. మీరు రూలింగ్ ఇవ్వండి. అది కరెక్ట్ కాదు. సభా సాంప్రదాయం కాదు.

(ఇంటరప్షన్స్)

మేడమ్ స్పీకర్ః నేను ఎవరినీ ఎలవ్ చెయ్యను. కూర్చోండి. క్వశ్చన్ అవర్ తీసుకుంటాము.

శ్రీ నోముల నర్సింహయ్యః మీ ఛేంబర్‌కు పిలవండి.

శ్రీ  కాగిత వెంకట రావుః మేడమ్, మీరు రూలింగ్ ఇవ్వండి.

ఉ.8.50

శ్రీ ఎన్.వరదరాజులు రెడ్డి : నేము బయటకుపోతాం అప్పుడు మీ అజెండా అంతా కంప్లీట్ చేసుకోండి.

MADAM SPEAKER: Yes, Minister for Medical and Health

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

SRI S.VIJAYARAMA RAJU (Naguru) : This is very very uncharitable.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : మేడమ్ ఇంతకు ముందు రికార్డ్స్ చూడండి. మమ్మల్ని పిలుస్తామన్నారు. ఇంతవరకు పిలవలేదు. నేను అప్పటి నుండి ఎదురు చూస్తున్నాను.

MADAM SPEAKER: I am not allowing anybody. Let us go to question hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు

## చార్మినార్, నిజామియా యునానీ ఆసుపత్రిలో ఖాళీగావున్న పదవులను భర్తీ చేయుట

ప్రశ్న నెం .71 (3622)

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) - Will the Hon'ble Minister for Medical, Health and Family Welfare be pleased to state:

a) Whether it is a fact that the posts of Dental Surgeon, Gynaecologist and Bio-Chemist and Librarian are vacant since a long time at Nizamia General (Unani) Hospital, Charminar, Hyderabad.

b) If so, the steps taken for filling up of these posts?

**MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE, (DR.N.JANARDHAN REDDY) :**

a) No Sir. The posts of Gynaecologists, Bio Chemist and Librarian are since filled up. A Dental Surgeon was also posted but not joined.

b) Necessary action is being taken to fill up the post of Dental Surgeon.

SRI AKBARUDDIN OWAISI: Madam Speaker, through you, I would like to ask the Hon'ble Minister two questions. My first question is whether it is a fact that a G.O. was issued for shifting the Ayurvedic College after a very long strike by the students. An assurance was given in the year 1998 by the then Hon'ble Minister for Health for shifting the college and a G.O. was issued. If the G.O. was issued, what is the action taken for shifting the college? If no action has been taken, when is the Government going to take action for shifting the college? Secondly, the building is a heritage building. I would request the Hon'ble Minister to please hand over the building to Heritage Department to maintain the building because the building is in a dilapidated condition. Thirdly, the lift in the hospital is not working properly. There is no sewerage system. There is shortage of medicines. Also the post - graduate students are facing lot of problems because of the shortage of teaching staff. I would like the Hon'ble Minister to answer in this regard.

DR.N.JANARDHAN REDDY: Regarding shifting of the college, it is a separate question. The question is with regard to the posting of certain doctors. Let them come in another form. I will answer. About the maintenance, we have given money. Whatever maintenance the building needs and also the equipment, definitely, we will make it. About the lift, I will see that it is immediately repaired. With regard to posting of P.G. teachers, we will see that either by way of transferring the P.G. teachers or by way of contract arrangements, all the posts are filled up.

SRI AKBARUDDIN OWAISI: Madam Speaker, the Hon'ble Minister has just mentioned that it is regarding the college. The question is regarding the shifting of the college. Through you, once again, I would like to know from the Hon'ble Minister as to whether the G.O. was issued. In case, the G.O. was issued, I would like to know the reasons as to why the G.O. was not implemented. When is the Government going to implement the G.O.? Madam Speaker, he was the Minister at that time, when the assurance was given.

DR.N.JANARDHAN REDDY: Madam Speaker, the question is whether it is a fact that the posts of Dental Surgeon, Gynaecologist and Bio-Chemist and Librarian are vacant since a long time at Nizamia General (Unani) Hospital, Charminar, Hyderabad. Regarding shifting of the college, a G.O. was issued. We will look into it.

డా. డి. శివరాం : మేడమ్ ఈ ఒక్క హాస్పిటలే కాదు, రాష్ట్రంలో మొత్తం 10 టీచింగ్ హాస్పిటల్స్ ఉన్నాయి. వాటిలో టీచింగ్ స్టాఫ్‌కు చెందిన వేకన్సీలు అనేకం ఉన్నాయి. అపాయింట్ అయిన టీచింగ్ స్టాఫ్, జీతాలు చాలక వెళ్లిపోతున్నారు. యు.జి.సి. స్కేల్స్ ఇచ్చినట్లయితే వాళ్లు తప్పకుండా ఉంటారు. దయచేసి వెంటనే టీచింగ్ స్టాఫ్ పోస్టులను ఫిల్ అప్ చేసేందుకు చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

MADAM SPEAKER: That is a separate question.

DR.N.JANARDHAN REDDY: Another question is posted today. Let him put supplementaries.

## విజయవాడ నగరంలో ఫ్లైఓవర్ బ్రిడ్జీల నిర్మాణము

ప్రశ్న నంబరు 72

శ్రీ జలీల్ ఖాన్ (విజయవాడ) , శ్రీ ఎం .బుద్ద ప్రసాద్ (అవనిగడ్డ) – గౌ.మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. వాహనాల రవాణా రద్దీ పెరగడాన్ని దృష్టిలో వుంచుకొని విజయవాడ నగరంలో ఫ్లై ఓవర్ వంతెనలు నిర్మించేందు కోసం ప్రభుత్వం వద్ద ఏవైన ప్రతిపాదనలు ఉన్నాయా?
ఆ. అయితే , వీటి పనిని ఎప్పటిలోగా చేపట్టుతారు?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎస్.ఎం .డి. ఫరూక్ ):-**

(ఎ) లేదండి
(బి) ఈ ప్రశ్నకు తావు లేదు

శ్రీ జలీల్ ఖాన్ : అధ్యక్షా, విజయవాడ నగరం వ్యాపార కేంద్రంగానూ, రాజకీయ కేంద్ర బిందువుగాను అదే విధంగా పర్యాటక రంగ పరంగానూ ఎంతో ప్రసిద్ధి చెందింది. దాంతో నగరంలో జనాభా విపరీతంగా పెరగడంతోబాటు, వాహనాల సంఖ్య కూడ విపరీతంగా పెరిగింది. దాని వల్ల నగరంలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నది. గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గౌ.ముఖ్యమంత్రిగారు విజయవాడ నగరాన్ని హైదరాబాద్ నగరంలాగా తీర్చిదిద్దుతామన్నారు. కాబట్టి కార్పోరేషన్ పరంగా గాని, ఆర్ అండ్ బి శాఖ ద్వారా గాని లేదా విజిటిడిఏ ద్వారా కాని ఫ్లై ఓవర్ బ్రిడ్జిలను నిర్మించే కార్యక్రమం ఏదైన ఉందా లేదా తెలియచేయవలసిందిగా గౌ.మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్.ఎం .డి. ఫరూక్ : అధ్యక్షా, వారు అడిగన మొదటి ప్రశ్నకు లేదండి, రెండ వ ప్రశ్నకు తావు లేదు అన్నప్పటికీ, వారు తిరిగి అడిగారు. విజయవాడ నగరంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కావలసిన డిజైన్స్ రూపొందించవలసిందిగా జి.ఓ. నంబరు 185, 24-9-1999 తేదీ ద్వారా విజయవాడ నగర కార్పోరేషన్‌ను కోరడం జరిగింది. ఆ డిజైన్స్ తయారుచేయవలసిందిగా గుంటూరులోని జె.సి. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ వారిని కోరడం జరిగింది. ఇంకా ఆ డిజైన్స్ రాలేదు. డిజైన్స్ అందిన వెంటనే ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కార్పోరేషన్ నుండి 3 కోట్ల రూ.ల వాటా రావాలి. ఆర్ అండ్ బి వారు మాకు సంబంధం లేదన్నారు. అంతే కాకుండా డిజైన్స్‌ను విటిటిడిఎ వారు పరిశీలించవలసి ఉంటుంది అని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ జలీల్ ఖాన్ : హైదరాబాద్ నుండి వచ్చే ట్రాఫిక్ అంతా అమ్మవారి గుడి పాదాల దగ్గరకు వచ్చే సరికి రోడ్డు ఇరుకుగా ఉండటం వల్ల జామ్ అయిపోయి, ఇటు పశ్చిమ నియోజక వర్గం నుండి తూర్పు నియోజకవర్గానికి వెళ్లడానికి చాల ఇబ్బంది కలుగుతున్నది. అక్కడ కొద్దిగా వర్షం పడినా రోడ్ జామ్ అయిపోయి, చిన్న చిన్న స్కూల్ పిల్లలు నడవడానికి కూడ చాల ఇబ్బందిగా ఉంటున్నది. ఈవిషయం గురించి గతంలో మేము డిడిఆర్‌సి మీటింగ్‌లోనూ మాట్లాడటం, మంత్రుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. కాబట్టి వెంటనే డిజైన్స్ తెప్పించుకొని, ఎప్పటిలోగా ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాన్ని చేపడతారు?

శ్రీ ఎస్.ఎం.డి. ఫరూక్ : గౌ.సభ్యుల అడిగిన దానికి డిటేల్డ్ రిపోర్టు నా దగ్గర ప్రస్తుతం లేదు. వారు స్పెసిఫిక్‌గా ఏదైన తెలియచేస్తే చెప్పగలను. విజయవాడ నగరంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం గురించి కృష్ణా జిల్లాకు చెందిన శాసనసభ్యులతో చర్చించి, వారి సలహాలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం .బుద్ద ప్రసాద్ : ఆంధ్రప్రదేశ్‌లోని పెద్ద నగరాల్లో ఒకటైన విజయవాడ నగరం చాల వరకు వాణిజ్య పరంగా , పర్యాటక పరంగా ప్రసిద్ధి చెందింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ నగరాన్ని అనేక విధాలుగా చిన్న చూపు చూస్తూ, దృష్టి

కేంద్రీకరించడం లేదు. ప్రత్యేకంగా విజయవాడ నగర జనాభా బాగా పెరిగింది. అంతేకాకుండా జలీల్‌ఖాన్‌గారు చెప్పినట్లుగా, ఇంద్రకీలాద్రి వద్ద హైదరాబాద్ నుండి వచ్చే ట్రాఫిక్ వల్ల అక్కడ ఇబ్బందికర పరిస్థితులున్నాయి. ఈవేల లక్షలాది మంది భక్తులు ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న కనకదుర్గమ్మను దర్శించుకోవడానికి వస్తూ ఉంటారు. ఇటీవల ముఖ్యమంత్రిగారు విజయవాడకు వచ్చినపుడు, కొండ దగ్గర భవానీ దీక్షలో ఉన్న వేలాది మంది భక్తులు అక్కడ చేరుకోవడంతో , వారు కూడ ట్రాఫిక్‌లో ఇరుక్కొనే పరిస్థితి ఏర్పడిందని అధికారులు కూడ గుర్తించారు. అంతేకాదు, విజయవాడ నగరంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిల అవసరం ఎంతైనా ఉంది. కాబట్టిఈ విషయంలో వెంటనే నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. ఒకటవ టౌన్ రెండవ టౌన్‌లను కలుపుతూ ఫ్లైఓవర్ బ్రిడ్జిలను నిర్మించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా గౌ.మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ. 9.00

శ్రీ యన్.యండి. ఫరూఖ్: అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియజేసినట్లు, విజయవాడలోని ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని ఫ్లైవోవర్ అవసరమని నేను కూడా చెప్పడం జరుగుతోంది. ఇక్కడి కార్పొరేషన్ వారు ఆర్థికంగా డబ్బు పెట్టుకునే పరిస్థితిలో లేరు. ఇతర సంస్థలతో, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీతో గాని, ఇతర ఫైనాన్షియల్ యిన్‌స్టిట్యూషన్స్‌తో గాని మాట్లాడి ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పై. రామకృష్ణుడు: గౌరవసభ్యులు ప్లకార్డ్ పట్టుకొని వున్నారు. హౌస్‌లో అలా ప్లకార్డ్ పట్టుకోకూడదు. రూలింగ్ యివ్వవలసిందిగా అడిగాను. రూలింగ్ యివ్వలేదు.

శ్రీ జలీల్‌ఖాన్: అధ్యక్షా, దాదాపు రు. 21 కోట్ల 60 లక్షలు విజయవాడ కార్పొరేషన్‌కు ప్రభుత్వం నుండి రావలసి వున్నది. ఈ నిధులను ప్రభుత్వం రిలీజ్ చేస్తే ఫ్లైవోవర్ బ్రిడ్జెస్ వచ్చే అవకాశం వుంది.

శ్రీ యన్.యం . డి. ఫారూఖ్: ప్రభుత్వ పరంగా డ్యూస్ ఏమీ లేవు. ఏవయితే ట్రాన్స్‌కోకు కట్టవలసిన డ్యూస్ వున్నాయో, వాటిని ప్రొఫెషనల్ ట్యాక్స్ నుండి తీసుకోవడం జరిగిందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

## అగ్నిమాపక కేంద్రాల మంజూరు

ప్రశ్న నెం . 73(3199)

సర్వశ్రీ డి. ఉమామహేశ్వ రరావు (నందిగామ) , ఆర్.పి. భంజ్‌దేవ్ (సాలూరు) , గద్దె బాబూరావు – గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయం తెలియజేస్తారా?

అ. రాష్ట్రంలో వున్న అగ్నిమాపక కేంద్రాల సంఖ్య ఎంత?
ఆ. అగ్నిమాపక కేంద్రాలను మంజూరు చేయడానికి అవలంబిస్తున్న ప్రమాణాలు ఏమిటి?
ఇ. పెరుగుతున్న ప్రకృతి విపత్తులకు అనుగుణంగా అగ్నిమాపక విధానాన్ని మెరుగుపరచడానికి ఏమైనా ప్రతిపాదనలు వున్నాయా?

**హోంశాఖామంత్రి ( శ్రీ టి. దేవేందర్ గౌడ్):**

అ. 253 కేంద్రాలు వున్నాయి.
ఆ. అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేయడానికి ఈ క్రింది ప్రమాణాలను అవలంబించడం జరుగుతున్నది. కనీస జనాభా 50 వేలు వుండి, అగ్నిప్రమాదాలకు ఆస్కారం అంటే పరిశ్రమలు, గిడ్డంగులు, ఇంధన స్టోరేజీలు, పెట్రోలు బంకులు, గుడిసెలు వున్న నివాస ప్రాంతాలు మొదలైనవి వుండి, గ్రామీణ ప్రాంతాలలో ఒక అగ్నిమాపక కేంద్రం నుండి మరొక అగ్నిమాపక కేంద్రానికి మధ్య దూరం 20 కిలోమీటర్ల కంటే ఎక్కువ వుండాలి. పట్టణప్రాంతాలలో 6 కి.మీ. దూరం ఉన్న ప్రదేశాలలో ఈ క్రింది షరతులకు లోబడి మంజూరుచేయడం జరుగుతున్నది.

1. స్థానిక పరిపాలన యంత్రాంగం, అంటే జిల్లా కలెక్టర్ రెండు ఎకరాల భూమిని సమకూర్చడం .
2. స్థానిక ప్రజలు రు. 50 వేలు విరాళంగా యివ్వడం . స్థానిక ప్రజలు తాత్కాలిక వసతిని ఏర్పాటు చేయడం .

ఇ. అవునండీ.

శ్రీ డి. ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడానికి ఎంత ఖర్చువుతుంది? ఈ డిపార్ట్‌మెంట్‌లో ఎంతమంది సిబ్బంది వున్నారు? ఖాళీ పోస్టులు ఎన్ని వున్నాయి? వాటిని ఎప్పటిలోగా ఫిలప్ చేస్తారు. రాష్ట్రంలో అగ్ని ప్రమాదాల సంఖ్య ఎంత? ఇందుకు గల కారణాలు ఏమిటి? అగ్నిమాపక కేంద్రాల సంఖ్య పెంచడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఈ సంవత్సరం ఈ శాఖ బడ్జెట్ ఎంత? ఈ సంవత్సరం ఎన్ని అగ్నిమాపక కేంద్రాలు మంజూరయ్యాయి?

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో నూటికి 80 శాతం తాటాకు పాకలు వున్నాయి. పెంకుటిళ్లు, శ్లాబ్డ్ హౌసెస్ 20 శాతం కూడా లేవు. నూటికి 80 శాతం తాటాకు గుడిసెలు వున్న చోట ప్రాధాన్యత యిచ్చి ఫైర్

స్టేషన్స్ మంజూరు చేస్తారా? మంత్రిగారు 20 కిలోమీటర్ల దూరం వుండాలనే నార్మ్ చెప్పారు. తాటాకు గుడిసెలు ఎక్కువగా వుండే గ్రామీణ ప్రాంతాల్లో ఈ నార్మ్ పెట్టుకుంటే యిబ్బంది వుంటుంది. గ్రామీణ ప్రాంతాలలో ఈ రూల్ సడలిస్తారా? అర్బన్ ఏరియాస్‌లో అగ్నిప్రమాదం జరిగినప్పుడు నీరు దొరకడం లేదు. పూర్వం మునిసిపల్ ఏరియాస్‌లో ఖాళీ వున్న చోట్ల ట్యాంక్స్ కట్టి నీరు నింపే వారు. ఆ విధానం పునరుద్ధరిస్తారా? చీపురుపల్లి నియోజకవర్గంలోని పొందూరులో అగ్నిమాపక కేంద్రం యిస్తూ యిస్యూ చేసిన జీవోలో ' పొందూరు ' అని ఊరిపేరు ప్రింట్ కావలసి వుండగా, ప్రింట్ కాక, చీపురుపల్లి నియోజకవర్గంలోని చీపురుపల్లి అని పడింది. చీపురుపల్లిలో ఆల్‌రెడీ ఫైర్ స్టేషన్ వుంది. దాన్ని సరిదిద్ది పొందూరులో ఎప్పటివరకు అగ్నిమాపక కేంద్రం యిస్తారు?

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల) : అధ్యక్షా, కోయిలకుంట్ల నియోజకవర్గంలో సారవంతమైన నల్ల రేగడి నేలలు వున్నాయి. నా నియోజకవర్గంలో ఆరు మండలాలు వున్నాయి. అక్కడ పెద్ద పెద్ద గడ్డివాములు వేసుకుంటారు. మా నియోజకవర్గానికి 7 సంవత్సరాలు స్పీకర్‌గా వున్న బివి సుబ్బారెడ్డిగారు ప్రాతినిధ్యం వహించారు. వారు డెప్యూటీ సియంగా కూడా వున్నారు. గత సంవత్సరం నాలుగు మండలాల్లో 8 అగ్నిప్రమాదాలు సంభవించి కోట్లాది రూపాయల ఆస్థి నష్టం జరిగింది. ఆరు మండలాలు కలిగిన నియోజకవర్గ కేంద్రంలో ఈనాటివరకు అగ్నిమాపక కేంద్రం లేదు. హోంమంత్రిగారు యిప్పటికైనా కన్సిడర్ చేసి త్వరలో అగ్నిమాపక కేంద్రం నెలకొల్పడానికి అవకాశం కల్పిస్తారా? కల్పించేట్లయితే ఎప్పటివరకు కల్పిస్తారు? కల్పించలేకపోతే మీరు అడిగిన విధంగా భూమి, డబ్బు విరాళంగా యివ్వడానికి సిద్ధంగా వున్నాము. కన్సిడర్ చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) : అధ్యక్షా, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు విషయంలో 20 కిలోమీటర్ల దూరం వుండాలని మంత్రిగారు అన్నారు. ఏజన్సీ ప్రాంతాలలో, గిరిజన ప్రాంతాలలో వందల మైళ్ల దూరం వున్నప్పటికీ ఒకే ఫైర్ స్టేషన్ వుంది. భద్రాచలం, బూర్గంపహాడ్ నియోజకవర్గాలకు కలిపి ఒకే ఫైర్ స్టేషన్ వుంది. వెంకటాపురం మండల కేంద్రంలో 1997 వేసవిలో ట్రాక్టర్‌లాగా నడుపుకొని దాన్ని మూసి వేశారు. నర్సికల్ నియోజకవర్గంలో ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు? రెండు, మూడు పర్యాయాలు మంజూరు అయినందున, ఎప్పటిలోగా అమలుచేస్తారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ బడ్జెట్ గురించి అడిగారు. మొత్తం ఫైర్ స్టేషన్స్ మన రాష్ట్రంలో 253 వున్నాయి. అందులో 232 ఫైర్ స్టేషన్స్ ఫంక్షన్ చేస్తున్నాయి. 21 ఫైర్ స్టేషన్స్ వేరియస్ రీజన్స్ వల్ల ఫంక్షన్ చేయడం లేదు. అదేవిధంగా 4816 మంది శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ వుండగా, 1284 ఖాళీలు వున్నాయి. ఈ డిపార్ట్‌మెంట్ పైన గవర్నమెంట్ రు. 38 కోట్లు సంవత్సరానికి ఖర్చు చేస్తోంది. ఒక ఫైర్ స్టేషన్ రన్ కావాలంటే గవర్నమెంట్‌కు ప్రతి సంవత్సరం రు. 25 లక్షలు ఖర్చవుతుంది. చిన్న ఫైర్ స్టేషన్స్ అవుతే 16 మంది సిబ్బంది, పెద్ద ఫైర్ స్టేషన్స్ అవుతే 28 మంది సిబ్బంది కావలసి వుంటుంది. అదే విధంగా బాబూరావుగారు 80 శాతం గుడిసెలు వున్న ప్రాంతాలలో 20 కిలోమీటర్ల దూరం అనే నిబంధనను రిలాక్స్ చేయాలని కోరారు. గైడ్‌లైన్స్ వున్నాయి. ఎక్కడయినా స్పెసిఫిక్ నెసెసిటీ వుంటే గవర్నమెంట్ రిలాక్స్ చేస్తుందని తెలియజేస్తున్నాను. చీపురుపల్లి నియోజకవర్గంలోని పొందూరులో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించిన జీవో గురించి అడిగారు. ఇమీడియేట్‌గా కనుక్కొని యాక్షన్ తీసుకుంటాము. అర్బన్ ఏరియాలో వాటర్ ట్యాంకర్స్ గురించి అడిగారు. అర్బన్ ఏరియాస్‌లో కొన్ని ప్రాంతా లలో యిబ్బంది వుంది. ఎక్కడ వాటర్ ఎవైలబిలిటి లేదో ఐడెంటిఫై చేసి ఆవిధంగా లేని చోట్ల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. రామకృష్ణారెడ్డిగారు తమ ప్రాంతంలో ఒక ఫైర్ స్టేషన్ కావాలని అడిగారు. సున్నం రాజయ్య గారు అడిగిన దానికి సంబంధించి, గౌరవ శాసనసభ్యుల రిక్వెస్ట్స్ 19 పెండింగ్‌లో వున్నాయి, ఫైర్ స్టేషన్స్‌కు సంబంధించి. మరొక 27 ఫైర్ స్టేషన్స్ రీసెంట్‌గా మంజూరు చేశాము. అందులో ఆరు స్టార్ట్ చేశారు. ఇంకా 21 స్టార్ట్ కావాలి. ఆ విధంగా 40 స్టేషన్స్‌కు పెండెన్సీ వుంది. ఫైర్ ఇంజన్స్‌కు సంబంధించిన ఎక్విప్‌మెంట్

సరిగా లేని కారణంగా  అప్‌గ్రేడ్ చేయడానికి, రు . 17 కోట్లు, రెండు, మూడు సంవత్సరాల్లో ఖర్చు చేయాలని అనుకుంటున్నాము.
ఉ.9.10

చాలా వాహనాలు పాతబడిపోయాయి.  వాటిని రిప్లేస్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని మనవి చేస్తున్నాను.

## ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు కొన్ని పి.జి. డిప్లమా కోర్సులను ఎత్తివేయుట

ప్రశ్న నెం.74 (3399)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) ,  శ్రీమతి జి. ఉమ (తెనాలి) ,  శ్రీ పల్లె రఘునాథ్‌రెడ్డి (నల్లమడ) , శ్రీ గద్దె బాబూరావు,  శ్రీమతి శోభ హైమావతి దేవి (శృంగవరపుకొండ) – గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ.  ఉస్మానియా విశ్వవిద్యాలయం ఏడు పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులను నిలిపివేసిన మాట వాస్తవమేనా?
ఆ.  అయితే అందుకు గల కారణాలు ఏమిటి? సదరు పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమా కోర్సులను కొనసాగించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు):**

అ.  అవునండి.
ఆ.  ఐదు కోర్సులకు చాలా తక్కువ దరఖాస్తులు అందినందున రెండు కోర్సులకు అసలు ఎవరూ దరఖాస్తు చేసుకోకపోవడం కారణంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం 2001–2002 విద్యా సంవత్సరం నుండి ఏడు పి.జి. డిప్లమా కోర్సులను ప్రారంభించకూడదని నిర్ణయించింది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః– అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీలో 7 పి.జి. కోర్సులను డిస్‌కంటిన్యూ చేశారని చెబుతున్నారు.  దీనికి ముఖ్య కారణం విద్యార్థులు ఆ కోర్సుల్లో చేరడం లేదని అంటున్నారు.  మరో కారణం సరైన ఫండ్సు లేనందువల్ల అధ్యాపకులు సరిగా లేక, విద్యార్థులు చేరడం లేదని అధ్యాపకుల ఆరోపణ.  దీనిలో  P.G. Diploma in Paleography (Urdu),  PG Diploma in Applied Linguistics, PG Diploma in Archival Science, Museology, PG Diploma in Functional and Translational Hindi, PG Diploma in Cartography, and PG Diploma in Child Psychology.  కోర్సులు ప్రధానమైనవి.  ఈ స్టూడెంట్ సైకాలజీ అనేది అధ్యయనం చేసేవాళ్లు ఉన్నారు.  దయచేసి, తగిన

ఫండ్సు కేటాయించి, అధ్యాపకులను ఇస్తే చేరే వాళ్లున్నారు. అందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చెప్పాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు :- ఉస్మానియా యూనివర్సిటీ వాళ్లకు ఈ డిప్లమా కోర్సులకు బడ్జెట్ ఎలొకేషన్ లేదు. వచ్చిన స్టూడెంట్సు రెస్పాన్స్‌ను బట్టి, వాళ్ల ఫీజు నుంచి పార్ట్‌టైము లెక్చరర్సును పెట్టి, వర్కింగ్ పర్సన్సుకు ఫెసిలిటేట్ చేయాలని, ఈవినింగ్ టైములో వీటిని నడిపిస్తున్నారు. ఈ సంవత్సరం 7 కోర్సులకు రెస్పాన్సు రాలేదు. 3 కోర్సులకు స్టూడెంట్సు దరఖాస్తు చేయలేదు. ఒకవేళ వచ్చే సంవత్సరం రెస్పాన్సు వస్తే వర్కింగ్ ఎంప్లాయీస్ నుంచి గాని, మిగతా వారి నుంచి గాని వస్తే, తప్పకుండా ఈ కోర్సులను నడిపించడానికి ఏర్పాటు చేస్తున్నాము. ఇవి కాక ఇంకా 10 కోర్సులు బాగా నడుస్తున్నాయి. వాటిని నడిపిస్తున్నాము. ఈ 7 మాత్రం రెస్పాన్సు రానందువల్ల క్లోజ్ చేశాము. మిగతా 10 రెస్పాన్సు బాగా ఉన్నందున ఈవినింగ్ కోర్సులుగా నడిపిస్తున్నాము.

డా. జి. ఉమ :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు తమ జవాబులో విద్యార్థులు ఎవరూ అప్లయి చేయలేదన్నారు. అయితే ఎంట్రన్సు ఎగ్జామినేషను అనేది కండక్టు చేయడానికి ఉన్న పర్సంటేజ్ ఆఫ్ సీట్స్‌లో ఎంతమంది దరఖాస్తు పెట్టుకుంటే కండక్టు చేయడానికి అవకాశం ఉంటుంది? ఈ పాలియోగ్రఫీ అనేది ఏనిషెంట్ రైటింగ్‌కు సంబంధించింది. దీనిని పూర్తిగా తీసివేస్తే ఇందులో నిష్ణాతులు లేకపోవడం వల్ల భవిష్యత్తులో అనేక ఇబ్బందులు పడాల్సివస్తుంది. కాబట్టి ఉన్న సీట్సు తగ్గించి, ఈ కోర్సును కంటిన్యూ చేయడానికి అవకాశం ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి) :- అధ్యక్షా, విద్యార్థుల నుంచి సరైన స్పందన లేదని కొన్ని కోర్సులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. గత సమావేశంలో కూడా రాష్ట్రవ్యాప్తంగా అనేక బిసిఎ కాలేజీలకు రాష్ట్ర ప్రభుత్వం పర్మిషను ఇవ్వడం జరిగింది. కాని బిసిఏ కాలేజీలకు సెంట్రలైజ్డ్ అడ్మిషన్సు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఈ విద్యార్థులు చేరకపోవడం వల్ల ఆ కాలేజీలు మూత పడ్డాయి. స్థానికంగా మిగతా డిగ్రీ కాలేజీల మాదిరిగానే దరఖాస్తు చేసుకుని, భర్తీ అయ్యే విధంగా ఈ బిసిఎ కాలేజీలలో కూడా ఆ పద్ధతిని అమలు చేయమని అడగడం జరిగింది. తప్పకుండా ఆలోచిస్తామని అప్పట్లో ముఖ్యమంత్రి గారు కూడా అన్నారు. ఒక ప్రకటన ఇస్తామని అన్నారు గానీ అటువంటి ప్రకటన ఇంతవరకూ రాలేదు. ఈ సంవత్సరం చాలవరకు బిసిఎ కాలేజీలు మూతపడినాయి. డిగ్రీ కోర్సుల మాదిరిగా నేరుగా ఈ విద్యార్థులు కూడా చేరడానికి ప్రభుత్వం అనుమతి ఇస్తే ఈ కాలేజీలు నడిచే అవకాశం ఉంటుంది. మూత పడిన డిప్లమా కోర్సులు భవిష్యత్తులో ఉపయోగపడతాయి కనుక వాటిని సరైన వసతులతో నడిపిస్తే అవి నడవడానికి వీలుంటుంది.

డా.కె. లక్ష్మణ్ (ముషీరాబాద్) :- అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటులో పిజి డిప్లమా ఇన్ అర్బన్ అడ్మినిస్ట్రేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కోర్సు కొనసాగుతోందా లేదా? దీనితోబాటు ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న ఎఫ్లియేటెడ్ కాలేజీలలో అదే విధంగా కానిస్టిట్యూంట్ కాలేజీలలో గ్రాడ్యుయేషను లెవెల్‌లో జియాలజీ సబ్జెక్టును తీసివేశారా? పి.జి.లో జియాలజీ సబ్జెక్టు సీట్సు తగ్గించి, దానిని ఎత్తివేసే ఉద్దేశంతో ఉన్నారా?

శ్రీ కరణం రామచంద్రరావు :- రెగ్యులర్ పిజి కోర్సులలో సీట్సు తగ్గించలేదు. అవి సక్రమంగానే నడుస్తున్నాయి. ఇవి డిప్లమా కోర్సులు. ఎవరైతే ఉద్యోగులుంటారో వారి కొరకు ఈవెనింగ్ కోర్సులు చెబుతున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బడ్జెటు ఇవ్వలేదు. స్టూడెంట్సు నుంచి వచ్చే ఫీజుతో వీటిని నడిపిస్తున్నారు.

ఉమగారు అడిగినది, ఉస్మానియా యూనివర్సిటీలో నంబరాఫ్ శాంక్షన్డ్ సీట్సు కంటే తక్కువ అప్లికేషన్సు వస్తే అక్కడ ఎంట్రన్సు టెస్టు పెట్టడం లేదు. పెట్టిన దానిలో 75 శాతం రెస్పాన్సు ఉంటేనే ఆ కోర్సులను రన్ చేయాలని ఆలోచిస్తున్నాము. ఆ మాదిరిగా ఈ సంవత్సరం 3 కోర్సులకు అప్లికేషన్సు తక్కువ వచ్చినందువల్ల, నంబరాఫ్ సీట్సుకు సరిపడా రానందున ఎంట్రన్సు టెస్టు పెట్టలేదు. మిగతా వాటికి ఎంట్రన్సు టెస్టు పెట్టడానికి 75 శాతం విద్యార్థులు రాలేదు. ఈ 7 కోర్సులను మాత్రమే టెంపరరీగా క్లోజ్ చేయడం జరిగింది. రెస్పాన్సు వస్తే వచ్చే సంవత్సరం అడ్మిట్ చేస్తారు.

లక్ష్మణ్ గారు అడిగేరు, 10 కోర్సులకు డిమాండు బాగా ఉంది. కంప్యూటర్ అప్లికేషన్సు, మేనేజ్‌మెంట్ ఇన్‌ఫర్మేషను సిస్టం, మార్కెటింగ్, పర్సనల్ మేనేజ్‌మెంట్, రూరల్ డెవలప్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్ కోర్సులు బాగా నడుస్తున్నాయి. పబ్లిక్ అడ్మినిస్ట్రేషను గురించి పూర్తిగా తెలుసుకుని చెబుతాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఎకనామిక్‌గా ఎడ్యుకేషనులో ఆలోచిస్తే చాలా సంతోషం. కొన్ని డిపార్టుమెంట్సులో లింగ్విస్టిక్ డిపార్టుమెంట్సులో 30 సీట్లు ఉంటే 1 లేక 2 మాత్రమే భర్తీ అవుతున్నాయి. అది కూడా రాకపోతే తమ ఉద్యోగాలు పోతాయని ప్రొఫెసర్లు తీసుకువెళ్లి అడ్మిషను ఇప్పించి, స్కాలరుషిప్పులు ఇప్పించి, అటెండెన్సు ఇచ్చి, పాస్ చేయిస్తున్నారు. ఫీజిబిలిటీ వుంటే అటువంటివాటిని మూసివేసే ఆలోచన వుందా? ఆ విధంగా యూనివర్సిటీని అభివృద్ధి చేసే ఆలోచన వుందా?

శ్రీ కరణం రామచంద్రరావు :- గౌరవ సభ్యులు చేసిన సూచనను తప్పకుండా పరిశీలిస్తాము.

## కృష్ణాజిల్లాలోని గరికపాడు వద్దగల వ్యవసాయ పరిశోధనా కేంద్రం మూతపడుట

ప్రశ్న నెం. 75 (3183)

శ్రీ ఎన్.ఉదయభాను (జగ్గయ్యపేట) – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. కృష్ణా, ఖమ్మం, నల్గొండ జిల్లాలలో నీటి యాజమాన్యం పై పరిశోధన నిర్వహిస్తున్న కృష్ణా జిల్లాకు చెందిన గరికపాడులోని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వ్యవసాయ పరిశోధనా కేంద్రం మూతపడే దుస్థితిలో ఉన్న మాట నిజమేనా?
ఆ. సదరు పరిశోధనా కేంద్రంలో గత నాలుగు సంవత్సరాల నుండి సరిపై పరిశోధన పనిని, గత అయిదు సంవత్సరాలుగా రైతు మేళా లను నిర్వహించకుండా ఉంటున్న విషయం నిజమేనా?
ఇ. అయితే, రైతులకు ఎంతో ప్రయోజనం చేకూర్చే పరిశోధనా కేంద్రం తన పనిని తిరిగి చేసేందుకు తీసుకున్న చర్యలు ఏమిటి?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు) :**

అ. లేదండి.
ఆ. లేదండి.
ఇ. వ్యవసాయ శాఖలోని పి.డి. అండ్ డి. ఫారంకు చెందిన భూమిని, ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు పరిశోధనలు చేపట్టడానికి వీలుగా బదిలీ చేయడం కోసం ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది.

శ్రీ ఎస్. ఉదయభానుః– అధ్యక్షా, ఈ వ్యవసాయ క్షేత్రాన్ని 1964లో స్థాపించి, జాతీయ రహదారి పక్కన కృష్ణా, ఖమ్మం, నల్గొండ జిల్లాల రైతాంగానికి అనువుగా వుండేట్లు, నాణ్యమైన విత్తనాల కేంద్రం గా ఎంతో అభివృద్ధి చెందేలా చేశారు. అయితే ఈమధ్యనే సైంటిస్టులు సుమారు 100 మంది ఉన్న ఈ క్షేత్రాన్ని వేరే చోటికి తరలించి, ఈ క్షేత్రాన్ని మూసివేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని అక్కడున్న పదిమంది అధికారులు చెబుతున్నారు. మంత్రి గారిని అడిగితే, గతంలో రైతాంగానికి మేలురకం విత్తనాలను అభివృద్ధి చేసి, ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించిన ఈ వ్యవసాయ క్షేత్రాన్ని కొనసాగించాలని కోరితే, దీనిని కృషి విజ్ఞాన కేంద్రంగా మారుస్తామని మంత్రి గారు అక్కడకు వచ్చినపుడు చెప్పారు. అటువంటి ప్రతిపాదనను ఆమోదించి, ఆచార్య రంగా వ్యవసాయ క్షేత్రాన్ని కృషి విజ్ఞాన కేంద్రంగా త్వరలో మార్చాలని మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ. 9 . 20

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు : అధ్యక్షా, ఈ కేంద్రాన్ని ఇంతకుముందు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరుగుతూ ఉండే పరిశోధన ప్రయత్నాలకు అదనంగా నీటి యాజమాన్యానికి సంబంధించి మరికొంత పరిశోధన జరిపేదానికి 1990 లో గరికపాడులో రీసెర్చ్ సెంటర్‌ను పెట్టడం జరిగింది . ప్రధానంగా నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ కమాండ్‌లోని నల్గొండ, ఖమ్మం, కృష్ణా జిల్లాల్లో నాగార్జున సాగర్ కమాండ్ పరిధిలో నీటి యాజమాన్యంపై పరిశోధన, అక్కడ ఉన్న భూమి స్థితిగతులు ఎర్రభూమి, నల్లభూమి, దీంట్లో నీటి వనరులు ఎంత ? వర్షాధారం ఎంత ? ఏ ఏ పరిస్థితులలో ఏ ఏ పంటలకు అనుకూలం , ఏ సాగు పద్ధతులు రైతులకు ఎక్కువ లాభదాయకంగా ప్రయోజనం చేకూరుతుంది అనే అంశం మీద 1990 లో పెట్టారు . దీనికి 35 ఎకరాల భూమి అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ నుండి ఇవ్వడం జరిగింది . ఇందులో 1996 నుండి నీటి సమస్య వస్తే, వేరే రైతుల భూములు కొన్ని పరిస్థితులలో తీసుకుని, నూతిని లోతుచేసి మైజ్, గ్రౌండ్‌నట్, పల్స్ క్రాప్‌ల మీద పరిశోధన జరిగింది . ఈ మధ్యకాలంలో విస్తృతస్థాయిలో పరిశోధనలు జరపడం కోసం 75 ఎకరాల భూమిని వ్యవసాయ శాఖ నుండి ఇవ్వడం జరిగింది . గౌరవసభ్యులు ప్రస్తావించిన కృషి విజ్ఞానకేంద్రం చాలాకాలంగా పరిశోధనలో ఉంది . ఈమధ్య కొద్దికాలం క్రితం ఐ సి ఆర్ నుండి సైంటిస్టులు వచ్చి కృష్ణాజిల్లాలోని మూడు నాలుగు ప్రదేశాలు చూచి చిట్టచివరకు గరికపాడు సువిశాల వ్యవసాయ క్షేత్రం అనీ, ప్రక్కనే నాగార్జునసాగర్ రీ జనరేటెడ్ వాటర్‌తో వాగు ఉంది . అందులో 365 రోజులు నీళ్లు తీసుకుని, పరిశోధనలు చేసుకోడానికి అవకాశం ఉంటుందనే అభిప్రాయంతో బహుశా గరికపాడు కృషి విజ్ఞన కేంద్రంతో పాటు చేయడానికి ఎడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ ఇస్తూ డిసెంబరు 19వ తేదీన ఐ సిఆర్ కు ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆ విషయం తెలియజేశారు . ఈ పరిశోధన కేంద్రం గురించి గౌరవసభ్యులకు బహుశా పొరబాటు సమాచారం వచ్చి ఉండవచ్చు . రాబోయేకాలంలో చాలా పెద్దఎత్తున పరిశోధనలు జరపడమే కాకుండా మూడు జిల్లాల్లో నాగార్జునసాగర్ కమాండ్ క్రింద ఉన్న రైతులకు వ్యవసాయ విషయాలు తెలియజేయడానికి నిరంతరం ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీస్ కొనసాగించడానికి బృహత్తరమైన సంస్థగా పని చేయబోతున్నదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

## పాడేరు నియోజకవర్గంలోని జి మోదుగుల నుండి పెద్దబయలు వరకు గల ఆర్.అండ్ బి. రోడ్డు పాడైపోవుట

ప్రశ్న నెం . 76 ( 3553-యు )

సర్వశ్రీ శీతంశెట్టి వెంకటేశ్వర రావు (ఎల్లవరం) , ఎం .వి . వి సత్యనారాయణ (చింతపల్లి) , వి శ్రీనివాసరావు (పోలవరం) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. పాడేరు నియోజకవర్గంలోని, జి మోదుగుల నుండి పెద్దబయలు వయా గోమంగి బంగారు మెట్ట మీదుగా గల రోడ్డును పంచాయతీరాజ్ శాఖ నుండి ఆర్ అండ్ బి శాఖకు బదిలీ చేసిన మాట నిజమేనా ?
ఆ. అయితే, సదరు రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయన్న విషయం వాస్తవమేనా ?
ఇ. సదరు రోడ్డు పనులను చేపట్టడానికి తీసుకున్న చర్యలేమిటి ?

**రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు )**

అ. అవునండీ .
ఆ. రోడ్డుపై తారువేయని 44 .7 కి . మీ భాగం కొంతమేరకు దెబ్బతింది .
ఇ. పూర్తి రోడ్డుకు మామూలు నిర్వహణ పనులను నిర్వహించడం జరిగింది . 15/0 కి మీ నుండి 23/24 కి . మీలలో గల 8 . 4 కి మీ పొడవు గల తారువేయని రోడ్డుభాగాన్ని నాబార్డు రుణ సహాయంతో అభివృద్ధి పరచాలని ప్రతిపాదించడమయింది .

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వర రావు : మేడమ్ స్పీకర్, పాడేరు కానిస్టిట్యుయెన్సీలో ని వాగూరు నుండి దేవరపల్లి, పెదబయలు నుండి జ్వాలాపుట్ రెండు రహదారులను పంచాయతీరాజ్ శాఖ నుండి ఆర్ ఎండ్ బి వారు తీసుకున్న విషయం వాస్తవమేనా ? ఇది కాకుండా ఎల్లవరం కానిస్టిట్యుయెన్సీలో అత్యవసరమైన, ప్రధానమైన ఆరు రహదార్లు దూసరపాము నుండి తాళ్లపాలెం, గడ్డంగి నుండి గుంటువానిపాలెం, బిటి రోడ్ నుండి మోహనాపురం, నెల్లిపూడి నుండి ముల్లేరు, పందిరిమామిడి నుండి చవిటిదిబ్బలు, దండగ నుండి పురుషోత్తం పట్నం వరకు తీసుకోవడం జరిగిందా ? ఇది కాకుండా కాకినాడ, రాజమండ్రి నుండి భద్రాచలం వెళ్లడానికి వేసిన ప్రధానమైన రహదారి పూర్తిగా పాడైపోయింది . దాని మరమ్మతు చేపట్టడానికి, మొత్తం తారు వేసి రోడ్ వేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో దయచేసి చెప్పాలని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, ఈ రోడ్లు సంవత్సరం నాబార్డు 7 లో పెట్టారు.. ఈ సంవత్సరం ఇవి కొంతమేరకు చేసే అవకాశం ఉంది . మిగతా టేకెన్ ఓవర్ రోడ్స్ ఇవన్నీ వచ్చే సంవత్సరం లో చేపట్టడం జరుగుతుంది . కావలసిన నిధులు సమకూర్చుకుంటూ 20 వేల కిలోమీటర్ల బ్లాక్‌టాప్ ఫేజ్డు మ్యానర్‌లో చేయడానికి సిద్ధంగా ఉన్నాము . ఇమిడియట్ వర్క్స్ గౌరవసభ్యులు ఏదయితే ప్రస్తావించారో వాటిని ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమం క్రింద టేకప్ చేస్తున్నామని తెలియజేస్తున్నాను .

## కాజీపల్లి, ఆచుట్టుపక్కలవున్న రసాయనిక కర్మాగారాల మాలిన్యాలవల్ల త్రాగునీటి కాలుష్యం

ప్రశ్న నెం . 77(3645 )

సర్వశ్రీ కె లక్ష్మణ్, ఎం ఎస్ పార్థసారథి (కదిరి) , కె హరిబాబు (విశాఖపట్నం) – గౌరవనీయులైన అడవులు పర్యావరణ శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. ఖాజీపల్లి పారిశ్రామిక ప్రాంతం, ఆ చుట్టుప్రక్కల గ్రామాలలో నెలకొనివున్న కెమికల్ ఫ్యాక్టరీల నుండి అపాయకరమైన వ్యర్థపదార్థాల వల్ల తాగునీరు, సాగునీరు కాలుష్యానికి గురి అగుతున్న మాట వాస్తవమేనా ?
ఆ. అయితే, ఈ పరిశ్రమల నుండి వెలువడుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

**అడవులు, పర్యావరణ శాఖమంత్రి (శ్రీ సిహెచ్ . అయ్యన్నపాత్రుడు)**

అ. అవునండీ .
ఆ. ప్రస్తుతం ఖాజీపల్లి, గడ్డిపోచారం, పారిశ్రామిక ప్రాంతంలో 38 యూనిట్లు పనిచేస్తున్నాయి . వీటిలో 25 యూనిట్లను అత్యధిక కాలుష్య యూనిట్లుగా గుర్తించడమయింది . 8 యూనిట్లను మూసివేయవలసిందిగా ఉత్తర్వులు జారీచేయడంతో సహా, డిపాల్టింగ్ యూనిట్లపై బోర్డు కఠినచర్య తీసుకున్నది . క్షేత్ర అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు . దీనికి అదనంగా, డిఫాల్టింగ్ యూనిట్లపై ఆకస్మిక తనిఖీ చేసి, చర్య తీసుకోడానికి వీలుగా బోర్డు పక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది . డబ్ల్యు పి నెం 1056/90 లో గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ననుసరించి, ఖాజీపల్లి గ్రామంతో సహా కాలుష్యానికి గురి అయిన గ్రామాలకు మంచినీటిని సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవడమైంది . ఖాజీపల్లి చెరువులతో సహా కాలుష్యానికి గురి అయిన చెరువులలో నివారక చర్యలు తీసుకోవడం అవుతుంది .

డా కె లక్ష్మణ్ ః మేడమ్ స్పీకర్, సంతోషం . మంత్రిగారు కనీసం ఒప్పుకున్నారు . సాగునీరు, త్రాగునీరు మెదక్ జిల్లా, జిన్నారం మండలం, ఖాజీపల్లి గ్రామంలో పూర్తిగా కాలుష్యం 25 హైలీ పొల్యూటెడ్ యూనిట్స్ అని చెప్పారు . వివరాలు తెలియజేయలేదు . అయితే ఇందులో ప్రధానంగా పొల్యూషన్ కంట్రోలు బోర్డు ప్రాంతీయ కార్యాలయం, కన్సరన్డ్ ఫర్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఈ రెడ్ క్యాడర్ కెమికల్ ఇండస్ట్రీస్‌కు పొల్యూషన్ కంట్రోలు బోర్డు మెంబర్ సెక్రటరీ ద్వారా అనుమతి ఇవ్వాల్సిన దానిని నిబంధనలు ఉల్లంఘించి ఈ రెడ్ క్యాటగరీగా పరిగణించబడిన వీటికి అనుమతించిన విషయం వాస్తవమా ? వాస్తవం అయితే బాధ్యులైన అధికారులపై ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకుంటున్నది ? ఇంతే కాకుండా ప్రతి సంవత్సరం కన్సరన్డ్ ఫర్ ఆపరేషన్ ఈ 25 యూనిట్లు హైలీ పొల్యూటెడ్ అని గుర్తించిన తరువాత ఆయూనిట్స్‌కు మీరు పర్మిషన్ ఇవ్వకపోతే ఏ విధంగా కొనసాగుతున్నాయి ? వీటివలన సారవంతమైన భూమి పొల్యూషన్ అయింది కాబట్టి ప్రత్యామ్నాయంగా రైతులకు వ్యవసాయభూములు ఇచ్చే అవకాశం ఉందా ? దీనికి ప్రత్యామ్నాయంగా ఎటువంటి చర్యలు చేపడుతున్నారు అనేది ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి . పొల్యూట్ అయిందని టాస్క్‌ఫోర్స్ వారు నివేదించిన తరువాత కూడా ఇవి ఏ విధంగా కొనసాగుతున్నాయి ? ప్రభుత్వం స్పష్టంగా జవాబు చెప్పాలని కోరుతున్నాను .

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) ః అధ్యక్షా, ఖాజీపల్లి, గడ్డిపోచారం, ఐడిఏ బొల్లారం పారిశ్రామిక ప్రాంతాలలో అనేక రసాయన కర్మాగారాలు ఉన్నాయి . ఆ ఫ్యాక్టరీల నుండి వెలువడే ఎఫ్లుయెంట్స్ వలన త్రాగునీరు, సాగునీరులకే కాకుండా పంటపొలాలకు నష్టం వాటిల్లుతున్నది . ఎన్నిసార్లు జన్మభూమి కార్యక్రమంలో కూడా అధికారులకు

ఎన్నిసార్లు చెప్పినా ఎటువంటి కంట్రోల్ మెజర్స్ తీసుకోవడంలేదు . ప్రజలు గట్టిగా ఫ్యాక్టరీ దగ్గరకు వెళ్లి చెరువులకు, కుంటలకు ఎందుకు వదులుతున్నారు, సరైన ట్రీట్‌మెంట్ ప్లాంట్లు కట్టించుకోమని చెబితే వారు శ్రద్ధ వహించకపోగా, ప్రజలపైన అక్రమకేసులు పెడుతున్నారు . వారికి క్లోజర్ ఆర్డర్లు ఇస్తామని చెప్పారు . ఆర్డర్లు వచ్చినా పొల్యూషన్ కంట్రోలు బోర్డు వారు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వలన పొల్యూషన్ అధికం అవుతున్నది . త్రాగునీటికి చాలా తీవ్రమైన సమస్యగా ఉంది . పంటపొలాలకు నష్టపరిహారం చెల్లిస్తామని చెబుతున్నా చెల్లించడంలేదు .

ఉ.9.30

అక్కడ వున్న పంట పొలాలన్నీ పొల్యూషన్‌తో నిండిపోవడంవల్ల మొత్తం నష్టం వాటిల్లుతుంది కాబట్టి దానికి నష్టపరిహారం ఇప్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు : అధ్యక్షా, కాజిపల్లి, గడ్డ పోచారం పారిశ్రామిక వాడలలో మొత్తం 64 పరిశ్రమలున్నాయి. వాటిలో 38 పరిశ్రమలు ప్రస్తుతం నడుస్తున్నాయి. అందులో 25 పరిశ్రమల నుంచి అత్యధిక కాలుష్యం వస్తోందని గుర్తించగా, వాటిలో 17 పరిశ్రమలకు కాలుష్య నివారణా చర్యలను తీసుకోవడం జరిగింది. మిగలిన 8 పరిశ్రమలను కాలుష్య కారకాలుగా గుర్తించి వాటిని మూసివేయడానికి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. దరిమిలా ఈ 8 పరిశ్రమలు కాలుష్యాన్ని తగ్గించాయని కాలుష్య నివారణ బోర్డు చెప్పిన మేరకు తాత్కాలికంగా వాటికి అనుమతినివ్వడం జరిగింది.

ఈ మధ్య కాలంలో, అంటే 24-12-01 నాడు కాలుష్య కారకమైన 2 ఇండస్ట్రీస్‌కు క్లోజింగ్ ఆర్డర్స్‌ను ఇవ్వడం జరిగింది. అటు పూర్వం ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు లేకపోవడంవల్ల ఆ ప్రాంతంలో వాటర్ కాని, చెరువులు కాని పొల్యూట్ అయిన మాట వాస్తవం. ఈ మధ్య కాలంలో ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సుప్రీం కోర్టు ఆర్డర్ మేరకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చర్య వల్ల భూగర్భ జలాలలో కాలుష్యాన్ని తగ్గించే ఏర్పాటును ప్రభుత్వం చేయడం జరిగింది. అంతే కాకుండా ఈ సంవత్సరం సెప్టెంబరు నుండి దుండిగల్‌లో ఇ.ఎఫ్.ఇ.ఎస్. పనిచేయడం ప్రారంభించింది. 25 ఇండస్ట్రీస్ నుంచి వచ్చే ఘన పదార్థ కాలుష్యాన్ని నివారించడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

ఈ పరిశ్రమల వల్ల గతంలో పంట నష్టపోయిన రైతులకు సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు 1984 నుంచి 1996 వరకు రు.9.25 లక్షలు కంపెన్సేషన్ ఇవ్వడం జరిగింది. ఇందులో 92 ఎకరాలకు గాను 1996 నుంచి 1999 వరకు రు.4.71 లక్షల వరకు కంపెన్సేషన్ చెల్లించడం జరిగింది. అంతే కాకుండా మెదక్ డిస్ట్రిక్ట్‌లో వున్న 17 ఎకరాలకు ఈ కర్మాగారం వల్ల కాలుష్యం వస్తోందని చెప్పి ఆర్.డబ్ల్యు.ఎస్. సంస్థ ద్వారా వాటర్ పైప్‌లైన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. వారికి మంజీరా నుంచి మంచినీరు ఇవ్వడం జరుగుతోంది.

లక్ష్మణ్‌గారు ఒక మాట చెప్పారు. రెడ్ క్యాటగిరీ వారికి హెడ్ ఆఫీస్ నుంచి కాకుండా రీజినల్ ఆఫీస్ నుంచి ఆర్డర్స్ ఇచ్చే పరిస్థితులున్నాయి, దాని మీద చర్యలు తీసుకోవాలని చెప్పారు. రెడ్ క్యాటగిరీలో వుండే పరిశ్రమలకు హెడ్ ఆఫీస్ నుంచి ఆర్డర్స్ ఇవ్వవలసిన అవసరం వుంది. అటువంటివి ఏమైనా వుంటే స్పెసిఫిక్‌గా మా దృష్టికి తీసుకువస్తే, చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## గిరిజన విద్యార్థులకోసం రాత్రివేళలందు ట్యుటోరియల్స్

ప్రశ్న నెం.78 (3607)

సర్వశ్రీ సీతంశెట్టి వెంకటేశ్వర రావు, కె.కోటేశ్వర రావు (మధిర) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. రాష్ట్రంలోని గిరిజన విద్యార్థుల ప్రయోజనం కోసం రాత్రులందు ట్యుటోరియల్స్‌ను నిర్వహించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?

ఆ. అయితే, రాష్ట్రంలో ఎప్పుడు అమలుపరుస్తారు?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ మండవ వెంకటేశ్వర రావు)**

అ. లేదండి

ఆ. ఈ ప్రశ్నకు తావు లేదు

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వర రావు : అధ్యక్షా, రాష్ట్రంలో వున్న గిరిజన విద్యార్థులకు రాత్రి వేళల్లో ట్యూషన్ చెప్పవలసిన అవసరం వుంది. ఈ ప్రశ్నకు సంబంధించి గిరిజన సంక్షేమ మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది, కాని పాఠశాల విద్యా శాఖ మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం వచ్చింది. ఎందుకంటే, ఏజన్సీ ప్రాంతాలలో .......

MADAM SPEAKER : Let the Minister answer.

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వర రావు : అధ్యక్షా, వీరు చెబుతున్నారు కాని, వారికీ, వీరికీ మధ్య సమన్వయం వుండాలి. ఏజన్సీ ప్రాంతాలలో సైన్స్, ఇంగ్లీష్, లెక్కలు సబ్జక్ట్‌లలో బి.ఇ.డి. టీచర్లు వుండాలి. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో కాని, హైస్కూల్స్‌లో కాని, గిరిజన అభ్యర్థులను ఎంపిక చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆ అబ్యర్థులు దొరకక ఆ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం లేదు. కాని ఎ.పి.ఆర్. పాఠశాలల్లో, గిరిజన ప్రాంతాలలో ఎవరికైనా పోస్ట్ చేయడానికి అవకాశం వుంది. అందువల్ల అనేక మంది విద్యార్థులు 7వ తరగతి, 10వ తరగతులలో ఫెయిల్ వుతున్నారు. వారికి ట్యూషన్ చెప్పవలసిన అవసరం వుంది. ఏ సబ్జక్ట్స్‌లో అయితే ఉపాధ్యాయులు లేరో, ఆ సబ్జక్ట్స్‌లో రాత్రి సమయాలలో ట్యూషన్ చెప్పాలి, ఆ మేరకు చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసినట్లుగా, ట్రైబల్ ఏరియాలలోని ఆశ్రమ పాఠశాలల్లో ట్రైబల్స్‌నే నియమించాలనే నిబంధన వుంది. అటువంటి సందర్భంలో నియమాలను సడలించాలన్నా కొన్ని ఇబ్బందులు వున్నాయి. అయినా, విద్యా ప్రమాణాలు పెంచడానికి వారు చెప్పిన సూచనను పరిశీలించడానికి, ట్రైబల్ వెల్ఫేర్ వారితో మాట్లాడడం జరుగుతుంది. అప్పటి వరకు 9వ, 10వ తరగతి విద్యార్థులకు పోర్షన్స్ కంప్లీట్ చేయడానికి, అక్కడ వున్న టీచర్స్‌తో మాట్లాడి, వారికి కూడా రు.500/– అదనంగా ఇస్తూ ట్యూషన్స్ చెప్పించడం జరుగుతోంది. ఒక ట్యుటోరియల్ లాగ లేదు కాని, వీక్‌గా వున్న విద్యార్థులకు ట్యూషన్స్ చెప్పించడం జరుగుతోంది.

## బోధనా ఆసుపత్రులలో వైద్య సదుపాయాలు

ప్రశ్న నెం . 79 (3163)

Dr. Y.S. RAJASEKHARA REDDY : Madam Speaker, will the Minister for Medical and Health be pleased to state:

a) Whether it is a fact that Medical Council of India has been cautioning every year that proper medical facilities are not available in 10 teaching hospitals in the State ; and
b) If so, the action taken by the Government in this regard ?

Dr. N. JANARDHANA REDDY

a) No, Sir, Medical Council of India had pointed out certain deficiencies in respect of Medical Colleges only.
b) Government have rectified the deficiencies pointed out by the Medical Council of India.

డా. జి.కుతూహలమ్మ (వెపంజరి) : అధ్యక్షా, రాష్ట్రంలోని 10 బోధనాసుపత్రులలో లోటుపాట్లు వున్నాయా అంటే 'లేదని' మంత్రిగారు సమాధానమిచ్చారు. కాని 5 మెడికల్ కాలేజ్ హాస్పిటల్స్‌లో లోటుపాట్లు వున్నట్లుగా గుర్తించామని చెబుతున్నారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు ఎటువంటి లోటుపాట్లను గుర్తించారు, అటువంటి వాటిని ప్రభుత్వ పరంగా ఏ విధంగా సరిదిద్దారనేది తెలియజేయాలి. బోధనాసుపత్రులలో వైద్య విద్యను నేర్పే ఉపాధ్యాయుల కొరత వల్ల కాకినాడ, విశాఖపట్నం మెడికల్ కాలేజీలలో సీట్ల సంఖ్యను తగ్గించారు. ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఎత్తిచూపిన లోపాలలో ఇదొకటి. దాదాపు 200 వరకు మెడిసిన్ సీట్లను తగ్గించారని తెలుస్తోంది. వాటిని ఏ విధంగా సరిదిద్దుతారు? వైద్య, ఆరోగ్య శాఖ మామూళ్ల అనే జబ్బుతో, అనారోగ్యానికి గురైనట్లు తెలుస్తోంది.

అది ఎందుకు చెబుతున్నానంటే అర్హత లేకపోయినా కూడా డెప్యూటీ సివిల్ సర్జన్ క్యాడర్‌కు నీలోఫర్ హాస్పిటల్, గాంధీ, ఉస్మానియా మెడికల్ కళాశాలల్లో దొడ్డి దారిన ప్రమోషన్లను ఇచ్చారు. అక్కడ వేకెన్సీలు లేకపోయినా కూడా క్రియేట్ చేసుకుని, అక్కడ వున్న సిబ్బందిని ఇతర మెడికల్ కాలేజీలకు వెళ్లనివ్వకుండా వాళ్లతోనే మేనేజ్ చేసుకుని క్రియేటెడ్ పోస్టులలోనే పనిచేస్తున్న మాట వాస్తవమేనా?

సుమారు కోటి, కోటిన్నర రూపాయల విలువ చేసే కార్డియో థొరాసిక్ సర్జరీ ఎక్విప్‌మెంట్ కె.జి.హెచ్, విశాఖపట్నం, ఉస్మానియా హాస్పిటల్స్‌లో వున్నాయి. వీటికి క్రిటికల్ పారామెడికల్ స్టాఫ్ కొరత వుందని హాస్పిటల్స్ సూపరింటెండెంట్స్ చెబుతున్నారు. పెర్‌ఫ్యూషనిస్ట్, ఫిజిసిస్ట్ పోస్టుల కొరత ఎస్.వి.ఆర్.ఆర్. మెడికల్ కాలేజి, తిరుపతి, ఆంధ్ర మెడికల్ కాలేజ్, విశాఖపట్నంలలో వున్న కారణంగా కోట్లాది రూపాయల విలువచేసే ఎక్విప్‌మెంట్, మెషినరీ నిరుపయోగంగా వున్నాయి. అందుచేత క్రిటికల్ పారా మెడికల్ స్టాఫ్‌కు ట్రైనింగ్ ఇవ్వడానికి చర్య తీసుకుంటారా?

తరువాత, మెడికల్ సూపరింటెండెంట్లుగా రిటైర్‌మెంట్‌కు దగ్గరలో వున్న సివిల్ సర్జన్స్‌ను నియమిస్తున్నారు. అప్పటికి వారికి ఏ ఆరు నెలల సర్వీసో వుంటుంది. ఆ 6 నెలల కాలం వారు పెన్షన్ పేపర్లను తయారు చేసుకోవడానికి, హాస్పిటల్ వాతావరణానికి అలవాటు పడడానికి మాత్రమే సరిపోతుంది, ఈలోగా వారు రిటైరైపోతున్నారు.
ఉ.9.40

అవగాహన లోపించడంవల్ల సర్వీస్ చేయలేకపోతున్నారు. షుమారు రెండు సంవత్సరాల సర్వీస్ ఉంటే వారిని మెడికల్ సూపరింటెండెంట్‌గా చేయాలని తమద్వారా గౌరవ మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

Dr.N.JANARDHAN REDDY: Madam Speaker, only in 5 మెడికల్ కాలేజీలలో డెఫీషియన్సీనిగాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌నిగాని, స్టాఫ్‌నిగాని ఐడెంటిఫై చేయడం జరిగింది. In Kakinada we want to increase 50 number of seats. For that we did not get clearance from Medical Council of India, but for the remaining colleges, we got the clearance. Rs.99 crore works have already been sanctioned and they are now at different stages of completion. They will be completed very soon.

With regad to certain complaints being made, such as filling up of posts with other employees belonging to different subjects, I wish to say that no such thing had happened. If the Hon'ble Member had any knowledge about such a thing, she can bring the same to our notice, and will certainly initiate action .

Madam Speaker, with regard to deficiencies as pointed out by MCI, I am to inform to the House, that we would rectify the same and complete all the works as per schedule.

## కుతుబ్‌షాహి సమాధులను అభివృద్ధిపరుచుట

ప్రశ్న నెం: 80 (3260)

శ్రీ ఎన్. స్వామిదాస్ (తిరువూరు) – గౌరవనీయులైన పర్యాటక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. రాబోయే మూడు సంవత్సరాలలొ రూ.5.00 కోట్లు వ్యయంతో కులీకుతుబ్‌షా సమాధులను ఒక ప్రధాన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్న మాట వాస్తవమేనా?
ఆ. సదరు నిధి నుండి రూ.4.00 కోట్లను స్మారక చిహ్నాల అభివృద్ధి కోసం 11వ ఆర్థిక సంఘం విడుదల చేసిందనే మాట, రాష్ట్ర ప్రభుత్వం ఒక కోటి రూపాయలు వాటా విరాళంగా అందచేస్తుందనే మాట వాస్తవమేనా?
ఇ. 42 ఎకరాల భూమిలో గార్డెన్లు, వాటర్ ఫౌంటెయిన్లును, రోడ్లను అభివృద్ధి చేయాలని శాఖ ఉద్దేశిస్తున్న మాట నిజమేనా?
ఈ. అయితే, ప్రస్తుతం అభివృద్ధి పనులు ఏ దశలో ఉన్నాయి?

**పర్యాటక, సాంస్కృతిక శాఖామంత్రి ( శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్ )**

అ. లేదండి
ఆ. మొత్తం రాష్ట్రంలోని చారిత్రాత్మక స్మారక చిహ్నాలు, వస్తు ప్రదర్శన శాలలను పరిరక్షించడం కోసం 11వ ఆర్థిక సంఘం 2000.2001 సంవత్సరాలకుగాను రూ.5 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది. 2000.01, 2001.02 సంవత్సరాలకు రూ.3 కోట్లు విడుదల చేసింది. దీనికి అదనంగా అదే కార్యం కోసం 2001.02 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక కోటి రూపాయలు మంజూరు చేసింది.
ఇ. అవునండి
ఈ. వర్క్ ఆర్డరును జారీ చేయడం జరిగింది. సమాధుల పరిరక్షణ కోసం పనిని ఇప్పటికే ప్రారంబించడమయింది.

## నల్లమడ నియోజకవర్గంలో మండల రెవెన్యూ కార్యాలయ భవనాల నిర్మాణం

స్వల్పవ్యవధి ప్రశ్న నెం . 80–ఎ( 3810)

SRI P. RAGHUNATHA REDDY : Madam Speaker, will the Minister for Revenue be pleased to state :

a) Whether there is any proposal to construct MRO Buildings at Tanakellu and Nallacheru in Nallamada Constituency ; and
b) If so, when they will be constructed ?

**MINISTER FOR REVENUE (SRI A. ASHOKA GAJAPATHI RAJU )**

a) Yes Madam.
b) Construction will be commenced depending upon the availability of funds.

## చిత్తూరు జిల్లాలో బలహీనవర్గాల గృహాల నిర్మాణంలో నిధుల దుర్వినియోగం

స్వల్పవ్యధి ప్రశ్న నెం: **80–బి (3808.సి)**

సర్వశ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డి, ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయల్పాడు) , ఎన్. రఘువీరారెడ్డి, పొన్న లక్ష్మయ్య (జనగాం) , కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) , జె. రాంమోహనరావు (కడియం) , పి. శంకరరావు (షాద్‌నగర్) – గౌరవనీయులైన గృహనిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. చిత్తూరు జిల్లా శ్రీ కాళహస్తి రూరల్ మండలంలో బలహీన వర్గాల గృహాల నిర్మాణంలో కోటి రూపాయల కంటే ఎక్కువ మొత్తం దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా
ఆ. చిత్తూరు జిల్లాలోని వివిధ మండలాల్లో, బలహీనవర్గాల గృహ నిర్మాణంలో అదే విధమైన నిధుల దుర్వినియోగం జరిగిన విషయం కూడా వాస్తవమేనా
ఇ. అయితే, చిత్తూరు జిల్లాలో దుర్వినియోగం అయిన మొత్తాన్ని గుర్తించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి?

**గృహనిర్మాణశాఖ మంత్రి ( శ్రీ పి. రామసుబ్బారెడ్డి)**

అ. అవునండి
ఆ. అవునండి

ఇ. జిల్లాలో ప్రాథమిక విచారణలు నిర్వహించి దుర్వినియోగం అయిన మొత్తం రు.1,53,29,857 లుగా వుందని తెలుసుకోవడమైనది గుర్తించిన వ్యక్తులను సస్పెన్షన్‌లోవుంచి, క్రమశిక్షణా చర్యలను కూడా ప్రారంభించడం జరిగింది.
విచారణలు కొనసాగుతున్నాయి. 1999 సంవత్సరం నుండి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మొత్తం 23 మంది ఉద్యోగులను సస్పెన్షన్‌లో వుంచడం/విధుల నుండి రిలీవు చేయడం జరిగింది.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిః ఇది పూర్తిగా సత్యదూరమయిన జవాబు. కాళహస్తి రూరల్ మండలంలో ఒక్కో మండలానికి రు.1,01,88,456 మిస్ అప్రాప్రియేట్ అయిందని కలెక్టర్ ఒక మెమో ఇచ్చారు. మళ్లీ డిడిఆర్‌సి మీటింగ్‌లో మేము ఎంక్వయిరీ చేయాలని కోరితే మేము చెప్పిన 4 మండలాలకు మాత్రమే ఎంక్వయిరీ చేయిస్తామని, ఎంక్వయిరీ చేయించడం జరిగింది. దీనిలో వాయల్పాడు, ఐరాల, విజయాపురం, ఎస్ఎఆర్ పురంలలో ఎంక్వయిరీ చేయడం జరిగింది.

ఈ నాలుగు మండలాల్లో డిటేల్డ్ రిపోర్ట్ ఇస్తామని డిడిఆర్‌సిలో చెబితే అప్పుడున్న జాయింట్ కలెక్టర్ 4 మండలాల్లో ఎంత మిస్ అప్రాప్రియేషన్ అయిందో ఆ బ్రీఫ్ నోట్‌ను ఇచ్చారు. కేవలం అందులో 4 మండలాలలో 795 ఇండ్లు ఇన్‌ఎలిజిబుల్ బెనిఫిషరీస్‌కి ఇచ్చారని, దీనిలో క్యాటల్ షెడ్ వారు 32 ఇండ్లు కట్టుకున్నారనీ, సెరి కల్చర్‌వారు 6 ఇండ్లు కట్టుకున్నారని మిగతా పర్పస్‌కి 33 ఇండ్లులని డిటేల్డ్ రిపోర్ట్ ఇచ్చారు. కంబైన్డ్‌గా ఒకే కుటుంబానికి మూడు, నాలుగు ఇండ్లు, ఆ విధంగా 145 ఇండ్లు ఇచ్చారని టోటల్ రిపోర్ట్ ఇచ్చారు. టోటల్ రిపోర్ట్ ప్రకారంగా 795 ఇండ్లు మిస్‌అప్రాప్రియేట్ అయినాయని చెప్పడం జరిగింది. అంటే రు.1,37,00,000 లు అప్రాక్సిమెట్‌గా అవుతుందని, ఇది కాకుండా రు.1,14,00,000 మిస్ అప్రాప్రియేషన్ అయిందని, క్యాష్, సిమెంట్ కలిపి రు.22,97,164 లు మిస్ అప్రాప్రియేట్ అయిందని జాయింట్ కలెక్టర్ రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ రిపోర్ట్ కేవలం 5 మండలాలలో రు.2,40,00,000 లుఅని ఇవ్వడం జరిగింది. ఏ విధంగా మంత్రిగారు స్టాటిస్టిక్స్‌కి వచ్చారో నాకు అర్థం కావడం లేదు. కావాలంటే వారికి మావద్ద ఉన్న రిపోర్ట్స్ అన్నీ పంపిస్తాను.

రు.2,48,00,000 లు 5 మండలాలకు తీసుకుంటే యావరేజ్‌గా చిత్తూరు జిల్లాలో మండలానికి రు.48,00,000లు ఒక్కో మండలానికి మిస్‌అప్రాప్రియేట్ అయిందని ఖచ్చితంగా తేలుతుంది. డిటేల్డ్ ఎంక్వయిరీ అడిగాము. ఇవ్వలేదు. అసెంబ్లీలో ప్రశ్న వేసాము. మంత్రిగారు తప్పు జవాబు చెప్పారు. ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము. మూవ్ చేయడం జరిగింది. అది ఇంతవరకూ రాలేదు. మంత్రిగారు గోపాలకృష్ణారెడ్డిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. అందులో ఏముందంటే, చిత్తూరు జిల్లాలో 10,000 ఇండ్లు అడ్రస్ లేదని చెప్పారు. 10,000 ఇండ్లు పూర్తిగా అసంపూర్తిగా వదిలేశారని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ పేపర్ కటింగ్ పంపిస్తాను. కాంగ్రెస్‌వారిపై నమ్మకం లేదం టారు. మరి వారి పార్టీ మంత్రే 10,000 ఇండ్లు అడ్రస్ లేదని చెబితే ఎంత వస్తుందో ఆలోచించమనండి. రు.30 కోట్లకు తక్కువ ఈ జిల్లాలో ఎక్కడా రాదు ముఖ్యమంత్రిగారి సొంత జిల్లాలో ఈ పరిస్థితి ఉంటే దయచేసి ఆలోచించవలసిన అవసరం ఉంది. 'గూటిలో రాయి తీయనివారు ఏటిలో రాయి ఏమి తీస్తారు'. ముఖ్యమంత్రిగారి సొంత జిల్లాలో ఈ దుస్థితి ఉంటే ఇంకేమిటి?

( అంతరాయం )

వీ ఆర్ ఇన్ మాడ్రన్ ఏజ్. నేను డాక్యుమెంట్స్ పంపిస్తాను. ఫ్యాక్ట్స్‌ని హైడ్ చేయడానికి లేదు. ఫ్యాక్ట్స్‌ని ఆక్సెప్ట్ చేయవలసినదే. కంప్యూటర్ మీద ఒక్క వేలు పెడితే నాకు ఈ రాష్ట్రంలో ఎక్కడ, ఏమి జరుగుతుందో అనేది చెప్పగలనుఅని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు.
ఉ.9.50

30 కోట్ల రూపాయలని చెపుతున్నాను. Minister Garu has given answerwhich is far from truth. I am very categorically telling. ఈ సందర్భంలో వెంటనే యింక్వయిరీ జరగాలి. కాళహస్తిలో బ్రహ్మాండముగా ఇంక్వయిరీ చేశారు. ఆ రోజుల్లో మంత్రి గారు (గోపాలకృష్ణారెడ్డి) చాలా యాక్టీవ్‌గా ఉన్నారు. ఒక్క మండలంలోనే 101 కాలనీలకు వెళ్లి చూశారు. ఒక్క మండలంలోనే 2304 ఇళ్లు కట్టారు. ఒక్క మండలంలోనే టోటల్ అమౌంట్ స్పెంట్ 3కోట్ల4లక్షల26 వేల రూపాయిలైతే, దాంట్లో 1/3, ఒక కోటి ఒక లక్ష 88వేల 456 రూపాయులు, కేవలం ఒక్క మండలంలోనే మిసప్రాప్రియేషన్‌జరిగింది. అది ముఖ్యమంత్రి గారి సొంత జిల్లా. మాకు ఆయనంటే గౌరవం ఉంది. 1989-90వ సంవత్సరంలో చిత్తూరు జిల్లాలో ఇరిగేషన్ వర్క్సు రూ. 42.17 లక్షలు, టోటల్‌గా నామినేషన్ పద్ధతిలో ఇస్తే, ముఖ్యమంత్రి గారు, అప్పుడు ఎమ్.ఎల్.ఏ. గా ఉండి సలహాలు ఇచ్చారు. జిల్లాపరిషత్ తెలుగుదేశం పార్టీ చేతుల్లో ఉంది. జిల్లా పరిషత్ కమిటి ఒకటి వేశాము. డి.డి.ఆర్.సి.లో ఎమ్.ఎల్.ఏ.లు అడిగారు. మా పార్టీకి చెందినఎమ్.ఎల్.ఏ.ల ట్రాన్స్‌పరెన్సీ చూడండి. అపోజిషన్ ఎమ్.ఎల్.ఏ.అయిన శ్రీ గోపాలకృష్ణారెడ్డి ని ఛైర్మన్‌గా చేశాము. అసెంబ్లీలో వస్తే ఎ.సి.బి. కమిటి వేశాము. ముఖ్యమంత్రి గారి ప్రొసీడింగ్స్ ఇక్కడ చదవదలచుకొన్నాను.

(అంతరాయం)

ముఖ్యమంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ కూడా చదవ కూడదంటే ఎమి చేస్తాను.

మేడమ్ స్పీకర్ :- ఒక ప్రశ్నపైన ఇంతసేపు మాట్లాడితే ఎట్లా ? మీరు ప్రశ్నకి సంబంధించిన అంశాలే చెప్పండి.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి :- వారు బిల్స్ వ్రాసుకొన్నారు. డబ్బులు తినేశారు. యింక్వయిరీ చేయించాలి. చిత్తూరు జిల్లాలో జరిగిన అవకతవకలపై యింక్వయికి చేయించడానికి భయమెందుకు? ధైర్యము ఉంటే యింక్వయిరీ చేయించండి. మీ నిజాయితీని నిరూపించుకోండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- మీరు ప్రశ్న అడగండి.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి :-చిత్తూరు జిల్లాలో రూ.30 కోట్లకు పైగా నిధుల దుర్వినియోగం జరిగింది. మీ ముఖ్యమంత్రి గార్ని అడగండి.

(అంతరాయం)

శ్రీ ఇ.దయాకరరావు (వర్ధన్నపేట) :- మీ ముఖ్య మంత్రి అనడమేమిటి ?

(అంతరాయం)

SRI N.KIRAN KUMAR REDDY: I am sorry. I will correct my statement. అధికార్లపై రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చేసి, సొమ్ముని రికవరీ చేయాల్సిన అవసరమెంతైనా ఉంది. రూ.30 కోట్లు తక్కువ అమౌంటు కాదు కదా.

(అంతరాయం )

I am ready to take up the challenge. I am quoting these figures from the Government records. ఫలానాది తప్పు అని చెప్పునండి. I am ready to take up the challenge. 1994 నుంచి ఫైనల్ బిల్స్ ఇవ్వలేదు. ప్రతి పేద వారికి, 5 వందలో, వెయ్యో, రెండు వేలో ప్రతి ఇంటికి ఇవ్వాలి. వేలాది మందికి ఫైనల్ బిల్ ఇవ్వకుండా, ఇబ్బంది పెడుతున్నారు. తెలుగుదేశం నాయకులు ఎంప్లాయిస్ కలిసి లూటీ చేశారు. ఈ విషయమై యింక్వయిరీ చేయాలి. అపోజిషన్ ఎమ్.ఎల్.ఏ.ని ఛైర్మన్‌గా నియమించి యింక్వయిరీ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు కిరణ్‌కుమార్ రెడ్డి గారు చెప్పిన విషయాలు నా నియోజకవర్గంకి సంబంధించినవి. అందుకనే మాట్లాడుతున్నాను. ముఖ్యంగా, శ్రీకాళహస్తి మండలంలో హౌసింగ్ ప్రోగ్రామ్ యింప్లిమెంటేషన్‌లో కొన్ని అవకతవకలు జరిగాయి. 1998వ సంవత్సరంలో నేను ఈ విషయమై స్టేట్‌మెంట్ ఇచ్చానని ఆయన చెప్పారు. కిరణ్ కుమార్ గారు, ప్రభుత్వం ఇచ్చిన ఫిగర్స్ గురించే చెపుతానని అంటున్నారు. నేను ఆ రోజే చెప్పాను. అప్పుడున్న కలక్టర్ గారు, డి.ఎమ్. హౌసింగ్, పి.డి. డి.ఆర్.డి.ఎ., డి.పి.ఏ. ప్రాజక్టు డైరెక్టరులతో యింక్వయిరి చేయించారు. అక్కడ కొన్ని ప్రొసీజరల్ ల్యాప్సెస్ ఉన్నాయి. ఒక ఎస్.సి. కాలనీలో 20 ఇళ్లు ఇస్తే వారు పది ఇళ్లు కట్టుకొని, మరో పది ఇళ్లు కట్టుకో లేదు. మరో చోట కట్టుకొన్నారు. ఆ పదిళ్లకు సాంక్షన్ లేదు. అది మిసప్రాప్రియేషన్ అని వచ్చింది. కొన్ని ఇళ్లు కట్టకనే, కట్టినట్లుగా కూడా వ్రాసుకొన్నారు. దీనిపైన వెంటనే స్పందించి, ఇంజనీర్లను, ఆఫీసర్లను సస్పెండ్ చేశారు. వార్ని ఇంతవరకు రీ ఇన్ స్టేట్ చేయలేదు. కలక్టరు గారు థరోగా యింక్వయిరీ చేసి ఒక కోటి రూపాయల వరకు మిసప్రాప్రియేషన్ జరిగి ఉండవచ్చు, లేదా మరోచోట ఇళ్లు కట్టుకోవడం వల్ల కొన్ని ప్రొసీజరల్ ల్యాప్సెస్ జరిగినట్లు తెలిపారు. క్లియర్‌గా ఒక కోటి రూపాయల వరకు తప్పు జరిగి ఉండవచ్చు.

SRI N.KIRAN KUMAR REDDY: I object to his statement.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి :- ఏదో రూలింగ్ పార్టీలో ఉన్నాము కాబట్టి, మా అధికారులు చేసినదంతా కరక్టు అని చెప్పాల్సిన అవసరం నాకు లేదు. తప్పు చేస్తే తప్పని చెప్పాను. యింక్వయిరీ చేయాలి. ప్రభుత్వం ఉంది ఎవర్ని షీల్డ్ చేయడానికి కాదు. పేద వర్గాల వారికి ఇల్లు కట్టిస్తామని చెప్పి, వారికి పూర్తి కాని ఇల్లుని, పూర్తి కాకుండా వాటికి సగం డబ్బు ఇచ్చి, సగం ఇవ్వకుండా చేశారు. ఈ విధంగా అసంతృప్తిగా నిర్మించిన ఇళ్లు చాలా ఉన్నాయి. వీటన్నిటి లెఖ్ఖ తేల్చాలని, డీటేల్డ్‌గా కాళహస్తి మండలంలో యింక్వయిరీ బాగా చేశారని, ఆ విధంగానే మిగతా చోట్ల చేయాలని కిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు. ఎక్కడైనా స్పెసిఫిక్‌గా వుంటే తప్పకుండా యింక్వయిరీ చేయాల్సిన అవసరం ఉంది. ఎవర్నీ షీల్డ్ చేయాల్సిన అవసరం లేదు. ఒక పర్యాయం డి.డి.అర్.సి.లో కిరణకుమార్ రెడ్డి ఈ విధంగా యింక్వయిరీకి అడిగితే, స్పెసిఫిక్‌గా చెపితే యింక్వయిరీ చేయిస్తామని కలక్టరు చెప్పినట్లు నాకు తెలిసింది.

(అంతారాయం )

కిరణ్‌కుమార్ రెడ్డి I am offering you -- if you þcome out specifically then definitely the same committee which has enquired into the irregularities in Srikalahasthi Mandal will also enquire into the same. Absolutely there is no question of shielding anybody, however big he may be. నేను హామీ ఇస్తున్నాను. ఎక్కడైతే స్పెసిఫిక్‌గా ఉన్నాయో వాటిని యింక్వయిరీ చేయించవచ్చు. ఆ రోజు తప్పు చేసిన వారిని సస్పెండ్ చేశారు. నేను ఇప్పుడే హౌసింగ్ ఎమ్.డి. రాణి కుముదిని గారిని అడిగాను. వారికి రీ ఇన్‌స్టేట్ చేయలేదని, వారు నాకు ఇస్తే వాటన్నిటిని పూర్తి చేసి, ఇవన్నీ రెగ్యులరైజ్ చేస్తామని, give us an opportunity అన్న దానికి ఒప్పుకో లేదు.

ఉ.10.00

అదే విధంగా మళ్లీ ఒక రోజు వచ్చారు. చెంచయ్య అనే ఆయనను తెచ్చి వేయమని అన్నారు. ఆయనను తీసుకు వచ్చి, అక్కడ వేస్తే ఆయన గోడౌన్ నుంచి 4, 5 లారీల సిమెంటును తీసుకెళ్లి పోయారు. అతనిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మీరూ చూశారు. వెంటనే సస్పెండ్ చేశారు.

(Interruptions)

Yes, that is what I am telling. మా ప్రభుత్వం వున్నంత మాత్రాన అవినీతి పనులను షీల్డ్ చేయవలసిన అవసరం లేదు. షీల్డ్ చేయడం లేదు కాబట్టి నేను గట్టిగానే దీని గురించి చెప్పగలను. హౌసింగ్ మినిష్టరు గారు కూడా వాళ్లు రాసిచ్చిన దానినే చదువుతారు. కాబట్టి నేను మీకు తెలియజేస్తున్నాను. వాళ్ల ఆన్సర్‌లో ఒప్పుకున్నారు. ప్రైమాఫేసీ కేసు వుంది. దీనిని మేము క్షుణముగా విచారించి , ఎక్కడ తప్పు జరిగినా ఎంక్వయిరీ చేయిస్తాము అన్నారు. కాబట్టి దాన్ని గురించి అంత చర్చ అవసరం లేదు. ఏదయినా స్పెసిఫిక్‌గా వుంటే తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాము.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి :- అధ్యక్షా, ఇది షార్ట్ నోటీసు క్వశ్చన్. మంత్రిగారు సమాధానం చెప్పారు. ఆయన ఒప్పుకున్నారు. ఏదో కొంత స్వాహా అయిందని ఒప్పుకున్నారు. మరి మా సభ్యులు కాస్త కాదు యింకా ఎక్కువే వుంది అన్నారు. మంత్రి గారి పేరు ఉచ్ఛరించారు. కాబట్టి ఆయనకు చెప్పడానికి, క్లారిఫై చేయడానికి హక్కువుంది. సమాధానం చెప్పవలసినది పోయి ఆయన అష్యూరెన్స్ యిచ్చారు. కానీ మంత్రి గారు సమాధానం చెపుతూ అంతా అయిపోయింది అని కన్ఫర్మ్ చేశారు క్యాబినెట్ మంత్రి గారు .

కాబట్టి మేము అడిగేది కూడా హౌసింగ్ మినిష్టరు గారు రిప్లయ్ యివ్వలేదు. ఈ రాష్ట్రం మొత్తం మీద జరిగింది. కనుక ఏమయినా హౌస్ కమిటీ వేస్తారా? క్యాబినెట్ మంత్రి గారు ఒప్పుకున్నారు. దానికి ఇన్‌చార్జ్ మినిష్టరూ ఒప్పుకున్నారు. ఇద్దరూ ఒప్పుకున్నారు. ఇంకా ఎక్కువే వుంది అంటున్నారు. ప్రతి జిల్లాలో ఈ వ్యవహారం వుంది కాబట్టి మీరు చెప్పకూడదు, మీరు క్లారిఫై చేసి వుండాలి. ఎందుకంటే మీ పేరుతీసి పత్రికలలో స్టేట్‌మెంట్ యిచ్చారు. కాబట్టి స్టేట్‌మెంటుకు మీరు కట్టుబడి వుండవలసివుంది. మీరు క్యాటగారికల్‌గా జరిగింది వాస్తవమని ఒప్పుకున్నారు. ఎంక్వయిరీ అష్యూర్ చేశారు. మిగతా జిల్లాలలో జరిగాయి కాబట్టి హౌస్ కమిటీ వేస్తారా?

శ్రీ బి. గోపాల కృష్ణా రెడ్డి :- ఆ క్వశ్చనులో ఇది రాష్ట్రంలో జరిగిందని చెప్పలేదు. ఒక చిత్తూరు జిల్లా గురించి ప్రశ్న వేశారు. చిత్తూరు జిల్లాలో ఎంక్వయిరీ చేశాము. రిపోర్టు వాళ్ల వద్ద వుంది. రిపోర్ట్ ఎవరినీ షీల్డ్ చేయలేదు. ఇంకా ఏమైనా స్పెసిఫిక్‌గా వుంటే the same committee can enquire into the matter.

శ్రీ పి.రామ సుబ్బా రెడ్డి :- మేడమ్ స్పీకర్ , ఈ రోజు పేద వారికి యిచ్చే పక్కా గృహాల ద్వారా ప్రభుత్వం మీద ఎంత భారం పడుతున్నా, పేద వారికి కనీస సౌకర్యాలు కల్పించాలన్న ముఖ్యోద్దేశ్యంతో దీనిని చేపట్టడం జరిగింది. దీనికి గాను రూ. 100 కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఈ కార్యక్రమంలో మిసప్రాప్రియేషన్స్ జరిగిందని ప్రశ్న వేశారు. నేను వారికి మనవి చేసేది, ఇది పేద వారికి సంబంధించింది.

గౌరవ సభ్యులు వేసిన ప్రశ్న మంచి ప్రశ్న. దీనిలో ఎక్కడయితే అవినీతి జరుగుతూ వుందో దానిని తెలియజేస్తున్నారు. దానికి జవాబు చెప్పాలి తరువాత దాని మీద చర్య తీసుకుని సక్రమంగా జరగడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో వుంది. అందులో ఎటువంటి సందేహం లేదు. దీనిలో సలహాలు సూచనలు వారు యిచ్చారు. జరిగిన అవకతవకలన్నీ రాష్ట్రంలో

జరిగాయని తెలియజేస్తున్నాను. దీనిలో ఎక్కడయితే జరిగాయో , ఎక్కడ జరిగినా అందులో రాజకీయాలకు పోకుండా సరయిన సూచనలు యిచ్చినట్లయితే తప్పకుండా, ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాము.

పేదవారికి సంబంధించిన వాటిలో వారికి ఎక్కడ అన్యాయం, అవినీతి జరిగినా వారిపై కఠినమయిన చర్యలు తీసుకుంటాము. ఎవరినీ స్పేర్ చేయము. అదే విధంగా శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. అందులో వున్న వాస్తవాలను తెలుసుకోవడానికి ఎంక్వయిరీ పెట్టామని తెలియజేస్తున్నాను. కాళహస్తిలో జరిగినపుడు గోపాల కృష్ణా రెడ్డి గారు ఆ రోజు మండల కార్యక్రమం సక్రమంగా సరిగా జరగడం లేదు కనుక దాని మీద ఎంక్వయిరీ చేయాలని చెప్పారు. కలెక్టరు డీఎం గారు ఎంక్వయిరీ వేశారు. అదే పిడి , డిఆర్‌డిఏ, చిత్తూరు ఆఫీసరుగా అపాయింట్ చేస్తే అక్కడ మొత్తం 1993-94 నుంచి 2000 వరకూ అంటే మొత్తం ఏడు సంవత్సరాలలో హౌసింగ్ ప్రోగ్రామ్ జరిగింది. అందులో మొత్తం మీద ఎంక్వయిరీ చేయడం జరిగింది. దానిలో 198 కాలనీలు ఎంక్వయిరీ చేశాము. మొత్తం లబ్ధిదారులు కాళహస్తిలో 3590 మందిలో ప్రతి ఒక్కరినీ విచారించి అన్ని కాలనీలకు వెళ్లి రిపోర్ట్ తీసుకున్నారు. ప్రిలిమినరీ ఎంక్వయిరీ రిపోర్ట్ సబ్మిట్ చేయడం జరిగింది. ఆ ప్రిలిమినరీ రిపోర్ట్‌లో కాళహస్తి ఒక్క మండలంలో కోటీ ఒక లక్షా 88 వేల 456 రూపాయలు మిసప్రాప్రియేషన్ జరిగిందని రిపోర్టులో వుంది. ఆ రోజు గోపాల కృష్ణారెడ్డి గారు తెలియజేస్తే దానిమీద ఎంక్వయిరీ వేశారు. ఎంక్వయిరీ మొత్తం 198 కాలనీలు, 3,590 మంది లబ్ధిదారులను ఎంక్వయిరీ చేయడం జరిగింది. దానితో రూ.1,01,88,456 మిసప్రాప్రియేషను జరిగిందని ప్రిలిమినరీ ఎంక్వయిరీ రిపోర్టు ఇచ్చారు. దానిమీద షోకాజ్ నోటీసు ఇష్యూ చేసి, సంబంధింత అధికారులను ఎక్స్‌ప్లనేషను అడిగారు. అదే విధంగా ఎక్స్‌ప్లనేషను కే.భాస్కరరావు, డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, శ్రీ జె. సతీష్‌కుమారు, ఎ ఇ , జి.వి.ఎస్. ప్రసాద్, వర్క్ ఇనిస్పెక్టర్, జి. ప్రభాకరరెడ్డి, వర్క్ ఇనిస్పెక్టర్, ఎస్. సుబ్రహ్మణ్యం, వర్క్ ఇన్స్‌పెక్టర్ వీళ్లందరికీ నోటీసు ఇచ్చారు. వీళ్లందరి మీద ఛార్జి ఫ్రేమ్ చేసి, ఒక ఎంక్వయిరీ వేశారు. డీటెయిల్డు రిపోర్టు సబ్మిట్ చేయమని అడిగేరు. ఇది డిలే కావడానికి కారణం 1993 నుంచి ఇప్పటివరకూ మొత్తం అన్ని సంవత్సరాలూ ఎంక్వయిరీ చేయాలి. ప్రతి లబ్ధిదారుని వద్దకూ వెళ్లి ఎంక్వయిరీ చేయాలి. చేశారు. వాళ్లు మళ్లీ ఎక్స్‌ప్లనేషను అడిగారు. ఆ ఎక్స్‌ప్లనేషను సబ్మిట్ చేయడం వల్ల డిలే అవుతోంది. తొందరలో ఈ రిపోర్టు సబ్మిట్ చేస్తారు. అదే విధంగా కిరణ్‌కుమార్ రెడ్డి గారు చెప్పినట్లు అక్కడ వాయల్పాడులో జరిగిన దానిలో, ఐరాలలో జరిగిన, విజయపురం,ఎస్ఆర్ పురం లలో జరిగిన వాటి మీద కూడా ఎంక్వయిరీ చేయాలని, డిడిఆర్‌సి మీటింగులో కోరడం, దాని మీద జాయింట్ కలెక్టరు గారిని ఎంక్వయిరీ చేయమని తెలియజేశాము. పిడి, డిఆర్‌డిఏ, పిడి, డిపిఎపి, ఆర్‌డిఓ గారి అసిస్టెన్సుతో ఎంక్వయిరీ కండక్టు చేశారు. రూ.22. 97 లక్షలు మిసప్రాప్రియేషను జరిగిందని రిపోర్టు ఇచ్చారు. దాని మీద ఎక్స్‌ప్లనేషను అడగటం జరిగింది.

తర్వాత ఇది కాకుండా, ప్రెస్ కటింగ్సులో కొన్ని చోట్ల, చిత్తూరు జిల్లాలో జరుగుతున్నాయని చెప్పారు. చిత్తూరు జిల్లాలో మొత్తం 15 మండలాలలో కూడా కొంత ఎంక్వయిరీ వేసి, మిగతా 23 మందిని సస్పెండు చేయడం ఛార్జెస్ క్లెయిము చేయడం, డ్యూటీ నుంచి రిలీవ్ చేయడం జరిగింది. దీనిలో ఏ విధమైన అపోహలకు ఆస్కారం లేదు. ఎక్కడైతే మిసప్రాప్రియేషను జరిగిందో, ఆ రిపోర్ట్సు అన్నిటికీ కూడా డీటెయిల్డు ఎంక్వయిరీ ఆఫీసర్లను వేయడం జరిగింది. ఎక్కడైతే మిసప్రాప్రియేషను జరిగిందో అక్కడ డీటెయిల్డు రిపోర్టు వచ్చిన తర్వాత తప్పకుండా, యాక్షను తీసుకోవడం జరుగుతుంది. ఎంక్వయిరీ చేసి, ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాము. ఏమాత్రం ఇలా ఇక్కడే కాదు, ఒకచోట జరిగింది. కిరణ్‌కుమార్‌రెడ్డి గారు కాళహస్తిలో కూడా జరిగిందంటే ఇలా ఒక్కొక్క మండలంలోఒక్కొక్క కోటి రూపాయల చొప్పున లెక్క వేస్తే కొన్ని వందల రూపాయలు అవుతుంది. ఇప్పుడు అన్ని చోట్ల ఈ విధంగా జరగలేదు. ఒక్క కాళహస్తిలోనే జరిగింది. స్పెసిఫిక్‌గా చెబితే, డీటెయిల్డుగా తెలుసుకుందాము. రాష్ట్రంలో 1993, 2000 వరకూ 7 సంవత్సరాలుగా మండలాల్లో ఎంక్వయిరీ చేశారు. అందులో డిలే జరిగింది. పర్టిక్యులర్‌గా చెబితే, డీటెయిల్డు డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ చేసి, తప్పకుండా చర్యలు తీసుకుంటాము. అవినీతికి అవకాశం కల్పించము. ఆ అవసరం లేదు. ఈరోజు ముఖ్యమంత్రి గారు ఇన్ని లక్షలు ఖర్చు పెట్టి ఇళ్లు కట్టిస్తున్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు.

కాబట్టి డీటెయిల్డు ఎంక్వయిరీ రిపోర్టు త్వరగా తెప్పించి, దాని మీద సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి :- మేడమ్ స్పీకర్, జాయింట్ కలెక్టరు రిపోర్టు మంత్రి గారు చూశారో లేదో నాకు తెలియదు. ఒక్క పోర్షన్ కరెక్టుగా చెప్పారు. ఏమంటే, రూ.22,97,164 క్యాష్ రూపంలో సిమెంటు రూపంలో, స్టీలు రూపంలో మిసప్రాప్రియేషను అయింది అన్నారు. ఇంకో పోర్షను మరిచిపోయారు. టోటల్ హౌస్ కన్‌స్ట్రక్షన్ ఈ 4 మండలాల్లో 5153 ఇళ్లకి 4550 కి ఎర్రర్సు నోటీస్ చేశామని రిపోర్టు ఇచ్చారు. దానిలో 795 ఇళ్లు టోటల్‌గా ఇనెలిజిబుల్. మిసప్రాప్రియేషను జరిగిందని జాయింట్ కలెక్టరు రిపోర్టులో ఉంది. క్యాంటీన్ షెడ్స్, కిచెన్స్, సెరికల్చర్ కి వాడుకున్నారు. ఒక్కరే 7 లేక 8 ఇళ్లు కట్టుకున్నారు. అది క్లియర్‌గా ఉంది. దయచేసి మంత్రి గారు చూడాలని చెబుతున్నాను.
ఉ.10.10

అధ్యక్షా, నేను చెప్పిన ఫిగర్సు795 ఇళ్లలో కోటి 14 లక్షల రూపాయలు నాలుగు మండలాలలో యావరేజ్ తీసుకుంటే అవినీతి జరిగింది. మనం ఎంక్వైరీ చేసిన 5 మండలాలలో రెండు కోట్ల 40 లక్షల రూపాయలు మనకు అవినీతి కనిపిస్తుంది. మండలానికి 48 లక్షల రూపాయలు చొప్పున లెక్కవేస్తే ఒక్క చిత్తూరు జిల్లాలోనే 30 కోట్ల రూపాయలు అవినీతి కనిపిస్తావున్నది.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, He has worked out some averages. 5 మండలాలల్లో రెండున్నర కోట్ల రూపాయలు అవినీతి జరిగింది. యావరేజ్‌న మండలానికి 45, 50 లక్షల రూపాయలు అయినది. ఇక్కడ గమనించాల్సింది ఇద్దరు మంత్రులు పూర్తిగా ఒప్పుకున్నారు చాలా భయంకరమైన అవినీతి జరిగిందని ఒక్క చిత్తూరు జిల్లాలోనే. ఇందులో సమస్య ఏమంటే చిత్తూరు జిల్లాలోనే దాదాపు 30 కోట్లరూపాయలు అవినీతి దీనికి సంబందించి కనపడింది. ఇళ్లు శాంక్షన్ చేసినప్పటి నుంచి నిర్మాణంలో చాలా రకాలైన అవినీతిని మనం చూస్తున్నాము. నిన్న వార్త పేపరు చూడండి అధ్యక్షా, పది లక్షల ఇళ్లు గల్లంతు, ఏటా 7 లక్షల ఇళ్లు నిర్మాణం హుష్‌కాకి, రెండు సంవత్సరాలలో రెండున్నర లక్షల ఇళ్లు మంజూరు. ఐవైపై ఇళ్లు రాష్ట్రం లెక్కలోనే, అర్బన్ హౌసింగ్ మరింత అధ్వాన్నం 1100 కోట్ల రూపాయల బకాయితో కార్యక్రమం ఉనికికే ప్రమాదం .పది లక్షల ఇళ్లు కట్టకుండానే దానికి సంబంధించిన డబ్బు డ్రా చేశారు. ఒక్కొక ఇంటికి 15 వేల రూపాయలు చొప్పున 10 లక్షల ఇళ్లకు 1500 కోట్ల రూపాయలు రాష్ట్రం మొత్తంలో దుర్వినియోగం అనేది ఒక ఇన్‌వెస్టిగేషన్ రిపోర్టు . ఈ నాడు పేపర్లో 26122001 తేదిన , జాబితాలో అడ్డదిడ్డంగా పేర్లు మారిపోయాయి. ఇల్లు మంజూరు ఒకరికి మరొకరు నిర్మించుకున్నారు. ఇలాంటి దృష్టాంతాలు కొన్ని వెలుగులోకి రాగా బినామీ పేర్లతో ఉండడం మరో విషయం . పక్కా ఇల్లు మంజూరు అయిన వ్యక్తి ఆ గ్రామంలో లేకపోగా మరొక వ్యక్తి ఆ పేరుపైనే ఇల్లు నిర్మించుకున్నారు. చెక్కర కార్డు కలిగిన ఉద్యోగులకు సైతం పక్కాఇళ్లు మంజూరు అయ్యాయి. మెటీరియల్ నగదు తీసుకొంటే లబ్దిదారుల సంతకం చేస్తారు. ఆ సంతకాలలో తేడాలు ఉన్నాయి. ఒకచోట సంతకం మరొకచోట వేలి ముద్ర ఒకే లబ్దిదారుడు వెసినట్టు రికార్డులలో ఉన్నాయి. ఒక ఇంటిలోని సభ్యులకు 3,4 ఇళ్లు మంజూరు కాగా ఒక్కటే నిర్మించుకొన్న సంఘటనలు వెలుగు చూశాయి . పక్కా ఇళ్ల లబ్దిదారుల్లో ఒక ఎసిటిఐ, ఆర్‌టిసి ఉద్యోగులు, రైల్వే సిబ్బంది, టెలికమ్యునికేషన్ సిబ్బంది ఇతరత్రా ఉండడం విశేషం . మండలంలో ఏడు వేల పక్కా ఇళ్లు మంజూరు కాగా రికార్డులో లబ్దిదారుడు ఉండి ఉండగా పలుచోట్ల ఇళ్లు లేనే లేవు. దీనిని బట్టి మంజూరు అయిన ఇళ్లు నిర్మించకుండనే నిధులు స్వా హా చేశారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల పేర్లతో ఇళ్లు మంజూరు చేయించుకొని పశువుల కొట్టం, సెరీకల్చర్ షెడ్సు కూడా నిర్మించుకున్నారు. పక్కా ఇళ్ల నిర్మాణానికి నిర్దిష్టమైన ప్రమాణాలు ఉన్న ఎన్నో రకాలు అయిన అడ్డగోలుగా అవినీతి పెరుగుతున్నది రాష్ట్రం మొత్తం మీద. నాకు తెలిసి సెంట్రల్ గవర్నమెంటు కూడా దీనికి సంబంధించి కొన్ని గైడ్ లైన్సు ఇచ్చింది. బెనిఫిషరీని ఐడింటిఫై చేసుకొనే విషయంలో తప్పని సరిగా గ్రామ సభలు ఏర్పాటు చేయించాలి. ఆ గ్రామ సభలో బెనిఫిషరీ ఐడింటిఫై అయితే అతనికి నిజంగా అతను పేద వాడా, భూస్వామా అనేది ఖచ్చితంగా తెలుస్తుంది. వీకర్ సెక్షన్సు ఇళ్లకు

సంబంధించిన బెనిఫిషర్సును ఐడింటిఫై చేసే కార్యక్రమం ఏక్కడ జరగడం లేదు. బేసిక్‌గా మేజర్ మిస్టేక్. మరొక చిన్న రిపోర్టు , మెదక్ జిల్లా హౌసింగ్ మేనేజర్ నారాయణ పైన ఎఫ్ఐఆర్ లాడ్జి చేయడం జరిగింది. అతను కోటిన్నర రూపాయలు మిస్అప్రాప్రియేషన్ చేశారు. అంద ఎందుకు మంత్రిగారి సొంత గ్రామం గుళ్లకుంటలో బినామీ పేర్లతో చాలా ఇళ్లు ఉన్నాయని ఆయనకు స్వయంగా తెలుసు. చాలా రకాలైన అవినీతి జరిగింది అట్టి పరిస్థితులలో అవినీతికి సంబంధించిన విషయాన్ని కూలంకషంగా బయటకు తీసుకోరావలసిన అవసరం ఉన్నది. ఇది వంద కోట్ల రూపాయల అవినీతి. ఐజ ధీ జౌ ఘుగ్బుట్టబ్బి, 15 వందల కోట్ల రూపాయాలు కాని వెయ్యి కోట్ల రూపాయలు కాని దీని మీద వివరమైన ఎంక్వైరీ చేయవలసిన అవసరం ఉన్నది. I request the Government to come forward to order an House Committee which can go into the subject for the last five or six years. గత 5,6 సంవత్సరాల నుంచి కాని అంతకు ముందు కాని మాకు అభ్యంతరం లేదు. మొత్తం అవినీతి మీద హౌస్ కమిటీ వేయమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పి. రామసుబ్బారెడ్డి: అధ్యక్షా, ఈ హౌసింగ్ ప్రోగ్రాములో కొన్ని లక్షల ఇళ్లు కడుతున్నాము. ప్రత్యేకంగా వచ్చిన చోట్ల ఎంక్వైరీ చేయిస్తున్నాము. పిలిమినరీ రిపోర్టు కొంత వచ్చింది. దాని మీద చర్యలు తీసుకుంటున్నాము. ప్రత్యేకంగా చిత్తూరు జిల్లాలో శ్రీకాళహస్తి గురించి కిరణ్‌కుమార్‌రెడ్డి గారికి ఇంతకు ముందే చెప్పాను. ఎంక్వైరీ చేయించడం, అంతే కాకుండా ప్రెస్‌లో వచ్చిన దాని మీద సస్పెండు చేసి యాక్షన్ తీసుకోవడం డిటైల్ ఎంక్వైరీ ఆఫీసర్‌ను వేశాము. దానికి తగిన చర్యలు తీసుకొంటే రికవరీలు కాని ఏమైనా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రాజశేఖరరెడ్డిగారు చెప్పినట్టు ఏ రాష్ట్రంలో జరగని విధంగా మన రాష్ట్రంలో ఎన్నో లక్షల ఇళ్లు ఎక్కువ సంఖ్యలో టేకప్ చేస్తావున్నాము. ఈ కారక్రమం సక్రమంగా జరుగుతా వుంది. దాంట్లో ఏమాత్రం అనుమానం లేదు. ఈ కార్యక్రమంలో బోగస్ వుందని ప్రజలలో అనవసరమైన అపోహాలు కల్పించడం మంచిది కాదు. శ్రీకాళహస్తిలో గౌరవ సభ్యులు చెప్పినట్టు 3,4 పేర్లు ఉన్న ఒక హౌస్ ఇద్దరు కలిసి కట్టుకోవడం లేకుండా తండ్రి కొడుకులు 2,3 ఇళ్లు శాంక్షన్ చేసి కొన్ని సంఘటనలు అక్కడక్కడ జరిగాయి. తండ్రికొడుకుల పేరు మీద శాంక్షన్ చేసిన ఇలాంటి ఇళ్లు కూడా ఉన్నాయి . దాని మీద ఎంక్వైరి రిపోర్టు సబ్‌మిట్ చేశారు. మన రాష్ట్రంలో ఈ హౌసింగ్ ప్రోగ్రామ్ సక్రమంగా జరుగుతున్నది. ఎక్కడో ఒకటి రెండుచోట్ల జరిగితే దాని మీద ఎంక్వైరీ చేయిస్తున్నాము. ప్రిలిమనరీ రిపోర్టులో పది, 20 లక్షల రూపాయలు వస్తుంది. ఎందుకంటే ప్రతి బెనిఫిషరీ 1993 నుంచి 2000 వరకు వాళ్లు చెప్పింది నోటు చేసుకున్నారు. అన్నీ వివరాలు తీసుకొంటే సిమెంటు, స్టీల్, కాష్ రూపంలోకాని వాళ్లు ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చారు. దాని ప్రకారం మళ్లీ డిటైల్డు ఎంక్వైరీ చేస్తే కోటి రూపాయలు వస్తుందో 50 లక్షల రూపాయలు వస్తుందో కోటిన్నర రూపాయలు వస్తాందో, పెరుగుతుందో, తగ్గుతుందో తెలియదు. దానిని బేస్ చేసుకొని సక్రమంగా జరిగే హౌసింగ్ ప్రోగ్రామును గురించి అవినీతి రాష్ట్రం అంతా జరిగిందని చెప్పడం భ్యావ్యం కాదు. స్పెసిఫిక్‌గా చెప్పండి చర్యలు తీసుకుంటాము. ఎంక్వైరీ చేయిస్తాము. గుళ్లకుంటలో ఎవరైతే జనియన్ ఉన్నారో వాళ్లకే ఇళ్లు ఇచ్చారు. బెనిఫిషరీలకు పాస్ బుక్ ఇచ్చాము. సిమెంటు రూపంలోకొంత మిస్‌యూజ్ జరిగింది వాస్తవం . ఇప్పుడు ఫీల్డు బుక్స్ ఇచ్చి మెయిన్‌టైన్ చేసే విధంగా సంతకాలు పెట్టి బెనిఫిషరీ తెలుసుకొనే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. మేళాలు కూడా కండక్టు చేస్తున్నాము . ప్రజలలో డివిజన్ వైజ్ గా ఎవేర్‌నెస్ తీసుకొనివచ్చే దానికి చర్యలు తీసుకుంటున్నాము. గ్రామ సభలోకాని జన్మభూమిలో కాని ఏక్కడైనా శాంక్షన్ చేస్తే సక్రమమైన బినిఫిషరీని గుర్తించి అవి అన్నీ చెప్పడం జరుగుతుంది. ప్రజాప్రతినిధులు కూడా ప్రతిపాదనలు ఇస్తున్నారు. అధికారులు అందరు కూడా బిలో పావర్టీ లైన బెనిఫిషరీ లిస్టు తయారు చేసి శాంక్షన్ చేసిన తరువాత సక్రమంగా లేని విధంగా శాంక్షన్ చేస్తే చర్య తీసుకుంటాము అని చెప్పి సెలవు తీసుకుంటున్నాను.

ఉ.10.20

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, చాలా గట్టిగా అడిగాము, దయచేసి కన్సిడర్‌చేయండి. ఇదేదో స్వార్థ ప్రయోజనాల కోసం కాదు. నిజంగా బీదవారికి పోవలసిన లక్షలాది రూపాయలు వారికి అందలేదు. భారీయెత్తున అవినీతి జరిగిందని వార్తాపత్రికలలో రిపోర్ట్స్ వస్తున్నాయి. ఈ విషయం తెలియనివారు ఈ హౌస్‌లో ఎవరూలేరు. మంత్రులు ఇద్దరూ కూడా ఒప్పుకున్నారు. దీనిపై మీరు హౌస్ కమిటీకి ఒప్పుకోకపోతే జనం మీ మీద అనుమానపడవచ్చు. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన పెద్దపెద్ద నాయకులపై అనుమానం వస్తుంది. ఇటువంటి పరిస్థితి రాకుండా I am repeating my request to accept for a House Committee.

SRI Y. RAMAKRISHNUDU: The issue has been discussed at length. There were some allegations on which enquiry was conducted and some action was also initiated for suspending some of the officers. So, further enquiry is going on. The Minister has asserted that further enquiry would be done and report called for. So, there is no need to constitute a House Committee.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇన్ని కోట్లు మిస్‌అప్రాప్రియేట్ జరిగిందని ఈ హౌస్‌లో ఆరోపణలు వస్తే ఆ విషయమై హౌస్ కమిటి ఎంక్వయిరీచేయటానికి ప్రభుత్వం ఏ కొంచెం కూడా ముందుకురావటంలేదు. ఇన్ని కోట్ల రూపాయలు మిస్‌అప్రాప్రియేట్ అయినా ఎటువంటి రికవరి చర్యలు తీసుకోవటంలేదు. ఈ రకమైన గవర్నమెంట్ యాటిట్యూడ్‌కు నిరసనగా కాంగ్రెస్ శాసనసభా పక్షం వాకౌట్ చేస్తున్నది.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము-1)

## అర్జీల సమర్పణ

SRI N. INDRASENA REDDY: Madam, this petition is regarding a monument at Asmanghad. దానిని ఈమధ్యన బాంబుపెట్టి పగలగొట్టటం జరిగిందని తెలిసింది. ఇమ్మీడియెట్‌గా దానిని రెస్టోర్‌చేయాలని కోరుతూ ఈ పిటిషన్ సమర్పిస్తున్నాను.

( మేడమ్ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు)

డా. ఎమ్.ఎస్. పార్థసారధి: ఎక్సైజ్‌శాఖ బాడుగకు తీసుకున్న వసతిగృహాలకు, బిల్డింగ్‌లకు అనేక నెలలుగా బాడుగ చెల్లించటంలేదు. స్టేట్ పారామెడికల్ అన్‌ఎంప్లాయిస్ యూనియన్‌వారు ఉద్యోగాలు భర్తీచేయాలని కోరుతూ నాకు విన్నవించుకున్నారు. ఈ రెండు విషయాలకు సంబంధించిన పిటిషన్‌లను తమరికి సమర్పిస్తున్నాను, పరిశీలించవలసినదిగా కోరుతున్నాను.

( మేడమ్ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు)

SRI PREM SINGH RATHORE (Maharajgunj) : This is a petition relating to appointment of doctors on contract basis in various places of Andhra Pradesh. I am requesting to take necessary action in the matter.

( మేడమ్ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు)

## ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగలవిషయము
## జీ.వో.ఎమ్ఎస్.నెం.610 అమలు గురించి

SRI P.ASHOK GAJAPATHI RAJU (DEPUTISING THE CHIEF MINISTER): An All Party Meeting was called on June 15, 2001 by the State Government after receiving representations regarding implementation of Six Point Formula in Zones V and VI pursuant to G.O.Ms.No.610 GA (SPF.A) Department, dated 30.12.1985. The discussions, thereafter, were placed before the Council of Ministers, which decided to constitute an official level Committee to go into details of implementation of the above GO.

In pursuance to the above Resolution, Government issued orders in G.O.Ms.No.270, GA (SPF.A) Department, dated 25.6.2001 appointing a One Man Commission (OMC) with Sri J.M. Girglani, IAS (Retd.) to enquire into the implementation of G.O.Ms.No.610 GA (SPF.A) Department, dated 30.12.1985 and to take up further follow up action for the rectification of defects, anomalies and arrive at estimates of deviations, if any.

**Background:**

Six Point Formula:

In the aftermath of separate Telangana Agitation (1969), Separate Andhra Agitation (1973), a political agreement was reached on 21.9.1973 in the form of Six Point Formula. The Six Point Formula envisages in matters of direct recruitment.

80% should be reserved for local candidates for posts upto LDC (Jr. Asst.)
70% should be reserved for local candidates in other non-gazetted categories and

60% for local candidates in specified Gazetted categories
It also invisaged constitution of APAT for adjudicating the grievances in service matters such as appointments, seniority, promotions etc., and that decision of the APAT to be ordinarily binding the Government

To give effect to these principles, the Constitutional 32nd Amendment Act was passed which came in effect from 3.5.1974 incorporating Article 371(D) in the Constitution

( శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు )

The Presidential Order:

Pursuant to the above Amendment, Government of India issued Andhra Pradesh Public Employment (Organisation of Local Cadres & Regulation of Direct Recruitment) Order, 1975 which is otherwise known as Presidential Order, which came into force from 18.10.1975.

The Presidential Order contains principles regarding organisation of local cadres, allotment of personnel of various Departments to local cadres, method of direct recruitment of various categories, inter-local cadre transfers, and procedures for implementation of various provisions of the Presidential

Order in all Government Departments, besides providing for reservation in respect of local cadres (Paragraph 8 of the Presidential Order).

As per provision in paras 4(3) to 4(6) of the Presidential Order, the State Government has to constitute Committees to advise on the allotment of persons to local cadre and any person aggrieved by the allotment may submit a representation to State Government within the period of (60) days from the date of communication of the order. The State Government shall, on receipt of representation and after cosultation with the appropriate Committee constituted, make such order as it deemed fit duly giving opportunity to make representation. Every order passed by the State Government in this regard shall be subject to the appeal preferred by the person aggrieved and orders passed if any by the APAT, be final.

Details instructions were issued in G.O.P.No.728 GA (SPF.A) Dept. dt. 1.11.1975 with regard to organisation of local cadres. Most of the Departments completed the exercise in the stipulated time of 27 months. No serious grievances were voiced either by the affected employees or by any association, to the extent records indicate.

However, TNGOs Union, in its letter, dated 5.12.1985 (copy enclosed) voiced several grievances and made some demands, the foremost among them being:

1. "Large-scale arbitrary allotment of non-local employees has been made to the local cadres. 40,000 employees of other regions have been posted to the local cadres in the Telangana Region. All such non-local employees allotted to local cadres in the respective regions, should be repatriated to their native cadres by creating the supernumerary posts.

2. All consequential vacancies arising as a result should be filled in by promotion of local employees of the local cadres and by direct recruitment of local candidates in accordance with the Order."
ఉ. 10.30

G.O.Ms.No. 610: Pursuant to the agreement between the Government and TNGOs Union reached on 07-12-1985, G.O.Ms.No. 610, G.A. (SPF.A) Dept. dt. 30.12.1985 was issued. The detailed about the actions to be undertaken by the concerned Departments are given in fourteen points, which are appended.

Though TNGOs Union have represented that 40,000 appointments were made in violation of Presidential Order, the Union has not furnished any details of such violations:

**ONE MAN COMMISSION:**

Pursuant to the representations received regarding non-implementation of Six Point Formula and the deliberations of All Party Meeting held on 15.-6.2001, Government after careful consideration constituted One Man Commission with Sri JM Girglani, IAS (Retd.) vide G.O.Ms.No. 270, G.A. (SPF-A) Department, dated 25.06.2001. As per the orders issued " the Commission will receive representations from Associations / Individuals where injustice is done in the implementation of G.O.Ms.No.610, G.A. (SPF-A) Department, dated 30.12.1985 and to sort out the anomalies. The Commission shall submit its report within 90 days. The Commission will also take up further follow up action for the rectification of defects, anomalies and irregularities, if any, and arrive at estimates of deviation and anomalies from the Presidential Order, and also suggest remedial actions, which would include a mechanism to ensure implementation and monitoring of Six Point Formula,. during the subsequent period of its term. The term of the Commission will be for a period of one year".

The OMC submitted its Preliminary Report on 8th October, 2001 to the Government. The Report does not find any basis for loss of 40,000/58,000 posts as mentioned in the representations.

**ALL PARTY MEETING:**

The Government have again called for the All Party Meeting on 21.12.2001 to discuss the Preliminary Report of Girglani Commission and its findings. Congress and Telangana Rashtra Samiti (TRS) members attended the meeting but did not participate in the deliberations on the ground that the Preliminary Report of the Commission is an interim report and that the Commission has to obtain full information on various aspects.

The Commission with the statistics available from the Employees Census found that non-local/non-native content in all zones is less than the permissible minimum 20% and "in Zone V and VI, excluding Hyderabad, it is around 6%". Relevant tables are annexed.

**EMPLOYEES CENSUS:**

During the All Party Meeting, a view was expressed that full details could not be ascertained by the Commission and several departments have not furnished the required information. the Government has, therefore, decided to obtain relevant information from the employees, in respect of their original appointment as to whether they were appointed as:

(1) local candidate in local quota

(2) local candidate in open quota (open quota means the percentage not reserved for local candidates)

(3) non-local in open quota, and

(4) not covered by the Presidential Order.

This information would be obtained before 15th January, 2002. This would be submitted to the One Man Commission for taking necessary action.

The State Government is committed to the implementation of G.O.Ms.No.610, and the Presidential Order on Six Point Formula. Government would like to reassure the House that all efforts would be made to ensure that no injustice is done to any region in the matter.

శ్రీ డి.శ్రీనివాస్ (నిజామాబాద్) ః అధ్యక్షా, ఈ 610 జి.ఓ. తెలంగాణా ప్రాంత ప్రజలను పీడిస్తున్నది. దీనిపై పెద్ద ఆందోళన ఉంది. This issue has been raised on different forums at several times. ఇటువంటి పరిస్థితుల్లో ఈ ఇస్యూ ఇక్కడ డిస్కషన్‌కు రావడానికి కారకులం మేము. దీనిపై ప్రకాష్ రెడ్డి గారు మాట్లాడినా ఎవరు మాట్లాడినా మాట్లాడవచ్చు. కాని ఇది రావడానికి కారకులు ఎవరు..... ఎవరి వల్ల వచ్చింది..... ఆ వాస్తవాలు ఏమిటన్నది తెలుపుతూ .the Government has made a statement. కాబట్టి ఈ అంశంపై మెయిన్ అపోజిషన్ పార్టీ వైపు నుండి డిస్కషన్ మొదలుపెట్టాలి.

శ్రీ కె.చంద్రశేఖర రావు (సిద్దిపేట) ః అధ్యక్షా, ఈ ఇస్యూ మీద చర్చకు అనుమతించమని స్పీకర్ గారికి బి.ఎ.సి.లోనే నేను రిక్వెస్ట్ చేశాను. అప్పుడు గౌ.ప్రతిపక్ష నాయకులు శ్రీ రాజశేఖర రెడ్డి గారు కూడా ఉన్నారు. మళ్లీ ఈ విషయమై స్పీకర్ గారికి నిన్న కూడా గుర్తు చేసినప్పుడు రూల్ 74 క్రింద నోటీస్ ఇవ్వండి.. మీ కోటా క్రింద వేస్తానని చెప్పడం జరిగింది. కాబట్టి దీనిపై చర్చకు ముందుగా నాకు అవకాశమివ్వాలి.

.SRI P. ASHOKGAJAPATHI RAJU: This has come under Rule 74. All Parties in the House in proportion to their strength, have their rights. It is not that only some section of Members have right to

participate in the debate. There is no question of discrimination. But, when the Members of certain political parties are agitating on such an issue, it is the discretion of the Chair to decide.

.SRI P. GOVARDHAN REDDY (Munugode) : Short discussion is converted into Calling Attention.

SRI ASADUDDIN OWAISI (Charminar) : The Government is manipulating the agenda. Yesterday this issue was posted under Short Discussion and today the same issue has been posted under Rule 74 i.e. Calling Attention. What is this? Decision taken by the Chair yesterday is to be implemented.

CHAIRMAN: You are not a Signatory.

SRI ASADUDDIN OWAISI: My request is that will you not protect my right as a political party? The Government is manipulating the business of the House. Over night they are changing their minds. What is this?

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, ఎవరు ముందు మాట్లాడినా గవర్నమెంట్ సైడ్ నుండి ఎటువంటి అబ్జెక్షన్ లేదు. డిస్కషన్ చేయమనండి. తరువాత గవర్నమెంట్ రిప్లయ్ చెబుతాము.

డా.జి.చిన్నారెడ్డిః అధ్యక్షా, తెలంగాణా ప్రాంత నిరుద్యోగ యువకులకు అన్యాయం జరుగుతున్నదని 1985 లో అనాటి ముఖ్యమంత్రి...

శ్రీ కె.చంద్రశేఖర రావుః అధ్యక్షా ఇది పద్ధతి కాదు. నిన్న స్పీకర్ గారు నాకు ప్రత్యేకంగా చెప్పారు. మళ్లీ ఇదేమిటి? .This is not fair. There must be some procedure. నిన్న షార్ట్ డిస్కషన్ క్రింద దీనిని మార్చారు. .I am very seriously objecting it.

CHAIRMAN: Please co-operate with the Chair. I will give you second chance.

SRI K. CHANDRASHEKHAR RAO: Otherwise, you please give a Ruling on it.

CHAIRMAN: Dr. G. Chinna Reddy garu, please speak.

SRI K. CHANDHRASHEKHAR RAO: No this is not fair. I am very seriously objecting to it. This is not the way. I request the Chair to be fair. For the last seventeen years, I have been the Legislator in this august House. I know the rules and procedures of this august House.

CHAIRMAN: Please co-operate with the Chair. I will give you next chance.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, ఈ రోజున్న అజెండా ప్రకారం అన్ని అంశాలను వీలైనంత వరకు ఒకటిన్నర లోపల పూర్తి చెసుకోవాలన్న అగ్రిమెంటుకు వచ్చాము. కాబట్టి అపోజిషన్ పార్టీ వారు ఎవరు ముందు మాట్లాడినా అభ్యంతరం లేదు.
ఉ 10.40

SRI K. CHANDRASHEKHAR RAO: There must be some procedure. అధ్యక్షా, లెజిస్లేటివ్ అఫైర్స్ మినిష్టర్‌గారు కూడా ఆ సమయంలో వున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. I am very seriously objecting to it.

CHAIRMAN: According to the list if I call, Sri R. Prakash Reddy has to initiate the debate.

*డా. జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలోని నిరుద్యోగ యువకులకు అన్యాయం జరుగుతోందని గతంలో అంటే 1985లో ముఖ్యమంత్రిగా వున్నటువంటి ఎన్.టి.రామారావుగారు జీ.ఓ. నెం . 610ను జారీ చేశారు.

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ఇది అదర్ అపోజిషన్‌కు వచ్చిన అవకాశం . ఇది తెలుగుదేశం పార్టీకి వచ్చిన 74. But, the Telugu Desham Party has yielded to us. ఆ లెక్క ప్రకారం సెకండ్ సిగ్నేటరీ చిన్నారెడ్డిగారు, లేదంటే శ్రీనివాస్‌గారుంటారు. The ruling party has yielded to the main Opposition Party. కాబట్టి మెయిన్ అపోజిషన్ పార్టీకి ముందు అవకాశం వస్తుంది. మేము ఇక్కడ వుండగా వేరే వాళ్లకు ఎలా వస్తుంది? I request the Member to take the chance after Dr. G. Chinna Reddy.

SRI K. CHANDRASHEKHAR RAO: Even during the course of the Business Advisory Committee meeting, I have told the same thing and I am a Signatory also. We hardly get a chance.

SRI P. ASHOKGAJAPATHI RAJU: The Members have made request. Already there is some procedure. It is left to the Chair. According to the strength of each political party in the House, they would get chance. The Government has no objection, if it is deviated. Anyhow, we are ready to answer to anything.

శ్రీ కె.చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, I agree that if it is a Short discussion, let the Main Opposition Party initiate the debate. But, షార్ట్ డిస్కషన్‌ను కన్వర్ట్ చేసి రూల్ 74 క్రింద దీన్ని టేకప్ చేసి ముందు మాపార్టీ కోటా క్రింద నాకు అవకాశం ఇస్తామని స్పీకర్‌గారు క్లియర్‌గా చెప్పారు. ఇతర పార్టీల వారికి కూడా వారి కోటా క్రింద అవకాశం ఇవ్వాలి. Therefore, I should get a chance, because of me, this issue has come-up for discussion on the Floor of this august House, This is not Short Discussion. We have to be fair.

CHAIRMAN: If it is Calling Attention, Sri R. Prakash Reddy will get a chance.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, ఇది పద్ధతి కాదు. We must have protection. మా కోటాలో వచ్చిన దాన్ని వాళ్లకెలా ఇస్తారు?

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, బేసికల్‌గా నిన్న లెజిస్లేటివ్ అఫైర్స్ మినిష్టర్‌గారు చాలా క్లియర్‌గా చెప్పారు. పలు రకాల ఇష్యూలున్నాయి, సెన్సిటివ్ అండ్ ఇంపార్టెంట్ ఇష్యూస్ వున్నాయి, వీటన్నింటినీ డిస్కస్ చేయవలసిన అవసరం వుంది, ముఖ్యమైన ప్రజాసమస్యలను దృష్టిలో పెట్టుకుని డిఫరెంట్ రూల్స్ క్రింద డిఫరెంటు ఇష్యూలను హౌస్‌లోకి తెస్తున్నామని మంత్రిగారు చెప్పారు. అయితే అవసరమైన చోట రూల్స్, చట్టం కొంత లిబరల్‌గా వుండాలి. Basicially this is a Short discussion. రూల్ పరంగా మాట్లాడవచ్చో, మాట్లాడ కూడదో తెలియదు కాని ఇది షార్ట్ డిస్కషన్‌లో వచ్చే అవకాశం లేదు కనుక దీన్ని రూల్ 74 క్రింద కన్వర్ట్ చేసి తీసుకొస్తున్నారు. for all the purpose, short discussion అనుకునే పోదాం . This is an important issue which is drawing the attention of entire Telangana people. 610 జీఓ ను ఇంప్లిమెంటు

---

* An Asterisc mark before the name indicates confirmation by Member

చేయాలని కోరుతున్నాం. తెలుగుదేశం పార్టీ వారికి ముందుగా మాట్లాడడానికి అవకాశం వున్నా దాన్ని ప్రతిపక్షాల వారికి వదిలేశారు, this is nice of them. దీన్ని షార్ట్ డిస్కషన్ అనుకునే చర్చించుదాం . Let us go ahead.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, ఈ ఇష్యూకు సంబంధించిన డిస్కషన్‌లో అందరూ పాల్గొని, బ్రహ్మాండంగా చర్చ జరపాలని నేను కూడా కోరుకుంటున్నాను. పాల్గొనకూడదని నేను చెప్పడం లేదు. ముందుగా కోటా ఫిక్స్ చేసి తదనంతరం దాన్ని మార్చి సహాయ నిరాకరణ తెలియజేస్తున్న దానికి తీవ్ర నిరసన తెలియజేస్తూ I am resuming my seat.

*డా. శ్రీ జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, నవంబర్ 1, 1956 నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు కావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడానికి మొదలు హైదరాబాదు రాష్ట్రం ఏర్పాటు కాగా మద్రాసు ప్రెసిడెన్సీ నుంచి ఏర్పాటు అయిన ఆంధ్రరాష్ట్రం కూడా వేరుగా వుండేది.

ఉ.10.50

అధ్యక్షా, ఆనాడు భాషా ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పాటు చేయాలని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కమిషన్ ఫజల్ అలీగారి ఆధ్వర్యంలో దేశంలోని అన్ని రాష్ట్రాలు తిరుగుతూ హైదరాబాదు రాష్ట్రం పర్యటించిన తరువాత హైదరాబాదు రాష్ట్రంలో ఉన్న కన్నడ మాట్లాడే కొన్ని జిల్లాల వారు కర్నాటక వెళ్లాలని, మరాఠి మాట్లాడే వాళ్లు మహారాష్ట్ర వెళ్లాలని మిగతా తెలుగు మాట్లాడే జిల్లాలను ప్రత్యేక హైదరాబాదు రాష్ట్రంగా ఏర్పాటు చేయమని 1955లో భారత ప్రభుత్వానికి రిపోర్టు సబ్‌మిట్ చేయడం జరిగింది. అటువంటి సందర్భంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు ఆంధ్ర ప్రాంత నాయకులు కూడా హైదరాబాదును కలుపుకొని విశాలాంధ్ర ఏర్పాటు చేస్తామంటే నెహ్రూగారు చెప్పిన మాటలు ఐ డు నాట్ నో వాటీజ్ దిస్ విశాలాంధ్ర, ఇట్ రిమైండ్స్ మి ఇంపీరియలిజమ్.ఈ హైదరాబాదు రాష్ట్రం కాని, తెలంగాణా ప్రాంతంలో ఉండేటువంటి బీదతనం, వెనుకబడిన తనం తక్కువ అక్షరాస్యత ఈ ప్రాంతంలో ఉంటుందని, ఆంధ్ర ప్రాంతం వారు ఇక్కడ ఒక వలస కాలనీగా ఏర్పాటు కావడానికి అవకాశం ఉందని నెహ్రూగారు చెప్పడం జరిగింది. అటువంటి సందర్భంలో భారత ప్రభుత్వం, ఆంధ్ర రాష్ట్రం, హైదరాబాదు రాష్ట్రంలో ఉండే ముఖ్య నాయకులను, కాంగ్రెసు పార్టీ నాయకులను పిలిపించి ఆనాడు పెద్ద మనుష్యుల ఒప్పందాన్ని ఏర్పాటు చేసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ పెద్ద మనుష్యుల ఒప్పందంలోనే కొన్ని ప్రత్యేక రాయితీలు తెలంగాణాకు కల్పించిన విషయం ఈ సందర్భంగా జ్ఞాపకం చేస్తున్నాను. ముఖ్యంగా ఉద్యోగ విషయలలో నలభై శాతం ఉండే తెలంగాణా ప్రాంతానికి ఆ నిష్పత్తిలో ఉద్యోగాలు దొరకాలన్న మాట అన్నారని తెలియచేస్తున్నాను. కాని దాని తరువాత వచ్చిన ప్రభుత్వాలు చాలా వరకు జెంటిల్‌మెన్ ఒప్పందంలో ఏర్పాటు చేసిన దాని ప్రకారం అనేక విషయాలలో అమలు చేయకపోవడం వల్ల తెలంగాణా ప్రాంతాలలో ఉన్న నిరుద్యోగ యువత 1969లో తెలంగాణా ప్రత్యేక ఏర్పాటు ఉద్యమంలో నిరుద్యోగ సమస్య ఒక ప్రధాన కారణమని గుర్తించివలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను. తెలంగాణా యాజిటేషన్ ఉదృతంగా ఉన్న సందర్భంలో , కాసు బ్రహ్మానంద రెడ్డిగారు ముఖ్యమంత్రిగారు, ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేసి ఈ ఉద్యోగాల విషయంలో వారు చేసిన సర్వే ప్రకారంగా 28వేల ఉద్యోగాలలో తెలంగాణేతరులు, తెలంగాణా వారికి రావలసిన ఉద్యోగాలలో ఉన్నారని 1969లో జి.ఒ.నెం.36 ఇవ్వడం జరిగింది. కాని దాని తరువాత ఎఐసిసి ప్రెసిడెంట్‌గా ఉన్న సంజీవయ్యగారు, 28వేల ఉద్యోగులను రీపాట్రియేట్ చేయాలని ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం సరిగా లేదని , కూరగాయల మూటలా పంపేట్టువుందని అనడం జరిగింది. వారు సంజీవయ్యగారి మాటను ఆసరాగా తీసుకొని ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చిన ఉద్యోగులు హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు వెళ్లడం జరిగింది. ఆ కేసు కోర్టులలో నానుతూ నానుతూ 1972లో అక్టోబర్ 16న సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. ఆ రోజు ఇచ్చిన ముల్కీ రూల్సును అప్‌హెల్డ్ చేస్తూ జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. 28వేల ఉద్యోగాలు తెలంగాణా వారికి చెందాలని సుప్రీంకోర్టు చెప్పడం జరిగింది. ఆనాడు పి.వి.నర్సింహరావుగారు ముఖ్యమంత్రిగా ఈ తీర్పు మంచిగా ఉందని వారు చాలా

సంతోషం వ్యక్తపరిచారు. అప్పుడు ఆంధ్ర ప్రాంతంలో ఉన్న నాయకులు ఆంధ్ర యాజిటేషన్ తీసుకురావడం జరిగింది. 1972లో వచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా మనకు సెపరేట్ రాష్ట్రం కావాలని, ముల్కీ రూల్సును అప్‌హెల్డ్ చేస్తూ వచ్చిన జడ్జిమెంటుకు వ్యతిరేకంగా ఆంధ్ర ప్రాంత నాయకులు ఉద్యమం తీసుకురావడం జరిగింది. ఆ సందర్భంగా శ్రీమతి ఇందిరాగాంధీగారు రెండు ప్రాంతాలకు సయోధ్య కుదర్చాలని 1973లో ఒక సిక్స్ పాయింట్ ఫార్ములా ఇవ్వడం జరిగింది. గతంలో ఉండే ముల్కీ రూల్సును పూర్తిగా రద్దు చేస్తూ సిక్స్ పాయింట్ ఫార్ములా ఇవ్వడం జరిగింది. దీనికి కాన్‌స్టిట్యూషనల్ వాలిడిటీ ఇవ్వడానికి 32వ అమెండ్‌మెంట్‌ను తీసుకురావడం జరిగింది. 371 ఆర్టికల్‌కు డిమాండ్ చేసి అమెండ్‌మెంట్ చేయడం జరిగింది. గతంలో ముల్కీ ప్రకారంగా తెలంగాణా ప్రాంతంలో పుట్టిన వారు పదిహేను సంవత్సరాల నివాసం ఉన్నవారికి, ఈ ప్రాంతంలో స్థిరంగా నివాసం ఏర్పాటు చేసుకుంటామని అన్నవారిని స్థానికంగా గుర్తించడం జరుగుతుందని ఉండేది. సిక్స్ పాయింట్ ఫార్ములాలో కేవలం నాలుగు సంవత్సరాలు నివాసం ఉండే వారికి లోకల్‌గా కన్సిడర్ చేయాలని వచ్చింది. ఈ నాలుగు సంవత్సరాలు లోకల్ క్యాండిడేచర్ కూడా 1975లో కాన్‌స్టిట్యూషన్ అమెండ్‌మెంట్ వచ్చింది. 75నుండి 85 వరకు ఈ ఫార్ములాలో అనేక మైన వాయిలేషన్సు జరిగాయనే విషయం మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. ఉద్యోగాల విషయంలో చాలా అన్యాయం జరిగిందని చాలామందికి ఉంది. అలాంటి సందర్భంలో ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్‌టి.రామారావుగారికి తెలంగాణా ఎన్‌జిఒ సంఘం తరపున మెమొరాండం ఇవ్వడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో తెలంగాణేతరులు నలభై వేల ఉద్యోగాలు ఆక్రమించుకొని ఉన్నారు. వారిని రీప్యాట్రేట్ చేయాలని చెప్పడం జరిగింది. ఈ మెమొరాండంపై త్రీ మేన్ కమిషన్‌ను, సుందరేశన్ వన్ మేన్ కమిటీని వేశారు. వారి రిపోర్టు ప్రకారం ఎన్‌టి.రామారావుగారు జి.ఒ.నెం.610ని డిసెంబర్ 30, 1980న ఇవ్వడం జరిగింది. దానిని 1986నాటికి అమలుపరచాలని చెప్పడం జరిగింది.కాని ఈనాటి వరకు పదిహేను సంవత్సరాల వరకు ఇది అమలుకు నోచుకోలేదు. తరువాత చంద్ర శేఖర్‌గారు 58,952 ఉద్యోగాలలో తెలంగాణేతరులు ఉన్నారని ఒక మెమొరాండం ఇచ్చారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని చంద్రబాబునాయుడుగారు వన్ మేన్ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. గిర్‌గ్లానీ గారు జూన్ 26, 2001 నాడు చార్జ్ తీసుకున్నారు. దాని తరువాత జూలై 12నాడు క్వశ్చనెయిర్ పంపడం జరిగింది. దానిని తిరిగి సెప్టెంబర్ 27, 2001 డెడ్‌లైన్ పెట్టారు. మరల దానిన సెప్టెంబర్ 30 వరకు ఎక్స్‌టెండ్ చేసే విధంగా ఇన్ఫర్మేషన్ తెప్పించుకోవడం జరిగింది. రెవిన్యూ శాఖామాత్యులు చెప్పినట్లుగా ఆల్ పార్టీ మీటింగ్, ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో జరిగిందని తెలియచేస్తున్నాను. ఆ రిపోర్టు ఇన్‌కంక్లూజివ్‌గా ఉంది. ఈ రాష్ట్రంలో 137 డిపార్ట్‌మెంట్సు ఉంటే కేవలం పదకొండు డిపార్ట్‌మెంట్సు నుండి మాత్రమే ఇన్ఫర్మేషన్ తెప్పించుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. తెలంగాణాలో పది జిల్లాలుంటే కేవలం నాలుగు జిల్లాలలో మాత్రమే ఈ కమిషన్ తిరగ గలిగింది. వారు తిరిగిన స్టాటిస్టిక్స్ ప్రకారం ఉద్యోగస్తుల ఎన్యుమరేషన్ ప్రకారం తీసుకోవడం జరిగింది. దాని ప్రకారం తీసుకున్నా అది కరెక్ట్ కాదని కమిషన్ రిపోర్టులో చెప్పడం జరిగింది. ఈ కమిషన్ అధ్యక్షులుగా ఉన్న గిర్‌గ్లానీగారు ఏమన్నారంటే తనకు ఆఫీసులేదని, ఒక అటెండర్ లేడని, స్టాఫ్ లేరని, కలెక్టర్లకు వ్రాసినా ఇన్ఫర్మేషన్ రావడం లేదని, ఏ డిపార్ట్‌మెంట్‌కు పంపినా, ఇన్ఫర్మేషన్ రావడం లేదని వారి రిపోర్టులో పేర్కొనటం జరిగింది. దాని పైన మా అభిప్రాయం వ్యక్త పరచమంటే రిపోర్టు సరిగా లేదని, దాని గురించి తప్పు సంకేతం వెళుతుందని మీటింగ్ నుండి మేము వాకౌట్ చేయడం జరిగింది. దీనిలో వారు చెబుతున్న విషయం ఏమిటంటే, the Commission is not in a position to give any facts and figures in the absence of any information received from the Departments on the violation of Presidential Order or action taken by the Department అన్న మాట వారి రిపోర్టులో చెప్పడం జరిగింది. The Commission has information on only 754 employees repatriated from Irrigation Department అన్న మాట చెప్పడం జరిగింది. ఈ కమిషన్ కేవలం కంటితుడుపు చర్యగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఎలాంటి చిత్తశుద్ధి లేదని మనవి చేస్తున్నాను. ఎన్నో వాయిలేషన్సు జరిగాయి.

ఉ. 11.00

ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో చూస్తున్నాము. జిల్లాను యూనిట్‌గా తీసుకుంటే ఆ జిల్లాలో 80 శాతం లోకల్స్‌కు ఉద్యోగాలు రావాలి. జోనల్ సిస్టమ్ ఫాలో అయితే నాన్ గెజిటెడ్ ఉద్యోగాలలో 70 శాతం లోకల్స్‌కి ఇవ్వాల్సిన అవసరం ఉంది. జోనల్‌లోనే నిర్ణీత గెజిటెడ్ ఉద్యోగాలలో ఖచ్చితంగా 60 శాతం లోకల్స్‌కు రావాలి. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో లోకల్స్‌కు రిజర్వేషన్ ఇచ్చారు కానీ నాన్ లోకల్స్‌కు చూపలేదు. మొదటి కేటగిరీలో 80 శాతం పోగా, మిగతా 20 శాతం, రెండవ కేటగిరీలో 70 శాతం పోగా మిగతా 30 శాతం, మూడవ కేటగిరీలో 60 శాతం పోగా మిగతా 40 శాతం ఓపెన్ కేటగిరీ అనే మాట చెప్పారు. ఓపెన్ కేటగిరీలో ఎప్పుడు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ జరిగినా అంటే సర్వీస్ కమిషన్ ద్వారా కానీ డిపార్ట్‌మెంటల్ టెస్ట్‌ల ద్వారా కానీ మొట్టమొదట లోకల్స్‌కు రిజర్వ్ అయిన కోటాను నింపి, మిగిలిన వారు ఓపెన్ కేటగిరీ వారితో కంపీట్ చెయ్యాలంటే లోకల్స్ కంపీట్ చెయ్యలేకపోతున్నారు. ఇది తప్పు విధానం. మొదట జరిగే నియామకాలలో, ఓపెన్ కేటగిరీ కోటా ప్రకారం మొదట 20 శాతం 30 శాతం 40 శాతం నింపాలి. రిపోర్టు ప్రకారం ఇచ్చిన వారు మిగతా ప్రాంతాలతో పోటీ పడి ఎవరయితే భర్తీ అవుతారో అంత వరకూ భర్తీ చెయ్యాలి. మిగతా లిస్ట్‌ను, లోకల్స్‌కు కేటాయించిన లిస్ట్‌లో 60 శాతం, 70 శాతం, 80 శాతం నింపాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఆ విధంగా పాటించకపోవడం వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయి. సర్వీసెస్ ఎన్యుమరేషన్ జరుగుతుంది. ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. ఈ 5 సంవత్సరాలలో 1994లో ఈ ఎన్యుమరేషన్ జరిగింది. దానిని బేస్‌గా తీసుకుని కమిషన్ రిపోర్టులో చెబుతున్నారు. 59,652 మంది నాన్ లోకల్స్ ఉన్నారు తెలంగాణాలో అని రిపోర్టులో చెప్పారు. ఆ ప్రకారంగా 5 సంవత్సరాల తరువాత మళ్లీ ఎన్యుమరేషన్ జరపాలంటే, 1999లో జరపాలి. కానీ జరపలేదని ప్రభుత్వం చెబుతోంది. ఈ నాడు హైటెక్ అంటున్నారు, కంప్యూటరైజేషన్ అంటున్నారు. టిప్స్ మీద ఇన్ఫర్మేషన్ ఉందని అంటున్నారు. ప్రభుత్వపరంగా ఉద్యోగులకు వేలకు వేలు జీతాలు ఇస్తున్నాము. ఈ ఉద్యోగుల సమాచారం మాత్రం లేకపోవడం చాలా శోచనీయం. సిగ్గుచేటు. ఇన్ఫర్మేషన్ ఉన్నా కూడా తప్పులు బయట పడతాయని కావాలని ఇవ్వడం లేదనే అనుమానం చాలా మందిలో ఉంది. గిర్‌గ్లానీ కమిషన్ రిపోర్టులో చెప్పారు. తమకు సమాచారం రావడం లేదని అన్నారు. 137 శాఖలకు వ్రాసినా కేవలం 11 శాఖల నుండే సమాచారం వచ్చిందనీ, నలుగురు జిల్లా కలెక్టర్స్ నుంచే సమాచారం వచ్చిందని అన్నారు. సమాచారం రావడం లేదని చెప్పారు. కంప్యూటర్ కాకపోయినా, కాగితం మీద ఉంది. ఆ పర్టిక్యులర్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. నేను పని మీద ఒక ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లాను. అక్కడ ఒక అధికారి చెప్పారు. ఈ నెలాఖరు లోపల సమాచారం పంపాలని ఒక ప్రొఫార్మా పంపారని, 31వ తేదీలోగా పంపక పోతే 1వ తేదీన శాలరీ ఇవ్వరని చెప్పారు. గిర్‌గ్లానీ కమిషన్ క్వశ్చనీర్‌ను డిపార్ట్‌మెంట్‌కు పంపారు కానీ మాకు ఇచ్చిన రిపోర్టుకు దానిని జత చెయ్యలేదు. చేసి ఉంటే ఏ సమాచారం ప్రభుత్వం నుండి అడుగుతున్నారనే విషయం మాకు కూడా తెలిసేది. కానీ ఆ రకంగా ఇవ్వలేదు. ఎవరయినా స్థానికేతరులు ఈ ప్రాంతంలో పని చేస్తుంటే, వారిని వారు ఏ ప్రాంతం వారని అడిగితే బయట వారం, పంపేయండి అని చెప్పరు. అక్కడి వారమనే చెబుతారు. ముల్కీ రూల్స్ ప్రకారం 15 సంవత్సరాల నేటివిటీ ఉంటే లోకల్ అని గుర్తిస్తారు. 6 పాయింట్ ఫార్ములా ప్రకారం ఆ తరువాత 4 సంవత్సరాలు ఈ ప్రాంతంలో ఉంటే, చదువుకుంటే లోకల్ అంటాము. 6 పాయింట్ ఫార్ములా ఇంప్లిమెంటేషన్‌లో ఇచ్చిన వివరణలో క్లియర్‌గా ఉంది. 10వ తరగతిని బేస్ మార్క్‌గా తీసుకుని దాని కంటే ముందు 4 సంవత్సరాలు ఉంటే లోకల్‌గా గుర్తించాలని ఉంది. ప్రభుత్వంలో ఏ ఉద్యోగానికయినా మినిమం క్వాలిఫికేషన్ 10వ తరగతి అనుకున్నాం కనుక దానిని బెంచ్ మార్క్‌గా తీసుకుని 10వ తరగతి కంటే వెనక్కి 4 సంవత్సరాలు ఏ ప్రాంతంలో ఉంటే, అక్కడ లోకల్‌గా నేటివిటీ ఉంటుందని అనుకున్నాము. మధ్యలో ఒక సంవత్సరం కాని కొంత టైం గ్యాప్ వస్తే ఎక్కడ 7 సంవత్సరాలు వరుసగా ఉంటే అక్కడ నేటివిటీ ఉంటుంది. మీరు పంపిన ప్రొఫార్మాలో చాలా క్లియర్‌గా చెప్పవలసిన అవసరం ఉంది. ఆ నాడు ఎన్.టి.రామారావుగారు ఎన్.జి.వో ల మెమొరాండం మీద కానీ, త్రీ మ్యాన్ కమిషన్ కానీ వన్ మ్యాన్ కమిషన్ సుందరేశన్ కమిటీ కానీ ఆల్ పార్టీ మీటింగ్‌లో కానీ 40 వేల ఉద్యోగాలకు పైబడి స్థానికేతరులు ఉన్నరని నిర్ణయానికి వస్తే, 610 జి.వోను ఇచ్చారు. మార్చి,31, 1986 వరకూ ఇంప్లిమెంట్ కావాలనే మాట చెప్పారు. కానీ దానిని ఇంప్లిమెంట్ చెయ్యకుండా మళ్లీ కమిషన్ వేశారు. ఏం చెయ్యాలని కమిషన్ వేసినట్లు? 610 జి.వో, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఇచ్చినప్పటి నుంచీ, 1975 నుంచీ 1985 వరకూ ఉండే ఉద్యోగస్థులను గుర్తించాలి. గిర్‌గ్లానీ కమిషన్ 1985 నుంచీ 2001 వరకూ ఈ 16 సంవత్సరాలలో అక్రమంగా ఎందరు ఉద్యోగులకు స్థానికేతరులకు సంబంధించినవి ఇచ్చారు అనేది కూడా ఐడింటిఫై చేస్తే సంతోషించేవారము. 1975 నుంచీ

1985 వరకూ 59 వేల ఉద్యోగస్థులు బయట వారు ఉన్నారు అనే మాట చెబుతున్నారు. 1985 నుంచీ 2001 వరకూ ఎంత మంది స్థానికేతరులను తొలగిస్తూ ఆదేశాలు ఇచ్చారు అనేది ఫైనల్ రిపోర్టులో పొందుపరచవలసిన అవసరం ఉంది. ప్రిలిమినరీ రిపోర్టు మాత్రమే ఇచ్చారు. కొన్ని పోస్టులను బట్టి సెకెండ్ కేటగిరీలో ఉన్న వాటిలో ఈ జోనల్ సిస్టంలో నాన్‌గెజిటెడ్ పోస్టులలో 70 శాతం వరకూ లోకల్ ఉండే అవకాశం ఉండేది. వాటిలో కొన్నిటిని గెజిటెడ్‌గా చేసి 60 శాతానికి తగ్గించారు. నేను కోరేది, ఈ ప్రెసిడెన్షియల్ ఆర్డర్ కాన్‌స్టిట్యూషనల్ ఆర్డర్. దీనిని ట్యాంపర్ చేసే అధికారం ఎవరికీ లేదు. అదే విధంగా మన సభలో ప్రస్తావించాము. గెజిట్ ఆఫ్ ఇండియా, ఎక్‌స్ట్రా ఆర్డినరీ, ఫిబ్రవరి,2000లో తీసుకున్న దానిలో జోనల్ సిస్టం ఏదయితే ఉందో, దానిలో కొన్ని రాయితీలు లోకల్‌కు, అదే విధంగా ఓపెన్ కేటగిరీకి కేటాయించారో, దానిని అమెండ్ చేస్తూ, తీసుకున్నారు.

ఉ.11.10

స్వీపింగు పవర్స్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నది . ఇది కూడా ఏమి చెపుతున్నారు అంటె, ఈ గెజిట్‌లో ఇచ్చిన ఆర్డర్ ఫస్టు డే ఆఫ్ జనవరి 1994 లో ఎఫెక్టులోకి వస్తుంది అని చెప్పారు . ఏ ప్రభుత్వం అయినా, ఏ పార్లమెంటు అయినా, ఏ అసెంబ్లీ అయినాసరె చట్టం చేసేటప్పుడు రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో చేయదు . ప్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో చేస్తాము . 2000లో చట్టం చేసి ఫస్టు జనవరి 1994 నుంచి ఎఫెక్టులోకి వస్తుందని చెప్పడం జరుగుతున్నది . ఇది చాలా తప్పుడు ఆర్డర్ . ఆరోజు గౌరవ మంత్రి శ్రీ కడియం శ్రీహరిగారు – స్కూలు ఎడ్యుకేషన్ మంత్రిగా వున్నప్పుడు జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుంటామని , దానిని బట్టి డిఎస్‌సి ఏర్పాటు చేసుకోవాలనే మాటను ఆరోజు చెప్పారు . రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు తీసుకోవలసిన అవసరం ఏమి వుంది . మీకు లాస్టు – ఆరోజు అంటె, మాకు ఏదో ఇంగ్లీషు రాదు అన్నారు . చక్కగా చదువుకోలేదు అన్నారు. అర్థం చేసుకోలేరు అనే మాట ఆరోజు చెప్పారు . కాని, చాలామంది ఇక్కడ కాన్‌వెంటులో చదువుకున్నవారు వున్నారు . గొప్ప మేధావులు వున్నారు – మీరు లాస్టు పేరా చదివితే అందరూ ఆశ్చర్యపోతారు . జిల్లాను యూనిట్‌గా చేయడానికి, డిఎస్‌సిని ఏర్పాటు చేసుకోవడానికి ఈరోజు గజెట్‌ను – ఆర్డర్‌ను రాష్ట్ర ప్రభుత్వం తెచ్చుకుంది .రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్దేశిస్తూ వుంది . రాష్ట్రాన్ని మొత్తం ఒక జోన్‌గా చేసుకోవడానికి అవకాశం వుంది . స్వీపింగు అధికారాలు తీసుకున్నారు . ప్రెసిడెన్షియల్ ఆర్డర్, కాన్‌స్టిట్యూషనల్ ఆర్డర్‌గా వుంటుంది . దీనిని ఎమెండు చెయ్యడానికి వీలు లేదు . ఇంత పెద్ద నిర్ణయం తీసుకున్నప్పుడు ఆల్ పార్టీ మీటింగు ఎందుకు కన్వీన్ చేయలేదు – ఈ సభ దృష్టికి ఎందుకు తేలేదు . కనీసం రిలీజు అయిన తరువాత అయినా ఈ టేబుల్ మీద ఎందుకు పెట్టలేదు . అల్టీరియర్ మోటివ్ వుంది కాబట్టే చేశారు . ఒక ఉదాహరణః 1998లో పోలీసు కానిస్టెబుల్స్ రిక్రూట్‌మెంటు జరిగింది . ఆరోజు రాష్ట్రం మొత్తాన్ని ఒకే జోన్‌గా – యూనిట్‌గా మీరు ట్రీట్ చేసి ఈ పోలీసు కానిస్టెబుల్స్ రిక్రూట్‌మెంటు చేయడం జరిగింది . 1994లో రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో తీసుకున్నారు . 1998లో జరిగిన రిక్రూట్‌మెంటు మిగతా రిక్రూట్‌మెంట్లను రాటిఫై చేసుకోవడానికి చేసింది తప్ప ఇంకొకటి కాదు, మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను . 1994 తరువాత ఏది అయితే రిక్రూట్‌మెంటు చేశారో అన్ని కూడా సభలో టేబుల్‌పై పెట్టాల్సిన అవసరం వుంది . ఈనాడు, Transfer of non-locals to local posts not following any norms. Bogus school certificates and MRO certificates have been detected in Ranga Reddy and Medak districts. అని గిర్‌గ్లాని రిపోర్టులో చెప్పారు . బోగస్ స్కూలు సర్టిఫికెట్లు, ఎంఆర్‌వొ. ఆఫీసు నుంచి రంగారెడ్డి జిల్లాలో, మెదక్ జిల్లాలో తీసుకున్నారని చెప్పారు . మీరు ఏది అయితే సిక్సు పాయింటు ఫార్ములా ప్రకారం నాలుగు సంవత్సరాలు వుంటె లోకల్‌గా ట్రీట్ చేస్తున్నారు . చాలా మంది స్కూల్సు నుంచి తెస్తున్నారు . ఎంఆర్‌వొ . ఆఫీసు నుంచి బోగస్ సర్టిఫికెట్లు తెస్తున్నారు . ఇది, ముఖ్యంగా ఇండస్ట్రీస్ వుండె రంగారెడ్డి, మెదక్ జిల్లాలలో జరుగుతోందని మనవి చేస్తున్నాను . దీనిని అరికట్టవలసిన అవసరం వుంది . ఈ మాదిరిగా సర్టిఫికెట్లు ఇచ్చిన అధికారులపై చర్య తీసుకోవలసిన అవసరం వుందని మీతో మనవిచేస్తున్నాను . From Zones V, VI and VII hardly any candidates apply for posts in other zones. But the Vice-versa is a common practice. How many of

non-locals are appointed in the local posts? They have been appointed on tenurial basis in Telangana and repatriated instead of being regularised. The Commission cries. It is hoped that there is 20:80, 30:70, 40:60 limited open competition between the local and non-local candidates. Direct recruitment is being treated as reservation for non-locals by the APPSC, the DSC and other departments. This is questionable, wrong and illegal practice. The Judicialy Department does not follow the Presidential Order. The Commission recommended to the Government to put a stop to the practice of recruitment of non-locals to the local posts and request the Registrar of the High Court of Andhra Pradesh to issue strict instructions in the matter.అని మనవి చేస్తున్నాను . గిర్‌గ్లాని కమీషన్ ఆబ్జర్‌వేషన్ ఏమిటంటె, All back-log vacancies of locals must be notified separately and 100 per cent should be given to the locals only. చాలా వివరంగా చెప్పారు . డైరెక్టు రిక్రూట్‌మెంటు చేస్తున్నారు . ఎక్కడ కూడా గవర్నమెంటు సర్వీసులలోగాని, ఎంప్లాయిమెంటులోగాని, లోకల్‌గాని, నాన్ లోకల్‌గాని ఇది చూడాలని మనవి చేస్తున్నాను . క్లియర్‌కట్‌గా చెప్పారు . ఈనాడు హైదరాబాదులో 157 బాక్‌లాగ్ వెకెన్సిస్ – ఎస్‌సి, ఎస్‌టికి సంబంధించి స్కూల్సులో, కాలేజీల్లో ,ఈ ప్రభుత్వం ఫిలప్ చేయాలని గౌరవ మంత్రిగారితో కోరుతున్నాను . ఈ ఉద్యోగాల గురించి మొదట క్లారిఫై చేయాలి . 157 పోస్టులు lokal హరిజనులకు, గిరిజనులకు ఇస్తున్నారా లేదా అని క్లారిఫై చేయాల్సిన అవసరం వుంది . The Commission asks the Government to apply the rule of localisation in Singareni Schools recruitment. The Commission is of the view that the World Bank aided projects are also Government projects and they are subject to the Presidential Order and ask the Government to issue instructions for 80:20 ratio. 80 ః 20 అనే మాట చెప్పారు . ఎక్కడ కూడా ఫాలో కాలేది . బయట ప్రాంతం నుంచి తీసుకువస్తున్నారనే భావన వుంది . There are no Telangana Heads of Departments. How many Members are there from Telangana in the APPSC? అడుగుతున్నాను . ఎవరూ లేరు . బడ్జెట్‌లో పొందుపర్చుకుందాము – దానిపై పే చేస్తున్నాము . లోకిల్‌కు పోవలసిన అవసరం వుంది . తెలంగాణాకు చాలా తక్కువగా వున్నాయి . Out of 13 lakh Government employees only two lakh employees are there from Telangana and it ought to be six lakh employees. జనాభా ప్రకారంగా 6 లక్షలు వుండాల్సిన అవసరం వుందని మనవి చేస్తున్నాను . డెప్యూటెషన్‌గాని, ట్రాన్సుఫర్స్‌గాని, చాలా పెద్ద ఎత్తున జరుగుతున్నాయి . డెప్యూటేషన్‌పై వచ్చినవారు – ఉదాహరణకు చూస్తే, ఎక్సైజు డిపార్టుమెంటులో జోన్ సిక్సు నుంచి, 49 పోస్టులను విత్‌డ్రా చేసి, ఎక్సైజు సబ్ ఇన్‌స్పెక్టర్సును జోన్‌వన్‌కు, జోన్ 2కు, జోన్ 3 కు పంపించారు . జోన్ 5 లో కూడా 5 మంది ఎకైజు సబ్ ఇన్‌స్పెక్టర్సును విత్‌డ్రా చేసి, వారిని డెప్యూటేషన్‌పై పంపించారు . టెంపరరిగా పంపిస్తున్నామన ఇచెప్పి పంపించారు . తెలంగాణా ప్రాంతంలో వుండె ఈ ఉద్యోగాలు తక్కువ చేస్తూ ఇతరులకు – నాల్ లోకల్‌వారికి ఇవ్వడం జరుగుతూ వుంది . అందుకని, ట్రాన్స్‌ఫర్స్, డెప్యుటేషన్‌గాని, ఇది ఏదైనా పబ్లిక్ ఇంటరెస్టు వున్న చోట చేయాలి . మిగతా కొన్ని సంస్థలున్నాయి . అవి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ పరిధి లోకి రావనే మాట చెప్పుతున్నారు . ఈనాడు పబ్లిక్ రంగ సంస్థలన్ని – ఆర్‌టిసి, ఎలక్ట్రిసిటి బోర్డు, డెయిరీ డెవలప్‌మెంటు, పెద్ద పెద్ద సంస్థలు ఎక్కడ అయితే వున్నాయో అక్కడ ఎంప్లాయిమెంటు పొటెన్షియల్ వుంది – అక్కడ కూడా ఈ సిక్సు పాయింటు ఫార్ముమ్లా ఫాలో కావడం లేదు . లోకల్, నాల్ లోకల్ ఫాలో కావడం లేదు . సిక్సుపాయింటు ఫార్ముమ్లా ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో ఈ పబ్లిక్ సెక్టారు సంస్థలలో పర్‌వ్యూ లోకి రాదని ఎక్కడా చెప్పలేదు . చెప్పకపోయినా కూడా ఈలోకల్, నాల్ లోకల్ పద్ధతిని ఫాలో కావడం లేదు . అందుకని ఫాలో చేయాలి . ఇవాళ, తెలంగాణాలో వుండె యువత చాలా నిరాశానిస్పృహలకు లోను అవుతున్నారు . ఇక్కడ వర్షం సరిగా లేదు.. వ్యవసాయం సరిగా లేదు . ఆర్థిక వ్యవస్థ క్షీణించింది . ఉద్యోగాలు లేకపోవడం వల్ల యువత అంతా ఎక్ట్రీమిస్ట్స్ కావడం, ఇంకా పక్కదారులు పెడుతున్నారు . అందుకు న్యాయంగా రావలసిన ఉద్యోగాలలో – కమిషన్ ఐడెంటిఫై చేసినవి ఏవి అయితే 60 వేల ఉద్యోగాలు వున్నాయో వాటిని లోకల్‌వారితో ఫిలప్ చేయాలి . 1985 వరకు దాదాపు తెలంగాణేతరులు ఉన్న మాట చెప్పుతున్నారు . ఇమ్మీడియేట్‌గా మార్చి 31, 1986 వరకు ఫిలప్ చేస్తామనే మాట శ్రీ ఎన్.టి . రామారావుగారు నిర్ణయం తీసుకోవడం జరిగింది . దానిని ఇంప్లిమెంటు చేయాలని ఏర్పాటు చేసిన గిర్‌గ్లాని కమిషన్ 1985 నుంచి ఎంత మంది స్థానికేతరులు వచ్చారు? వారిని ఐడెంటిఫై చేసి, సరైన న్యాయం చేయవలసిన అవసరం వుంది. ప్రాంతీయ అసమానతలు చాలా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి . కాబట్టి, ఒకప్రక్క ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం అనే నినాదం బలపడుతున్నది . ఈ సమయంలో

ప్రభుత్వం స్పంధించి సరిగా న్యాయం చేయకపోతే ఉద్యమానికి ఆజ్యం  పోసి, పెంచినవారము అవుతాము .   కాబట్టి, న్యాయం చేయవలసిన అవసరం వుంది .  ఈ విషయాలన్నిటిని గ్రహించవలసిన అవసరం వుందని సవినియంగా మనవి చేస్తూ, నాకు సమయం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ కె . చంద్రశేఖరరావు : సర్, మీరు చెప్పిన మాట మీద కూడా మీరు వుండరా? ....

We hope that the Chair will stick to its word.

ఉ 11.20

శ్రీ డి. శ్రీనివాస్:- అధ్యక్షా, ఐ యామ్ ఆన్ ఎ పాయింటాఫ్ ఆర్డర్.  ఒక విషయం అధ్యక్షా.

( బిజెపి శాసన సభ్యుల నుంచి అంతరాయం)

మిమ్ములను మాట్లాడ వద్దనడం లేదు.

డా. కె. లక్ష్మణ్:- సిస్టం ప్రకారం పోవాలి కదా?

(అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్:- అధ్యక్షా,  మీరు నాకు అవకాశం ఇచ్చారు.  నన్ను చెప్పనివ్వండి.  చిన్నా రెడ్డి గారికి మీరు అవకాశం ఇచ్చారు.

(అంతరాయం)

అంత తొందర ఎందుకు?  ఇప్పుడేమీ కొంపలు క్రింద పడిపోవడం లేదు.  వినండి.   I am taking a very strong objection to the remark of the BJP Deputy Leader. వారు ఏమన్నారంటే  Is Congress the mouth-piece of TRS? అన్ని విషయం ప్రజలు గమనిస్తున్నారు.  ఇది మంచిది కాదు.  ఇది పద్ధతి కాదు.  బాధ్యత గల సభ్యులు ఈరకమైన ఆరోపణ చేయడం మంచిది కాదు.  We have common cause. మీరు ఎట్లా చేస్తారో చేయండి.  ఒక ఇస్యూ వచ్చింది.  I am asking that BJP is the mouth-piece of TDP? We leave it to you.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- ఇందులో పాయింటాఫ్ ఆర్డర్ ఏముంది సర్?  కాంగ్రెస్ వారు మొత్తం రూయిన్ చేస్తున్నారు.

శ్రీ డి. శ్రీనివాస్:- ఒక రకంగా మేము, మా లీడర్ గారు  In the larger interest of the issue we will be very glad if TRS is given opportunity now.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- ఇందులో పాయింటాఫ్ ఆర్డర్ ఏముంది సర్?  కాంగ్రెస్ వారు మొత్తం రూయిన్ చేస్తున్నారు.

శ్రీ డి. శ్రీనివాస్:- ఒక రకంగా మేము, మా లీడర్ గారు  In the larger interest of the issue we will be very glad if TRS is given opportunity now.

శ్రీ డి. శ్రీనివాస్:- ఒక రకంగా మేము, మా లీడర్ గారు  In the larger interest of the issue we will be very glad if TRS is given opportunity now.

డా. కె. లక్ష్మణ్:- అధ్యక్షా, 610 మీద డిస్కషన్ వచ్చినప్పుడు చంద్రశేఖర రావు గారు మాట్లాడడానికి ప్రయత్నం చేసినప్పుడు కన్వెన్షన్ ప్రకారం మెయిన్ అపోజిషన్ పార్టీకి ఇవ్వాలని ఆర్గ్యూ చేసింది కాంగ్రెస్ పార్టీ. తరువాత మీరు కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారు. నెక్స్ట్ టర్న్ బిజెపి కి రావాలి. బిజెపికి మాట్లాడడానికి అవకాశం ఇస్తే కాంగ్రెస్ వారు లేచి బిజెపికి కాదు టిఆర్ఎస్ మాట్లాడాలని చెప్పడం జరిగింది. బిజెపి ఈజ్ ద మౌత్ పీస్ ఆఫ్ టిడిపి అని వారు అన్నప్పుడు నేను వారితో అనడం జరిగింది Is Congress the mouth -piece of TRS అని అడిగాను. అందులో తప్పేముంది? కన్వెన్షన్ ప్రకారం పోవాలి. రెండు విధాలుగా ఎలా మాట్లాడతారు? ఇంతకు ముందు చంద్రశేఖర రావు గారు మాట్లాడినప్పుడు కాంగ్రెస్ వారు మాకు రావాలి అన్నారు. వారు మాట్లాడిన తరువాత మా టర్న్ వచ్చినప్పుడు టిఆర్ఎస్‌కి ఇవ్వమనడం ఏమిటి? They want to divert the attention of the House. They are not interested in the discussion.

CHAIRMAN: Please resume your seats.

శ్రీ డి. శ్రీనివాస్:- నేను ఒక్కటే కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- నాకూ అవకాశం ఇవ్వండి. నేను ఇదే ఇష్యూ మీద మాట్లాడతాను.

శ్రీ డి. శ్రీనివాస్:- సర్, మేము ఏమి మాట్లాడుతున్నామంటే వారికి అవకాశం ఇవ్వవద్దు అన్నది మా ఉద్దేశ్యం కాదు. కన్వెన్షన్స్ విషయం మాట్లాడుతున్నాము. కన్వెన్షన్స్ ప్రకారం పోవాలి. కాదనడం లేదు. Here, it is a special issue. పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌లో చూస్తున్నాము.When there is a specific issue conventions canbe followed.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- పార్లమెంటరీ ప్రాక్టీసెస్ గురించి వీరికేమి తెలుసు? ఈ రూల్సు ఏమి తెలుసు?

SRI D. SRINIVAS: I take strong objection to it. ఈ సంబంధించిన ఇష్యూ ఎటువంటి ఇష్యూ అండి? పార్లమెంటులో కూడా ప్రభుత్వ వ్యతిరేకమైన ఇష్యూ వచ్చినప్పుడు ప్రభుత్వం జీఓ ఇంప్లిమెంట్ చేయకపోతే ముందు మెయిన్ అపోజిషన్ పార్టీలకు అవకాశం ఇచ్చిన తరువాత ఎలైస్‌కు ఇస్తారు. Here is a case. These people are allies of the ruling party. Those conventions are there. Therefore, in view of that we request that TRS should be given opportunity first.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- పార్లమెంటరీ ప్రాక్టీసెస్ గురించి వీరికేమి తెలుసు? ఈ రూల్సు ఏమి తెలుసు?

SRI D. SRINIVAS: I take strong objection to it. ఈ సంబంధించిన ఇష్యూ ఎటువంటి ఇష్యూ అండి? పార్లమెంటులో కూడా ప్రభుత్వ వ్యతిరేకమైన ఇష్యూ వచ్చినప్పుడు ప్రభుత్వం జీఓ ఇంప్లిమెంట్ చేయకపోతే ముందు మెయిన్ అపోజిషన్ పార్టీలకు అవకాశం ఇచ్చిన తరువాత ఎలైస్‌కు ఇస్తారు. Here is a case. These people are allies of the ruling party. Those conventions are there. Therefore, in view of that we request that TRS should be given opportunity first.

SRI D. SRINIVAS: I take strong objection to it. ఈ సంబంధించిన ఇష్యూ ఎటువంటి ఇష్యూ అండి? పార్లమెంటులో కూడా ప్రభుత్వ వ్యతిరేకమైన ఇష్యూ వచ్చినప్పుడు ప్రభుత్వం జీఓ ఇంప్లిమెంట్ చేయకపోతే ముందు మెయిన్ అపోజిషన్ పార్టీలకు అవకాశం ఇచ్చిన తరువాత ఎలైస్‌కు ఇస్తారు. Here is a case. These people are allies of the ruling party. Those conventions are there. Therefore, in view of that we request that TRS should be given opportunity first.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, ఈ హౌస్ స్టార్ట్ అయినప్పటి నుంచి కాంగ్రెస్ వారికి సమయం ఎట్లా వృధా చేయాలి, నార్మ్స్ ఎట్లా వయొలేట్ చేయాలి, సమయం ఎలా వృధా చేయాలి అన్నదే వీరికి ఉన్న ఆలోచన కాని ఇంకొకటి కాదు. ఈ శ్రీనివాస్, ఈ కాంగ్రెస్ వారా మాకు రూల్స్ చెప్పేది? మాకా కన్వెన్షన్స్ గురించి చెప్పేది. Are we allies of TDP? ఎలైస్ అంటే అర్థం తెలుసా వారికి? అర్థం తెలిసే మాట్లాడుతున్నాడా, ఆ పెద్ద మనిషి? ఏమి మాట్లాడుతున్నారు ఆయన? ఈ హౌస్‌లో ఇష్యూ వచ్చింది. డిస్కస్ చేయాలన్నప్పుడు రూల్ అని చెప్పి వారు ముందు తీసుకున్నారు. వారికి ఆ సోయి ఉండదా? వారికి ఆలోచన ఉండదా? ఆయనా మాకు చెప్పేది? ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారా?

(అంతరాయం)

కనీసం కాంగ్రెస్ వారికి రూల్స్ పాటించే అలవాటు లేదు.

(అంతరాయం)

SRI D. SRINIVAS: Let him address the Members properly.

SRI JALEEL KHAN:- Point of Order ..........

(Interruptions)

CHAIRMAN: Minister for Legislative Affairs. No point of order. I will give opportunity.

శ్రీ జలీల్‌ఖాన్:- కాంగ్రెస్ వారికి ఏమి తెలుసు అంటున్నారు సర్. బిజెపికి తెలుసా? చెప్పండి.

(అంతరాయం)

శ్రీ పి. గోవర్థన్ రెడ్డి:- అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్.

చైర్మన్:- గోవర్థన్ రెడ్డి గారు కూర్చోండి. నోపాయింటాఫ్ ఆర్డర్.

శ్రీ వై. రామకృష్ణుడు:- సర్. యాక్చ్యువల్‌గా 74 నోటీసు ప్రకారం ప్రకాశ్‌రెడ్డి గారు మాట్లాడాలి. ఇష్యూ ఇంపార్టెంట్ కాబట్టి ఆ ఛాన్స్ కూడా మేము కోల్పోయాము. ఆ డిస్క్రిషన్ స్పీకర్ గారికి వదిలివేశాము. స్పీకర్ గారికి వదిలినప్పుడు మీరు మేజర్ పొలిటికల్ పార్టీస్‌ను పిలిచారు. ఆ సందర్భంగా రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ ఇది 74 ప్రకారం అయితే నేమ్స్ ప్రకారం వస్తుంది. దీనిని షార్ట్ డిస్కషన్ క్రింద తీసుకు వస్తున్నాము కాబట్టి మనం ఒరిజినల్ ప్రొసీజర్ ప్రకారం రావాలనే ఉద్దేశ్యంతో వారు మాట్లాడడం జరిగింది. ఇప్పుడు మళ్లీ శ్రీనివాస్ గారు లేచి అది కాదు ఇట్లా మాట్లాడాలి అంటే ఈవెన్ కాంగ్రెస్ పార్టీలోనే ఈ మెథడాలజీ రెండు విధాలుగా ఉన్నాయా? రాజశేఖర రెడ్డి గారు ఒకటి చెబుతారు. శ్రీనివాస్ గారు ఇంకొకటి చెబుతారు. ఏదో ఒక సిస్టం అడాప్ట్ చేయాలి. ఆ స్టిర అడాప్ట్ చేస్తున్నప్పుడు శ్రీనివాస్ గారు మధ్యలో లేచి రాజశేఖర రెడ్డి గారు కరక్టు కాదు, ఇట్లా చేస్తే బాగుంటుంది అని చెప్పడం మంచిదా? మీరే ఆలోచించండి.

SRI D. SRINIVAS: He has taken my name. He is casting aspersions. నా పేరు తీసుకున్నారు. నాకు అవకాశం ఇవ్వండి.

CHAIRMAN: Please co-operate with the Chair. Do not provoke each other. Please resume your seat. Why do you argue unnecessarily?

SRI K. CHANDRASEKHARA RAO: మొత్తం యావత్ సభ సాక్షిగా నాకు చెప్పారు. కాంగ్రెస్ వారు మాట్లాడిన తరువాత నాకు ఇస్తాము అన్నారు. అందరూ విన్నారు. మీరు చెప్పారు. Whether the Chair sticks to its decision or not?

CHAIRMAN: Please resume your seat.

CHAIRMAN: First under Rule 74 it is admitted and thereafter it is converted into Short Discussion. First of all, the major opposition party is called to speak. Next I will give opportunity to the second largest opposition party. Please resume your seats. Venkata Reddy garu, please resume your seat.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ముందు సిగ్నిటరీస్ ప్రకారం ఇస్తాము అన్నారు. దాని తరువాత కొంత ఆందోళన ఇవన్నీ హౌస్‌లో వచ్చిన తరువాత మెయిన్ అపోజిషన్ లీడర్ మాట్లాడినప్పుడు తమరు ఒక నిర్ణయానికి వచ్చారు. మాకు ఏది చెప్పారో దాని ప్రకారం చేయండి. మీరు తీసుకున్న నిర్ణయాన్ని మీరు ఫాలో కండి.

చైర్మన్:- ఇది రూలు 74 క్రింద ఉంది. ఆ పద్ధతి వదిలేశాము. షార్ట్ డిస్కషన్ క్రింద తీసుకున్నాము. ఫస్ట్ అపోజిషన్ పార్టీ కాంగ్రెస్ వారికి ఇచ్చాము. తరువాత అపోజిషన్ పార్టీ బిజెపి. ఇంద్రసేనా రెడ్డి గారిని పిలిచాను. వారు మాట్లాడతారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- రాత్రికి రాత్రి ఈ సెషన్ కాగానే మీటింగులు పెట్టుకున్నారు. ఆ సోయి మీకు ఉండాలి. అది ఉంటే ఇట్లా మాట్లాడరు.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు:- అధ్యక్షా, నేను మొట్టమొదట కూడా చెప్పాను. అన్ని పార్టీల వారు కూడా ఎంత చర్చిస్తే అంత మంచిది. చర్చలోకి రావద్దని నేను అనడం లేదు. I am here to co-operate with the Chair. ఈ ఇస్యూ మీద చర్చ జరగాలని కోరుకుంటున్నాను. తమరు చెప్పారు. రాజశేఖర రెడ్డి గారు మాట్లాడిన తరువాత ఇస్తామన్నారు. స్పీకర్ గారు చెప్పారు. మీరు వెరిఫై చేయండి. మీరు అన్నారు. కాంగ్రెస్ తరువాత నాకు అవకాశం ఇస్తాము అన్నారు. ఆ చైర్ నుంచి చెప్పారు. చెప్పిన తయివాత కూడా ఇట్లా చేస్తే ఎలా?

ఉ. 11.30

ఎంటయిర్ సభవారు చూశారు, విన్నారు. ఇది అన్యాయం .

చైర్మన్: చంద్రశేఖరరావుగారూ, వినండి. రూల్ 74 క్రింద నేను ప్రకాష్‌రెడ్డిని పిలిచాను. మీరు కూడా సిగ్నెటరీ కనుక పిలిచాను. I called your name. They objected to it. Kindly cooperate with the Chair. I will have to give a chance to B.J.P. now. No more discussion. Please take your seats.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి.

చైర్మన్: ప్లీజ్ టేక్ యువర్ సీట్. ఇంద్రసేనారెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ డి. శ్రీనివాస్: ఒక్క నిముషం అవకాశం యివ్వండి.

CHAIRMAN: Let us not prolong the issue. Please take your seats.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, నేను ఒకటే చెబుతున్నాను. నేను అభ్యంతరం చెప్పడం లేదు. రూల్ 74 కాదు, షార్ట్ డిస్కషన్ అన్నమాట అన్నాము. ఈ యిస్యూపైన పరిస్థితిని బట్టి మనం కొన్ని మార్పులు చేసుకోవలసి వచ్చింది. దానికి కారణం చెబుతున్నాను. మనకు సెషన్ మండేతో ముగుస్తుంది. ఇస్యూస్ చాలా మిగులుతాయనే దాన్నిబట్టి ఒక అండర్‌స్టాండింగ్‌తో పోతున్నాము. ఇక్కడ రెండు అంశాలు వున్నాయి. 74 పాటించనప్పుడు షార్ట్ డిస్కషన్ పాటించాలని నేనన్న మాట వాస్తవం . మాకు ప్రాధాన్యత యివ్వాలని, మేము యిస్యూ రెయిజ్ చేశామని అన్నాము. ఆ సందర్భంగా చంద్రశేఖరరావు గారిని కాంగ్రెస్ వారి తరువాత మాట్లాడండని అన్నారు. ఆ తరువాత మీ డిస్కషన్‌కి వదలుతాము. We are trying to bring to your notice. ఒక విషయం మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఇది మొదటిసారి కాదు. ఇంద్రసేనారెడ్డిగారు ఏకవచనంతో మాట్లాడుతున్నారు. వారి భాష హౌస్‌లో మర్యాదగా వుండడంలేదు. He has every right to express his opinions or his views. వారు మరీ మర్యాద లేకుండా మాట్లాడడం మంచిది కాదు. Kindly make a note of it and kindly warn him.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్ (డోర్నకల్) : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

CHAIRMAN: There is no point of order. In the guise of point of order you cannot raise each and every thing.

శ్రీ కె. చంద్రశేఖరరావు: తమరు దయచేసి చెప్పండి. ఈ అంశం మీద రూల్ 74 క్రింద చర్చ జరుపుతారా, లేక షార్ట్ డిస్కషన్ క్రిందనా?

CHAIRMAN: It is under Short Discussion.

SRI K.CHANDRASEKHARA RAO: O.K. then.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఏ ప్రాంతం అయినా సరే డెవలప్ కావాలన్నప్పుడు ఎడ్యుకేషన్, ఎంప్లాయ్‌మెంట్, డెవలప్‌మెంట్ ఈ మూడు విభాగాలు అవసరం . డెవలప్‌మెంట్ క్రింద ప్రాజెక్టులు మొదలైనవి వస్తాయి. అదేరకంగా సెంటిమెంట్స్ విషయానికి వచ్చినప్పుడు , డెవలప్ కాని ప్రాంతాల ప్రజలను ఎడ్యుకేట్ చేయవలసిన అవసరం వున్నది. మన దగ్గర ఆంధ్రరాష్ట్రం ఫార్మ్ కాకముందు, నిజాం కాలంలో కూడా ఎంప్లాయ్‌మెంట్‌కు సంబంధించిన యిస్యూస్‌లో , బయటివారు వచ్చి యిక్కడ ఎంప్లాయ్‌మెంట్ పొందుతున్నందువల్ల స్థానికులకు లభ్యంకావడంలేదనే ఆందోళన స్థానికులలో వుండేది. స్థానికులకు చదువుకోవడానికి కాలేజెస్‌లో సీట్లు లేవు, ఎంప్లాయ్‌మెంట్ లేదు అన్నప్పుడు, నిజాం కాలంలోనే స్థానికంగా వున్నవారికి ''ముల్కీ'' అనేది తెచ్చి స్థానికులకు ప్రొఫెషనల్ కాలేజెస్‌లో సీట్స్, ఉద్యోగాల్లో రిజర్వేషన్స్ అనేవి కల్పించడం జరిగింది. ఆంధ్ర, తెలంగాణా ఫార్మ్ అయిన తరువాత కూడా అదే కంటిన్యూ అవుతూ వచ్చింది. కానీ యింప్లిమెంటేషన్ విషయానికి వచ్చినప్పుడు , ఎడ్యుకేషన్‌లో, ఎంప్లాయ్‌మెంట్‌లో సరిగా జరగడం లేదనే వుద్దేశంతో 1969లో యాజిటేషన్ వచ్చింది. ఆ యాజిటేషన్ వచ్చినప్పుడు, ముల్కీ రూల్స్ యింప్లిమెంట్ చేయాలని, తెలంగాణాను సేఫ్‌గార్డ్ చేయాలనే వుద్దేశంతో ఒక ఒప్పందానికి రావడం జరిగింది. దీన్ని బేస్‌గా చేసుకొని ఆంధ్ర ఏరియాలో కూడా యాజిటేషన్ రావడం, తరువాత కామన్‌గా సిక్స్ పాయింట్ ఫార్ములా

తెచ్చి ఎక్కడికక్కడ జోన్స్ తెచ్చి, ఆయా జోన్స్‌లో వుండే ఎడ్యుకేషన్‌కి సంబంధించిన సీట్స్, ఎంప్లాయ్‌మెంట్ విషయంలో కానీ, కొత్తగా క్రియేట్ అయ్యే ఎంప్లాయ్‌మెంట్ విషయంలో కానీ, ట్రాన్స్‌ఫర్స్ విషయంలో కానీ , వీటన్నింటినీ ఖచ్చితంగా అమలుచేయడం కోసం సిక్స్ పాయింట్ ఫార్ములా తీసుకురావడం జరిగింది. ఈ సిక్స్ పాయింట్ ఫార్ములా యింప్లిమెంటేషన్ విషయంలో , కొన్ని లూప్‌హోల్స్ వున్నందున సరిగా యింప్లిమెంట్ కాలేదు. కావాలని వయొలేట్ చేయడం, కోర్టులకు వెళ్లి స్టేలు తెచ్చుకోమని చెప్పడం, మరో రకంగా చేయమని చెప్పడం జరుగుతోంది. సిక్స్ పాయింట్ ఫార్ములా మిస్‌యూజ్ అవుతోంది. బయటివారు స్థానికంగా ఎంప్లాయ్‌మెంట్ తీసుకుంటున్నారు. కొందరు ట్రాన్స్‌ఫర్స్ కారణంగా యిక్కడికి వస్తున్నారు. డెప్యుటేషన్ మీద యిక్కడికి వచ్చి, పర్మనెంట్ అవుతున్నారు. స్పౌస్ పేరుతో అక్కడి నుండి యిక్కడికి వచ్చిజాయిన్ అవుతున్నారు. ఇక్కడున్న ఎగ్జిస్టింగ్ పోస్ట్స్‌లో బయటి వారు వచ్చి చేరుతున్నందున యిక్కడ జాబ్ అవకాశాలు తగ్గుతున్నాయి. దీన్ని వెంటనే రెక్టిఫై చేయాలి. ప్రమోషన్స్ విషయంలో కూడా అదే రకంగా జరుగుతున్నందున రెక్టిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. యన్‌జీవోలు కొందరు ఈ విషయానికి సంబంధించి అప్పటి ప్రభుత్వానికి రిప్రజెంట్ చేయడం జరిగింది. ఇతర జోన్స్ నుండి యిక్కడికి వచ్చిన వారిని రిపాట్రియేట్ చేసి తిరిగి వారి ప్రాంతానికి పంపాలి. జోన్స్‌లో వున్న డిఫరెన్సెస్ తీసివేయాలనే వుద్దేశంతో, అప్పుడున్న ప్రభుత్వం 610 జీవో తీసుకురావడం జరిగింది. సిక్స్ పాయింట్ ఫార్ములాను యింప్లిమెంట్ చేయడం కొరకు 610 జీవో తీసుకువస్తే , దాన్ని కూడా యింప్లిమెంట్ చేయకుండా, తిరిగి అదే అంశాన్ని చర్చించే పరిస్థితికి వచ్చామంటే పరిస్థితి ఏరకంగా వుందో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. 610 జీవో సరిగా యింప్లిమెంట్ చేసిందీ, లేనిదీ చూడడం కోసం ఈమధ్య ఒక కమిటీ వేశారు. అదే గిర్‌గ్లానీ కమిటీ. ఈ కమిటీ మూడు నెలల్లో రిపోర్టు యివ్వవలసి వున్నది. ఆ రకంగా చెప్పిన ఆరు నెలల తరువాత కూడా రిపోర్టు రాలేదు. ఈ కమిటీ వారు 39 డిపార్ట్‌మెంట్స్‌కు వివరాలు పంపవలసిందిగా వ్రాయడం జరిగింది. ఎంప్లాయిస్ ఏ ప్రాంతానికి సంబంధించిన వారు, లోకల్ అవునా, కాదా అనేది తెలుసుకొనగోరినప్పుడు, జిల్లా కలెక్టర్స్ సరిగా జవాబు పంపలేదు. కొందరు డిపార్ట్‌మెంటల్ హెడ్స్ సరిగా జవాబు పంపలేదు. మనం వేసిన కమిషన్‌కే వారు సరిగా జవాబు పంపలేదంటే , వారు కావాలనే సమాధానం పంపలేదనేది స్పష్టం అవుతోంది. పంపిన సమాధానాలు కూడా సక్రమంగా పంపించారా లేదా అనే విషయం గురించి కూడా ఆలోచించవలసిన అవసరం వుందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఉ. 11. 4 0

మొన్ననే గిర్‌గ్లానీ కమీషన్ ప్రిలిమినరీ రిపోర్టు ఇచ్చింది. ఆల్ పార్టీస్ మీటింగ్‌కు మమ్మల్ని పిలిస్తే, ఆ మీటింగ్‌లోనే మేము చెప్పాం ఇది కేవలం ప్రిలిమినరీ రిపోర్టు, ఇందులో ఇచ్చిన రికమెండేషన్స్ వల్ల బయటకు తప్పుడు సంకేతాలు పోతాయి అని చెప్పాం . కొంత మంది కలెక్టర్లు, కొంత మంది హెడ్సాఫ్ డిపార్టుమెంట్స్ వాళ్లు కమీషన్ అడిగిన వివరాలు పంపలేదని చెప్పారు. ఎక్కడయితే 610 జి.ఓ. వయలేట్ కాబడి, పూర్తిగా ఎక్కడయితే లోకల్ వాళ్లకు వ్యతిరేకంగా ఉందో అటువంటి ఇన్‌ఫర్మేషన్ ఇందులో చేర్చలేదని బయటకు పోయింది. కాబట్టి, వెంటనే దీనిని ఇంప్లిమెంట్ చేయాలంటే సరైన వాస్తవాలు బయటకు తీసుకుని రావాలంటే, ప్రతి ఎంప్లాయి యొక్క డిటేల్స్ ను తెప్పించుకోవాలని మేము ఆనాడే ఆల్ పార్టీస్ మీటింగ్‌లో చెప్పాం . ఆ రోజే ముఖ్యమంత్రిగారు కూడ స్పందించి, జనవరి నెలలో ఉద్యోగస్తులు సాలరీస్ తీసుకొనే ముందు ప్రతి ఒక ఎంప్లాయి తన యొక్క నేటివిటీ మొదలైన వివరాలు తెలుపుతూ ఒక ప్రొఫార్మా ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. వారికి ఫర్దర్‌గా మేము మరో సజేషన్ కూడ ఇచ్చాం . కేవలం ఎక్కడ పుట్టారు, ఎక్కడ ఉన్నదీ అని కాకుండా, 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఎక్కడెక్కడ చదివారు మొదలైన వివరాలు కూడ ఖచ్చితంగా తీసుకొని, అవి పంపకపోయినట్లయితే **'యు విల్ బి పనిష్‌బుల్ '** అని చెప్పి ఆదేశాలివ్వాలని చెపితే వారు పాజిటివ్‌గా స్పందించారు. కాబట్టి ఇప్పటికైనా సరే ఆ వివరాలు తెప్పించుకొంటేనే గాని వాస్తవాలు బయటకు రావని ఈ సందర్భంగా మనవి చేసుకొంటున్నాను.

అదే సందర్భంలో అధ్యక్షా, ఈ వివరాలన్నింటిని కూడ మండల స్థాయిలో అయితే మండల కేంద్రాల్లోనూ, జిల్లా స్థాయిలో అయితే జిల్లా హెడ్ క్వార్టర్స్‌ల్లోనూ ప్రాపర్‌గా పబ్లిష్ చేసినట్లయితే, ఏ ఉద్యోగి అయినా తప్పుడు ఇన్‌ఫర్మేషన్ ఇచ్చినట్లుగా ఎవరైనా రిపోర్టు చేస్తే, దాని మీద యాక్షన్ తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. లేనట్లయితే, ఆ ఉద్యోగి వ్రాసిందే వేదం అన్నట్లుగా భావించి, ఆ సమాచారాన్ని తిరిగి రిపోర్టులో వ్రాసి, రిపోర్టు కరెక్టుగానే ఉంది, తెలంగాణ వాసులకు ఏమి అన్యాయం జరగలేదనే తప్పుడు సంకేతాలు బయటకు పోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఉద్యోగులు ఇచ్చిన సమాచారాన్ని బహిర్గతపరచి, పబ్లిసిటీ ఇవ్వవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దీనిని ఒక్క తెలంగాణ ప్రాంతంలోనే చేయమని చెప్పడం లేదు. ఎందుకంటే వీక్‌గా ఉన్న ప్రాంతాలకు స్ట్రాంగ్‌గా ఉన్న ఏరియా వాళ్లు వచ్చి ఆక్యుపై చేసుకున్న ప్రాంతాల్లో రాయలసీమ ఉంది, అటు విశాఖపట్టణం ఉంది, అంతటా ఉంది. కాబట్టిఈ గ్యాప్స్ పోవాలంటే వివరాలన్నీ మనం తెప్పించుకుని, వాటిని ప్రజలకు తెలిసేటట్లుగా పబ్లిసిటీ ఇవ్వవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మనం గవర్నమెంట్ ఎంప్లాయిమెంట్ అనే చాల చిన్న విషయం గురించి చర్చిస్తున్నాం . మరో వైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్‌ల్లో ని ఎంప్లాయిమెంట్ గురించి కూడ మనం ఆలోచించాలి. అదే రకంగా, మిగతా లోకల్ బాడీస్ , ఏయిడెడ్ కాలేజీలు ఏవయితే ఉన్నాయో, వాటిని కూడ సిక్స్ పాయింట్ ఫార్ములా, 610 జి.ఓ. పరిధిలోకి తీసుకొని రావాలి. ఎందుకంటే ప్రిలిమినరీ రిపోర్టులో ఈ రంగాలకు సంబంధించిన ఎంప్లాయిమెంట్ వివరాలు లేవు. కాబట్టి వాటిని కూడ కలెక్టు చేసి కమీషన్ రిపోర్టులో పొందుపరచాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే రకంగా అధ్యక్షా, డిపార్టుమెంట్‌లో చిన్న చిన్న పోస్టులు ఒక వైపు అయితే, మరో వైపు ముఖ్యమైన హెడ్సాఫ్ డిపార్టుమెంట్స్, ఏరియాల్లో కూడ డిఫరన్‌షియేషన్ ఉంది. హెడ్ ఆఫ్ డిపార్టుమెంట్ గా ఎవరయినా ఉండవచ్చు . కాని ప్రజలకు కనిపించడంకోసం ఈ రకమైన వ్యత్యాసం లేకుండా చేశామని ప్రజల్లో ఇంప్రెషన్ కలగడానికి, మనం అందరినీ దృష్టిలోపెట్టుకుని, ఆ హెడ్సాఫ్ డిపార్టుమెంట్స్ యొక్క వివరాలను కూడ పబ్లిష్ చేసి, ప్రజలకు తెలియచేసే విధంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టులు కొన్ని జడ్జిమెంట్స్ ఇచ్చాయి. అయితే వాటిని ఇంప్లిమెంట్ చేయడం లేదు అనేది బయట ఉన్న సమాచారం . కాబట్టి ఈ రకంగా ఎన్ని జడ్జిమెంట్స్ వచ్చాయి, ఎన్నిటిని ఇంప్లిమెంట్ చేశారు, ఎన్నిటిని చేయలేదు, ఇంప్లిమెంట్ చేసినట్లయితే, ఎన్ని చేశారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఆ డిపార్టుమెంట్ లో ఉండే ఆఫీసర్ గాని సబంధింత ఉద్యోగి గాని ఆయనకు ఇష్టం ఉన్నట్లయితే ఇంప్లిమెంట్ చేస్తున్నారు లేకపోతే చేయడం లేదు అనే అభిప్రాయం ఉంది కాబట్టి, దానిని తొలగించవలసిన అవసరం ఉంది.

అదే విధంగా ఉద్యోగస్తుల పే స్కేల్స్‌ను ఆధారంగా చేసుకొని అట్టి ఉద్యోగాలు లోకలా , నాన్ లోకలా అని సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద గ్రేడింగ్ చేస్తున్నారు. క్యాడర్ ఆధారంగా గ్రేడింగ్ చేయాలి కాని పే స్కేల్స్‌ను బట్టి చేయవద్దని కోరుతున్నాను. ఎందుకంటే ఎప్పుడో 1972 లో ఉన్న పే స్కేల్స్ కి ఇప్పటి పే స్కేల్స్‌కు చాల వ్యత్యాసం ఉంది. కాబట్లి పే స్కేల్స్‌ను బట్టి కాకుండా, క్యాటగిరి, క్యాడర్‌ను బట్టి పోస్టును లోకలైజ్ చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

కొంత మంది బోగస్ సర్టిఫికేట్స్ తెచ్చి తాము లోకల్ అని చెప్పి ఉద్యోగాలు సంపాదిస్తున్నారు. కాబట్టి ఆ విషయంలో కూడ ప్రభుత్వం విచారణ జరిపించి, మార్పు చేయవలసిన అవసరం ఉంది. అలా బోగస్ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు సంపాదించిన వారి మీద చర్యతీసుకోవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఉన్నటువంటి ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌ల్లో రిజిష్టర్ అయిన వాళ్ల పేర్లల్లో సీనియార్టీ వచ్చిన తరువాత, నాకు రేపో మాపో కాల్ లెటర్ వస్తుందనుకొంటున్న సమయంలో ,

నేను ప్రస్తుతం మలక్‌పేటలో ఉండటం లేదు, ఇంకొక దగ్గర ఉంటున్నాను కాబట్టి ఆ కాల్ లెటర్‌ను ఫలానా ఇంద్రసేనారెడ్డి పేరు మీద పంపడి అని లెటర్ ఇచ్చి ఉద్యోగంలో చేరిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కాబట్టి అటువంటి వాటిని ఐడెంటిఫై చేసి , వారి మీద క్రిమినల్ యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది.

తరువాత, కంట్రాక్టు అపాయింట్‌మెంట్స్‌ల్లో కూడ సిక్స్ పాయింట్ ఫార్ములాను అమలు జరపాలని ఈ సందర్భంగా మనవి చస్తున్నాను.

ఉద్యోగాల భర్తీ సమయంలో లోకల్ పోస్టులు, నాన్ లోకల్ పోస్టులను రిజర్వు చేసే సందర్భంగా 80 :20 అని 70 :30 అనే రేషియో పెడుతున్నారు. దీని విషయంలో కొంత మంది ఆఫీసర్స్ ఎట్లా ఉన్నారంటే, ఎవరికి కన్వినియంట్‌గా వారు ఈ రేషియోను అన్వయించుకుంటున్నారు. లోకల్ అభ్యర్థికి ఎలిజిబిలిటీ ఉన్నప్పటికీ, కాంపిటేటివ్ పరీక్షలో ముందు ఉన్నా సరే ఆ ఉద్యోగం మీకు కాదు నాన్ లోకల్‌కు రిజర్వు చేయబడింది అని చెప్పి భర్తీ చేస్తున్నారు. ఈ క్లాజ్‌ను ఎవరికి ఇష్టం వచ్చినట్లుగా వారు ఇంప్లిమెంట్ చేస్తున్నారు. వారి మీద వెంటనే చర్య తీసుకొని, ఈ క్లాజ్‌ను ప్రాపర్‌గా ఇంప్లిమెంట్ చేయాలి. అది ప్రజలకు తెలిసేటట్లుగా పబ్లిసిటీ ఇవ్వాలి.

అదే విధంగా ఏపిపిఎస్‌సి వంటి ముఖ్యమైన కమీషన్లల్లో కూడ సిక్స్ పాయింట్ ఫార్ములాను అమలు చేసి, రీజనల్ ఫీలింగ్స్ లేకుడా చూడాలి.

వన్ మాన్ కమీషన్ ఇచ్చిన రిపోర్టులో జ్యుడీషియల్ డిపార్టుమెంట్స్‌ల్లో సిక్స్ పాయింట్ ఫార్ములా సరిగ్గా ఇంప్లిమెంట్ చేయలేదని చెప్పారు కాబట్టి, ముందుగా దానిని సరి చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

అన్నిటి కంటే ముఖ్యంగా కాశీపాండ్యన్‌గారు ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న సమయంలో ట్రాన్స్‌ఫర్స్ విషయంలో 1993 లో ఒక జి.ఓ. ఇచ్చారు. దాంట్లో ఏముదంటే, "Such transfers from one private college to the other could be effected without any reference to the Six Point Formula" అని చెప్పి వారు వ్రాశారు. అంటే సిక్స్ పాయింట్ ఫార్ములతో సంబంధం లేకుండా, దానిని ప్రక్కకు పెట్టి మీ పాటికి మీరు చేయండని చెప్పారు. అదే సమయంలో ఇంకొక జి.ఓ. తీశారు. అసలు సిక్స్ పాయింట్ ఫార్ములా అవుట్ డేటెడ్ అయిపోయింది కాబట్టి దానిని ఇంప్లిమెంట్ చేయనక్కర్లేదు అని ఇంకొక జి.ఓ. తీసి, ఆ జి.ఓ. సిక్స్ పాయింట్ ఫార్ములాకు సంబంధించినది కాబట్టి, ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు సంబంధించిది కాబట్టి, ప్రెసిడెంట్ కన్‌కరెన్స్ కొరకు పంపిన విషయం వాస్తవమా కాదా ప్రభుతం తెలియచేయాలి.

ఉ.11.50

కాబట్టి ఆ రకంగా జీఓలు ఇంప్లిమెంటు చేయని వాళ్లను సస్పెండు చేసి, దానికి ఎఫెక్టు అయినవారిని రీపాట్రియేట్ చేయాలని మనవి చేస్తున్నాను.

ఇంకా కొన్ని జీఓలు స్పష్టంగా ఉన్నాయి. తూర్పుగోదావరిజిల్లా, గుంటూరు జిల్లాల నుంచి వరంగల్, హైదరాబాదు లకు ట్రాన్స్‌ఫర్ చేసి, డెప్యుటేషనుపై పంపించి, తర్వాత వారిని పెరమనెంటు చేశారు. ఇది సిక్స్ పాయింట్ ఫార్ములాకు వ్యతిరేకం కాదా? ఈ విధంగా చేయడం 610 జీఓకు వ్యతిరేకం కాదా? ఈ జీఓ అమలులోకి వచ్చాక ఇవి ఎందుకు అమలు జరుగుతున్నాయి? ఇక్కడ ఉండేవాళ్లకు జాబ్ ఆపర్చ్యూనిటీస్ పోయేలా ప్రభుత్వం ఎందుకు చేస్తోంది?

ఎయిడెడ్ పోస్టుల విషయంలో డెప్యుటేషను గురించి పర్టిక్యులర్‌గా ఒక లెటర్ రాస్తే, మేము తీసుకోమని అంటే, ఆ కాలేజీలకు ఇస్తున్న రికగ్నిషను కాన్సిల్ చేస్తామని బెదిరించిన సందర్భాలున్నాయి. ఎమ్మెల్యేలు ఒక బ్యాచ్‌గా పోయి రిప్రజెంట్ చేస్తే, వాళ్ల ఖాతరు చేయకుండా పక్కన పెట్టిన సందర్భాలున్నాయి. ఈ విధంగా ఎగ్జాంపుల్‌గా 3 జీఓలున్నాయి. ముఖ్యమంత్రి గారికి పంపిస్తున్నాను. వీటిని రెక్టిఫై చేయాలి. 610 జీఓ అమలు చేసి , వారిని రీపాట్రియేట్ చేయాలని మనవి చేస్తున్నాను.

ఇంతకు ముందు స్పెసిఫిక్‌గా చెప్పాను. సెంట్రల్ గవర్నమెంటు, స్టేట్ గవర్నమెంటు అండర్‌టేకింగ్స్ ఉన్నాయి. మేజర్‌గా సింగరేణి కాలరీస్, గవర్నమెంటు కార్పొరేషన్సు, ఎపి ఎలక్ట్రిసిటీ బోర్డు, ఎపిఆర్‌టిసి వీటిని కౌంట్‌లోకి తీసుకోవాలి. అక్కడున్నవాళ్లలో ఎవరు లోకల్సు, ఎవరు నాన్‌లోకల్సు చూసి, కనీసం ఇకముందు రాబోయే పోస్టుల ఫిగర్సు తీసుకుని పబ్లిసిటీ ఇవ్వాలని మనవి చేస్తూ మరొకసారి ప్రభుత్వానికి రిక్వెస్టు చేసేది, 610 జీఓ అమలు పైన వేసిన కమిటీలో ఆఫీసర్సు సహకరించలేదని, రిపోర్టు పంపించలేదని ఉన్నందున వారి మీద యాక్షను తీసుకోవాలి. దానికి సంబంధించి ఇండివిడ్యువల్ డాటా కలెక్టు చేసి, రిపోర్టు త్వరలో హౌసు ముందుకు తీసుకువచ్చి, మమ్మల్ని కూడా కాన్ఫిడెన్సులోకి తీసుకుని ఇంప్లిమెంటు చేయాలని కోరుతున్నాను. దీనిలో ప్రిలిమినరీ యాక్షను టేకెన్ రిపోర్టు లేదు. తర్వాత వచ్చినపుడు యాక్షను టేకెన్‌రిపోర్టు కూడా సబ్మిట్ చేయాలని, అలాగే ఎడ్యుకేషనల్, ఎంప్లాయిమెంట్, డెవలప్‌మెంట్ విషయాలలో ఈ రీజినల్ ఇంబేలెన్సెస్ రాకుండా అన్నీ సక్రమంగా చేస్తూ, ప్రజలకు నమ్మకం కలిగేలా, డబ్బు కలెక్టు చేయడం, ఖర్చు చేయడం చేసి, వ్యత్యాసాలు లేకుండా చూడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖరరావు :- అధ్యక్షా, తెలంగాణా ప్రాంతాన్ని పూర్వ ఆంధ్ర రాష్ట్రంలో కలిపి, సంయుక్త ఆంధ్రరాష్ట్రంగా ఏర్పాటు చేయడమే తెలంగాణా ప్రాంతానికి మరణ శాసనంగా పరిణమించింది. అనేక రంగాలలో తెలంగాణా నిరాఘాటంగా అన్యాయాలతో, విద్య, ఉపాధి రంగాలలో నష్టానికి గురయ్యింది. ఇక్కడ జరిగిన చర్చల సరళి గురించి బాధపడుతున్నాను. జీఓ 610 కేవలం 1974 నుంచి1985 మించి అమలు జరగని దాని గురించి మాత్రమే. కమిషను వేయడం, రిపోర్టు సబ్మిట్ చేయడం, దాని మీద చర్చలు జరగడం, తర్వాత ప్రభుత్వం చేతులు దులుపుకోవడం -- ఇది పునరావృతమవుతున్న చరిత్ర. 1969లో తెలంగాణాలో ఉద్యోగాల విషయంలో బ్రహ్మానందరెడ్డి గారు ఒక జీఓ విడుదల చేశారు. నెం. 36, తేది.21-1-1969. 25 వేల మంది నాన్‌లోకల్సు ఇక్కడున్నారని, వారిని వారి స్వస్థలాలకు పంపించాలని జీఓ తెలియజేస్తోంది. ఈ జీఓలు కొత్త కథలు, స్వరాలు. పరిస్థితి ఏ విధంగా వుందో గిర్‌గ్లాని కమిషను ప్రాధమిక నివేదికలో వుంది. It is a joke of the millennium. తెలంగాణాలో ఏ జిల్లాకు వెళ్లినా, ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినా అసెంబ్లీకి కూతవేటు దూరంలో ఉన్న కార్యాలయాలకు వెళ్లినా పరిస్థితులు అర్థం అవుతాయి. గిర్‌గ్లాని రిపోర్టులోడిక్లైన్ ఉన్నట్లు, సుమారుగా 20 శాతం తక్కువ ఉన్నట్లు, ఎంప్లాయీస్ సెన్సెస్ ఆధారంగా చెప్పడం జరిగింది. The report itself is contradictory ఆయన అంటారు, .. "" The Government census only ascertains the nativity of employees, that is, the place of work. " చాలా స్పష్టంగా ఆయన చెప్పారు. దీనిని నమ్మడానికి వీలు లేదని. గవర్నమెంట్ ఎంప్లాయీస్ సెన్సెస్ ప్రాక్టికల్‌గా తీసుకోకూడదని. " covers employees right from attenders to All India Service Officers, employees in Government Departments, Local bodies, Public Sector Undertakings, Universities, Co-operatives and Aided Institutions etc. The Presendial Order applies only to non-gazetted categories and few gazetted posts in Government Departments and Local Bodies. Local means who studied 4 years upto matriculation in a district or a zone. " ఇది గిర్‌గ్లాని గారు స్పష్టంగా చెప్పారు. చెప్పిన తర్వాత కూడా పత్రికలలో చూశాను. అఖిలపక్ష సమావేశం తర్వాత ముఖ్యమంత్రి గారు, మీరు డిక్లరేషను ఇవ్వకపోతే మేము జీతాలు ఇవ్వం అని అన్నట్లు. ఎవరైనా ఉద్యోగి నాన్‌లోకల్‌గా వచ్చి లోకల్ కానని డిక్లరేషను ఇస్తారా? ఇది సాధ్యమా? ఇది అయ్యే పని కాదు. It is nothing but playing with the unemployed youth of Telangana Region.

ఒక చిన్నమాట. పరిస్థితి ఎట్లా వుందంటే, మనకు న్యాయస్థానం ఉంది. ఈ విభాగం రాష్ట్రంలో గాని, దేశంలో గాని ప్రజలకు రాజ్యాంగ హక్కు లకు అన్యాయం జరిగితే సవరించడానికి ఉన్న వ్యవస్థ. న్యాయస్థానం నీడలో తెలంగాణాకు ఎట్లా అన్యాయం జరిగిందో, పరిస్థితి ఎట్లా వుందో దయచేసి గమనించండి.

ఈరోజు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తులు 34 మంది ఉంటే అందులో తెలంగాణా వారు కేవలం 7గురు. హైకోర్టులో సంయుక్త ఆంధ్రప్రదేశ్ అవతరించేక నేటివరకూ ఒక్కరు కూడా అడ్వకేట్ జనరల్‌గా నియామకం కాలేదు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా భాస్కరరావు అనే వ్యక్తి వుంటే కేవలం 4 మాసాలు వారిని నియమించారు. తెలంగాణాకు చెందిన వారు అడ్వకేట్ జనరల్‌కు నోచుకోలేదు. హైకోర్టులో రిజిస్ట్రార్సు 5 మంది ఉంటే అందులో తెలంగాణాకు చెందిన వారు ఒకరు. జాయింట్ రిజిస్ట్రార్లు ముగ్గురు ఉంటే అందులో తెలంగాణాకు చెందిన వారు సున్నా. డెప్యూటీ రిజిస్ట్రార్లు 5 మంది ఉంటే అందులో తెలంగాణాకు చెందిన వారు ఒకరు. అసిస్టెంట్ రిజిస్ట్రార్సు 22 మంది ఉంటే అందులో తెలంగాణాకు చెందిన వారు ముగ్గురు. 107 మంది ఎస్.ఓ.లు ఉంటే అందులో తెలంగాణాకు చెందిన వారు 18మంది. 100 మంది కోర్టు మార్షల్సు ఉంటే అందులో తెలంగాణాకు చెందిన వారు 26 మంది. డెప్యూటీ సెక్షన్ ఆఫీసర్సు 60 మంది ఉంటే అందులో తెలంగాణాకు చెందిన వారు 10 మంది.

మ . 12 . 00

శ్రీ కె చంద్రశేఖర రావు : అసిస్టెంట్ సెక్షనాఫీసర్స్ 79 మంది హైకోర్టులో ఉంటే తెలంగాణా వారు 8 మంది ఉన్నారు . అసిస్టెంట్ ఎగ్జామినర్స్ 266 మంది హైకోర్టులో పనిచేస్తుంటే, తెలంగాణా ప్రాంతానికి చెందినవారు 25 మంది ఉన్నారు . టైపిస్టులు, కాపీయిస్టులుగా 114 మంది ఉంటే, తెలంగాణా కి చెంది 15 మంది ఉన్నారు . రికార్డు అసిస్టెంట్లు 273 మంది హైకోర్టులో పనిచేస్తుంటే తెలంగాణా వారు కేవలం 18 మంది వున్నారు . తెలంగాణాది ఎప్పుడూ చీపురు బ్రతుకే . చీపురు దగ్గర కూడా పోటీ పడింది . అటెండర్లు 400 మంది హైకోర్టులో పనిచేస్తుంటే తెలంగాణా వారు 100 మంది వున్నారు . ఇది ఈనాటి తెలంగాణా ఫేట్ . జిల్లా జడ్జీలు రాష్ట్రంలో 138 మంది పనిచేస్తుంటే అందులో కేవలం 24 మందే తెలంగాణా వారు ఉన్నారు . 138 మంది సబ్ జడ్జీలు ఉంటే అందులో తెలంగాణా వారు కేవలం 15 మాత్రమే . డిస్ట్రిక్ట్ మునిసిఫ్స్ 428 మంది రాష్ట్రంలో పనిచేస్తుంటే తెలంగాణా వారు అందులో 70 మంది ఉన్నారు . ఇది అధ్యక్షా, తెలంగాణా పరిస్థితి . హైకోర్టు రాష్ట్రపతి ఉత్తర్వుల ననుసరించి 6 సూత్రాల పరిధిలో ఉన్నప్పుడు సెక్రటేరియట్ 6 సూత్రాల పరిధిలోకి రానప్పుడు, వివిధ డైరెక్టరేట్లు, కార్పొరేషన్లు 6 సూత్రాల పరిధిలోకి రానప్పుడు ఇవి తెలంగాణా రాష్ట్ర పరిధిలో లేవా ? కూతవేటు దూరంలో వున్న సెక్రటరియట్‌లో కేవలం 9 శాతం తెలంగాణా ఉద్యోగుల సంఖ్య ఉంది . ఇందులో లిఫ్టుబాయిస్, అటెండరు, కారు డ్రైవర్లు, కాపీయిస్టులు, జెరాక్స్ మిషన్ దగ్గర వుండేవారు , ఇది తెలంగాణా బ్రతుకు . పరిస్థితి ఈ విధంగా ఉంది . వాస్తవాలు ఈ విధంగా ఉన్నాయి . అన్యాయం జరిగిన మాట వాస్తవం . సిక్స్ పాయింట్స్ ఫార్ములాను గత కొన్ని సంవత్సరాలుగా సవరించుకుంటూ వచ్చి చివరకు ఇది వివాదాస్పదంగా మారింది . ముఖమంత్రిగారు, పోయిన టెరంలో ముఖ్యమంత్రి అయిన తరువాత మిత్రులు దేవేందర్ గౌడ్ జడ్‌పి ఛైర్మన్‌గా వున్నప్పుడు రంగారెడ్డి జిల్లా నుండి వారు ప్రతిస్పందించిన వైనం ఇది . రంగారెడ్డి జిల్లాలో ఇంటర్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌ఫర్ కు జివో చేశారు . టీచర్ అక్కడకు వెళితే సిఇవో రెఫ్యూజ్ చేశారు . నేను జాయిన్ చేసుకోను అన్నారు . వారు కోర్టుకు వెళితే రంగారెడ్డి జిల్లా సిఇవో కోర్టులో దాఖలు చేస్తే ఆ ఎఫిడవిట్ ఒరిజినల్ ఇది . ఇందులో ఏమంటారంటే " therefore, other distrit teachers to Rangareddy District, till the percentage was reduced to 20%. It is in the interest of the unemployed youth of Rangareddy District, not losing their opportunities of employment due to the in-flow of people from outside and fill up vacancies without recruitment. However, Government, issued orders for inter-district one way transfers even after the issuance of the said memo. But the Hon'ble Lok Ayuktha found fault with the Government. In doing so, in its judgement on complaint No. 1945 of 93, dated 2-12-93, it had issued directions to the Government not to go against its own directions, in the interest of

unemployed youth of Ranga Reddy District, based on a petition of an organisation." చాలా స్పష్టంగా చెప్పారు అధ్యక్షా. ఫర్దర్‌గా ఆయన ఏమి చెబుతారంటే చాలా స్పెసిఫిక్‌గా జివో ఇస్యూ చేశారు.

Sir, G.O. Ms.No. 2148, Education (Ser-vi) Department, dt. 16-12-1996 specifically instructs not to forward any inter-district transfer proposals of teachers, including mutual transfers, till the non-local percentage - Sir, this is the crux of the issue of Ranga Reddy district till it falls down to 20%, a copy of which is communicated to all the Chief Executive Officers in the State by the Government. In the light of the Government instructions on the subject, inter-district mutual transfers, one way transfer proposals of Mrs. Jyothi and Mrs. Sarojini, received fro the consideration of Ranga Reddy district and onward transmission to the Government were not considered, as the percentage outside Ranga Reddy district teachers working in Ranga Reddy District has not fallen down from 42% to 20%, as there were no appointment of teachers fom 1989 to 1994 and as the non-locals were appointed in 1995 and 1996, vide District Selection Committees according to their quota, giving no scope for rectification of percentage. As per the Presidential Order, the percentage of non-local candidates already working in Ranga Reddy District is exceeding 20%. If consent is given for inter-district proposals, in view of G.O.Ms.No.185, dt. 24-5-1995, it will be contrary to the Presendial Orders, as the percentage of non-locals is already 42%, which is higher by 22% of the alone quota of 20%.

అధ్యక్షా, ఇది జరుగుతున్న చరిత్ర. రంగారెడ్డి జిల్లాలో ఈరోజు 42 శాతం నాన్ లోకల్ టీచర్లు ఉన్నారని జిల్లా సిఇవో సమర్పించిన ఎఫిడవిట్ . ఈ రోజు జరుగుతున్న చరిత్ర ఏమిటంటే అక్కడ 42 శాతం నాన్ లోకల్స్ ఉన్నారు. అయినా కూడా 95-96 ల డిఎస్‌సి రిక్రూట్‌మెంట్ మళ్లీ 20 శాతం నాన్ లోకల్ కోటా రిక్రూట్ చేశారు. అంటే ఎంత పర్సంట్ పోతుంది ? What percentage does they constitue? నాన్ లోకల్ 20% కోటా అంటున్నారు. ముఖ్యమంత్రిగారిని కోరేది ఎన్ని జిల్లాల్లో డిఎస్‌సిలో నాన్ లోకల్, ఓపెన్ కాంపిటీషన్ కాకుండా 20 శాతం కోటా రిక్రూట్‌మెంట్ చేశారు. ఇటీవల కాలంలో నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో మొన్న జరిగిన డి ఎస్ సి లో నాన్ లోకల్ కోటా 30 శాతం ఫిక్స్ చేశారు. నాన్ లోకల్ కోటాలో లోకల్స్‌ను ఎవరినీ రానివ్వడంలేదా. ఈ రకంగా సిట్యుయేషన్ ఉంది. అదేవిధంగా చాలా గిర్ గ్లానీ గారు చాలా స్పష్టంగా చెప్పారు. అన్ని డిపార్ట్‌మెంట్స్‌కు లెటర్ రాశాను. ఎక్కడా కూడా నాకు సహకరించలేదు. కేవలం 11 డిపార్ట్‌మెంట్స్ కొంతవరకు సమాచారం ఇచ్చారని చెబుతున్నారు. ఈ చరిత్ర గతంలో కూడా ఉంది. 610 జివో ఇస్యూ చేయడానికి పూర్వం తెలంగాణా ఎన్‌జివోల సంఘం అనాటి ముఖ్యమంత్రిగారికి దరఖాస్తు పెట్టుకుంటే త్రిసభ్య కమీషను నియమించారు. త్రిసభ్య కమీషన్ చాలా స్పష్టంగా నివేదించింది. అందులో మాకు అన్ని డిపార్ట్‌మెంట్స్ సహకరించలేదని చెప్పారు. We are helpless. త్రిసభ్య కమీషన్ ఇచ్చిన రిపోర్టుపైన ఎన్ టి రామారావుగారు ఏకసభ్య కమీషన్ నియమించారు. ఆయన కూడా నివేదికలో గవర్నమెంట్ శాఖలు 1998 నుండి ఈనాటి వరకు ఎవరూ కోపరేట్ చేయడంలేదని అన్నారు. ఈరోజు గిర్ గ్లానీ గారికి ఎందుకు కోపరేట్ చేస్తారు ? తెలంగాణాకు సంబంధించిన అధికారులు జిల్లాల్లో కలక్టర్లుగా లేరు. ఎస్ పిలు మాత్రం ఒకరిద్దరు ఉన్నారు. సహకారం ఎట్లా వస్తుంది ? వూహించండి. అందువలన ఎన్ని కమీషన్లు వేసిన ఒరిగేది గానీ, జరిగేది గానీ ఏమీ లేదని మనకు అర్థం అవుతున్నది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వాస్తవంగా పరిష్కరించాలని అనుకుంటే వాస్తవాలు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. గిర్ గ్లానీ గారు తమ రిపోర్టులో చాలా విషయాలు చెప్పారు. హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ ఒక్కరు కూడా తెలంగాణా వారు లేరు. ఆ అదృష్టానికి మేము నోచుకోము. రంగారెడ్డి జిల్లాలో బోగస్ సర్టిఫికెట్లు ఎన్ని ? నేటివిటీ సర్టిఫికెట్లు ఎన్ని, బోనఫైడ్ సర్టిఫికెట్లు ఎన్ని అనేది ఆ జిల్లా కలక్టరు చేయించిన రిపోర్టులో స్పష్టంగా ఉంది.

మ.12.10

ఇందాక మిత్రులు ఇంద్రసేనారెడ్డిగారు చెప్పారు, ఇటీవలి కాలంలో 'గెజెటెడ్' అనే పదానికి ఒక పద్ధతీ పాడూ లేకుండా పోయింది. గవర్నమెంట్‌కు ఎవర్ని కావాలంటే వారిని గెజెటెడ్ చేస్తుంది. ఏ పద్ధతిలో అంటే ఆ పద్ధతిలో చేస్తుంది. 'డైట్' లో సీనియర్ లెక్చరర్లను నాన్ గెజె టెడ్‌లో పెట్టారు, జూనియర్ లెక్చరర్లను గెజెటెడ్‌లో పెట్టారు. జూనియర్ లెక్చరర్లను గెజెటెడ్ క్యాటగిరీలో పెట్టి, వారిపైన వుండే సీనియర్ లెక్చరర్లను 'నాన్ గెజెటెడ్' క్యాటగిరీలో పెట్టారు. అది కేసు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో పెండింగ్‌లో వుంది.

ఈ రకమైన పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలి కాలంలో ఎం.పి.డి.ఒ. లను రిక్రూట్ చేసారు. అంతకు ముందు బి.డి.ఒ.లుగా వుండేటపుడు జోనల్ గెజెటెడ్ పోస్టులుగా వుండేవి, అందులో 70% తెలంగాణా వారికి రిజర్వేషన్ వుండేది. ఈ మధ్య ఎం.పి.డి.ఒ. పోస్ట్‌లను స్టేట్‌వైడ్ గెజెటెడ్ పోస్టులుగా కన్‌వర్ట్ చేస్తూ, 300 మందిని రిక్రూట్ చేస్తే, అందులో 26 మంది తెలంగాణా వారు రిక్రూట్ అయ్యారు. ఈ రకమైన పరిస్థితులలో చాలా బ్రహ్మాండంగా తెలంగాణాకు దగా జరుగుతోంది. గిర్‌గ్లానీ గారు ఎంప్లాయీస్ సెన్సస్‌ను సబ్‌మిట్ చేస్తూ ఒక మాట చెప్పారు. ఇది ఏ విధంగానూ కరెక్ట్ కాదు, దానికి విశ్వసనీయత లేదు, దాని ద్వారా తెలంగాణా నిరుద్యోగ యువత మీద, వారి ఆవేశం మీద, వారి ఆక్రోశం మీద నీరు చల్లి, ఏమేమో చెప్పి మసి పూసి మారేడు కాయ చేసినట్లుగా ప్రభుత్వం చేతులు దులుపుకోడానికి ప్రయత్నం చేస్తోంది.

అధ్యక్షా, నవ్వు వస్తోంది. ప్రభుత్వం ఇంకొక మాట చెబుతోంది. మేము చాలా సిన్సియర్‌గా వున్నాము, బ్రహ్మాండంగా వున్నాము, సింగరేణి కాలరీస్, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. సంస్థలను దీని పరిధిలోకి తీసుకొస్తామని అంటోంది. నవ్వాలో, ఏడవాలో తెలియని పరిస్థితి. ఎందుకంటే, సింగరేణి కాలరీస్‌లో కంపాషనేట్ అపాయింట్‌మెంట్స్ చేయడం లేదు. 6 ఓపెన్ కాస్ట్ మైన్స్‌ను ప్రైవెటైజ్ చేయడానికి శ్రీకారం చుడుతున్నారు. ఆర్.టి.సి.ను రేపో మాపో ముంచబోతున్నారు. అటువంటి వాటికి సిక్స్ పాయింట్ ఫార్ములా వర్తింపజేస్తామంటే, చచ్చిన వాడి సమాధి మీద పాలు పోసినట్లుగా వుంది. సిక్స్ పాయింట్ ఫార్ములా సింగరేణి కాలరీస్‌కు తీసుకొస్తామంటే, తెలంగాణా వారు చంకలు గుద్దుకుని సంబర పడతారనే ఒక రాజకీయ ప్రయత్నమే తప్ప మరొకటి కాదు. దీనిని 'థాట్ పోలీసింగ్' అంటారు. అంటే ట్రాఫిక్‌ను పోలీసులు ఏ విధంగా క్రమబద్ధీకరిస్తారో, అదే విధంగా ప్రజల ఆలోచనలను ఒక సిస్టమేటిక్ కాంపైన్ ద్వారా థాట్ పోలీసింగ్ చేసే పద్ధతికి ప్రభుత్వం పూనుకుంటోంది తప్ప వాస్తవంగా ఈ ప్రభుత్వానికి ఈ సమస్యను పరిష్కరించాలనే సదుద్దేశ్యం లేదు.

ఈనాడు అఖిల పక్ష సమావేశాలు పెట్టి అక్కడ స్లైడ్ షోస్ చూపించి రిపోర్టులను చూపించి, ఇవన్నీ చేస్తే, ఈ సమస్య పరిష్కారం కాదు. నేను ఒకటే గవర్నమెంట్‌ను డిమాండ్ చేస్తున్నాను. నిజంగా ఈ సమస్యను పరిష్కరించాలనుకుంటే, తెలంగాణా నిరుద్యోగులకు న్యాయం చేయాలనే కోరిక గుండెలలో వుంటే, ప్రతిపక్ష సభ్యులు ఛైర్మన్‌గా ఒక సభా సంఘాన్ని నియమించండి. రాష్ట్రంలో వున్న ఉద్యోగులు ఎంత మంది పనిచేస్తున్నారో, అంత మందీ 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఎక్కడ చదువుకున్నారో, ఆ వివరాలను కమిటీ ముందు పెట్టమనండి. అప్పుడు వాస్తవాలు బయటకు వస్తాయి కాని, సెల్ఫ్ డిక్లరేషన్ చేయమంటే నేను నాన్ లోకల్ అని ఎవరు ముందుకొస్తారు? ఆ రకంగా చేస్తే తప్ప వాస్తవాలు బయటకు రావు.

ఈ రోజున అనేక పద్ధతులలో స్పెషల్ రిక్విజిషన్స్, స్పెషల్ ట్రాన్స్‌ఫర్స్, వైఫ్ అండ్ హజ్బెండ్ ట్రాన్స్‌ఫర్స్, డెప్యుటేషన్స్, ఈ రకంగా కొన్ని వేల మంది వచ్చారు. ఈ మధ్య హైదరాబాదుకు ఇద్దరు ముగ్గురు టీచర్స్ వచ్చారు. నేను పేరు తీయడానికి కూడా వెనుకకు పోవడం లేదు. ఫలానా పెద్దలు, గురువుల దయవల్ల నేను వచ్చానని చెప్పుకుంటున్నారు. ఈ సభలో ఒక మంత్రిగారి భర్త రాయలసీమ నుంచి నాంపల్లి హైస్కూల్‌కు డెప్యుటేషన్ మీద వచ్చారు. ఇటువంటివి రోజూ జరుగుతూనే వున్నాయి. పుంఖాను పుంఖాలుగా జరుగుతున్నాయి.

వాటిని అరికట్టాలంటే, గిర్‌గ్లానీగారి కమిషన్ రిపోర్ట్‌లో స్పష్టంగా చెప్పారు. నేను ఒక డిపార్ట్‌మెంట్‌కు వెళదామనుకుంటే, సిక్స్ పాయింట్ ఫార్ములాకు సంబంధించిన సెక్షన్‌లో సిబ్బంది లేరు. ఒక ఉత్తరం పంపడానికి, డిపార్ట్‌మెంట్ లో ఒక క్వశ్చనీర్ పంపడానికి నెల రోజులు టైమ్ పట్టిందని చెప్పారు. ఏదో కంటి తుడుపుగా కమిషన్స్‌ను నియమించి, కనీసం ఆయనకు సపోర్టివ్ స్టాఫ్‌ను కూడా ఇవ్వకుండా, పనిచేసే అవకాశం కూడా లేకుండా ఏదో ఒక రిపోర్ట్‌ను తెప్పించి గోల్‌మాల్ చేస్తామంటే ఇది జరిగే పని కాదు. నేను ఫైనల్‌గా ఒకటే మాట చెబుతున్నాను.

తెలంగాణాలో స్థానికేతరులు వున్న విషయాన్ని ఈ సభలో వుండే ఎవరూ నిరాకరించరు, అందరూ ఒప్పుకుంటారు. పర్సంటేజ్‌లో విభేదాలు వుండవచ్చు. తెలంగాణాకు రావలసిన ఉద్యోగాలు స్థానికేతరులకు పోయాయి అనేది నిస్సందేహమైన విషయం. ముఖ్యమంత్రిగారికి ఆకస్మిక తనిఖీల మీద చాలా ప్రేమ. వారికి సిన్సియారిటీ వుంటే, ఇప్పుడే పోదాము, ఏ ఆఫీసు అయినా సరే. ఈ అసెంబ్లీ నుంచి 200 గజాల దూరంలో ఉన్న ఏ ఆఫీసులోనైనా ఎంక్వైరీ చేస్తే తెలంగాణా వారు ఎంతమంది వున్నాయి, స్థానికేతరులు ఎంతమంది వున్నారు అనేది తెలుస్తుంది. ఇక్కడే అసెంబ్లీలో కూడా వున్నారు. ఎక్కడకు పోయినా అదే గతి.

ఈ రోజు ఈ సమస్యను నిజంగా పరిష్కరించాలంటే, కప్పదాటు విధానాలను అవలంభించకుండా, రియలిస్టిక్ అప్రోచ్‌లో ఒక ప్రతిపక్ష శాసన సభ్యుడిని ఛైర్మన్‌గా పెడుతూ, ఒక శాసన సభా సంఘాన్న నియమించండి. టోటల్‌గా మొత్తం అంతా రెవ్యూ జరగాలి, వాస్తవాలు బయటకు రావాలి. ఆ విధంగా ప్రభుత్వం సభా సంఘాన్ని నియమించి, ఒక టైం బౌండ్ ప్రోగ్రామ్‌ను ఫిక్స్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, 610 జి.ఒ.కు సంబంధించి మనం మాట్లాడుకునే ముందు 1, 2 విషయాలను మాత్రము స్పష్టం చేయవలసిన అవసరం వుంది. దీనికి సంబంధించిన విషయాలను మిత్రులు చాలా మంది ఆవేశంగా తెలంగాణా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి చెప్పారు. ఒక్కటి మాత్రం ప్రభుత్వం ముందుగా ఆలోచించాలి. ఈ రిపోర్ట్ 90 రోజులలో వస్తుందని అనుకున్నారు కాని, అది రావడానికి 130 రోజుల టైమ్ పట్టింది. ఖచ్చితంగా ఇది ప్రభుత్వ వైఫల్యమే. ప్రభుత్వం దానిని అంగీకరించవలసిన అవసరం వుంది.

నన్ను ఇంకా బాధించే విషయం ఏమిటంటే, తెలంగాణాకు రావలసిన ఉద్యోగావకాశాలు రాకపోవడంవల్ల నిరుద్యోగ యువత అర్థాకలితో పేట్రేగిపోతోంది. సగం అవమానాలకు గురై, ప్రమోషన్ల దగ్గర ఇబ్బందులకు గురైన ఉద్యోగులందరూ తమకు ప్రమోషన్లు రావడం లేదని ముందుకు వస్తున్నారు. దీనికి ఒక మూల కారణం వుంది. 1969 నుంచి 1973 దాకా ఆందోళన జరిగింది. ఈ ఆందోళన జరిగినపుడు 6 సూత్రాల పథకం వచ్చింది. అక్టోబరు 20, 1975 నుంచి ఇది అమలులోకి వచ్చింది. 1975 నుంచి 1985 దాకా సుమారుగా 10 సంవత్సరాలు ఒక ప్రత్యేకమైన కార్యాచరణ పథకాన్ని రూపొందించి, తగు విధమైన నిబంధనలను ఏర్పాటు చేసి, పగడ్బందీగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో వైఫల్యం చెందింది ప్రభుత్వం.

బ్రహ్మానంద రెడ్డి గారి కాలంలో జి.ఒ. ఇచ్చి ఉద్యోగులను రేషనలైజ్ చేయవలసిన అవసరం వుంది. సిక్స్ పాయింట్ ఫార్ములాను బేస్ చేసుకుని, డైనమిక్‌గా వుండి, ప్రజలవైపు ఆలోచించిన వారిలో ఒకరైన ముఖ్యమంత్రిగా వున్న ఎన్.టి. రామారావుగారు 610 జి.ఒ. విషయానికి సంబంధించి పూర్తి విషయాలను చర్చించవలసిన అవసరం వుందని, ఈ విధమైన వ్యత్యాసాలు వుండడానికి వీలు లేదని చెప్పారు. 1985 తరువాత జరిగిన పరిస్థితి కూడా చాలా బాధాకరంగా, పూర్తి అధ్వాన్నంగా వుంది. ఇప్పటికి ఎంతమంది మన రాష్ట్రాన్ని పరిపాలన చేసినా, అసలు లెక్కలు బయటకు రాలేదు, తమ స్వార్థం కోసం లెక్కలను కప్పి వుచ్చారు. ఇది వాస్తవం.

కారణం, ఈనాడు డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్స్ కాని, రావలసిన ఉద్యోగావకాశాలు కాని రాకుండా పోయాయనేది కూడా వాస్తవం. ఈ విషయాన్ని అంగీకరించాలి. గిర్‌గ్లానీగారు ఇచ్చిన రిపోర్ట్‌లోది కాకపోయినప్పటికీ జరిగిన ఒక విషయాన్ని చెబుతాను. 15 మంది డెప్యూటీ ఇ.ఇ.లుగా అపాయింట్ అయిన తరువాత గుర్తించబడ్డారు. కాని వారు పదవీ విరమణ చేసేటంత వరకూ కూడా వారి స్థానాన్ని ఏ విధంగా రేషనలైజ్ చేయాలో ఆ విధంగా చేయలేకపోయారు. ఈ పాలకులకు కనీసం స్పృహ వుండాలి కదా?

(సభలో అంతరాయం)

అధ్యక్షా, గొడవ ఎక్కువ జరుగుతోంద, కనీసం లోపల వున్న కొద్దిమంది సభ్యులైనా నేను చెప్పేది వినాలి కదా? ఇది చాలా సీరియస్ ఇష్యూ. నేను ఎందుకు అంటున్నానంటే, ఈ రోజు వున్న పరిస్థితిని ఆలోచిస్తే, నేతలు తమ స్వార్థం కోసం చూసుకోవడంవల్ల ఈ అన్యాయం జరిగింది.

మ.12.20

నేను ఈ సందర్భంగా ఒక విషయం గుర్తు చేయదలచుకున్నాను. అందరూ పరిపాలించారు. మేము, మా ఎంఐఎం సోదరులు తప్ప అందరూ పరిపాలించారు. మహనీయుడు, కామ్రేడ్ సుందరయ్య ఆ రోజు నుండి ఈ రోజు వరకూ చెబుతున్నది ఇదే. వ్యత్యాసాలకు కారణం కనుక్కొని, దానికి ఏ విధమయిన పద్ధతిలో అధిగమించవలసిన అవసరం ఉందనేది చూడాలి. ఈ వైఫల్యాలకు సంబంధించి చెప్పడం జరిగింది. అసలు శ్రద్ధ లేదు. ఈ రిపోర్ట్‌లోనే ఉంది. సెప్టెంబరు, 2001 లో అన్ని రాజకీయపార్టీలకు లేఖలు పంపించినట్లుగా , ఏ రాజకీయపార్టీ నుండి కూడా వ్రాతపూర్వకమయిన రిప్రజెంటేషన్స్ రాలేదని రిపోర్ట్‌లో ఉంది. పేజి నాలుగులో చూస్తే తెలుస్తుంది. అసలు ఈ ఉద్యోగులను గుర్తించడం కావాలి. ఎవరు, ఎక్కడ ఉన్నారు, అనేది తెలియాలి. గిర్‌గ్లాని కమీషన్ వివరంగా చెప్పింది. జ్యుడీషియరీలో ఇది సమతుల్యంగా లేదు. చంద్రశేఖరరావుగారు చెప్పినట్లు ఇంబ్యాలెన్స్ ఉంది. అది పూర్తిగా అన్యాయం చేసే ధోరణిలో ఉంది. సింగరేణి కాలరీస్ స్కూల్స్, ఇరిగేషన్‌కి సంబంధించి వర్క్ చార్జ్‌డ్ ఎంప్లాయిస్ అదర్ ఎంప్లాయిస్‌లో ఉంది.

ఇక్కడ ఒక అంశాన్ని గమనించవలసిన అవసరం ఉంది. కమీషన్ రిపోర్ట్‌లో పేజి నెం 10లో సిక్స్ పాయింట్ ఫార్ములాకి సంబంధించిన వింగ్ జిఏడిలో ఉంది. కాని టిఎన్‌జిఓస్‌కి సంబంధించిన లిస్ట్‌లో దాదాపు 58,000 మంది వరకూ ఎక్సెస్ ఎవరయితే ఉన్నారో ఆ వివరాలన్నీ లేకుండా పోవడానికి కారణం పర్టిక్యులర్‌గా జిఏడి కానివ్వండి, ఎస్‌పిఎఫ్ కానివ్వండి, అక్కడ కాళ్లు, చేతులు లేకుండా ఒక్కతలతోనే ఉంది. అక్కడ సిబ్బంది లేదు. సిబ్బంది లేకుండా ఎక్కడి నుండి వాస్తవాలు క్రోడీకరిస్తారు. క్రోడీకరించడంలో విఫలమయినట్లు కమీషన్ రిపోర్ట్‌లో చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితిలో ఈ రిపోర్ట్ సమగ్రంగా లేదనేది ప్రభుత్వం కూడా ఒప్పుకోవలసిన అవసరం ఉంది.ఇప్పుడున్న బాబుగారి సర్కారులోఈ ఉద్యోగాలు నింపారని అనుకోవడం లేదు. బాబుగారు తమ ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో వ్యవహరిస్తోందని చెప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నప్పుడు 20 శాతంకన్నా ఎక్కువ మించి లేదు. నాన్ లోకల్ ఉన్నారనిచెప్పి రిపోర్ట్‌లో ఉంది. మొత్తం డయాగ్రమ్ ముఖ్యమంత్రిగారు పిలిచిన సంధర్భంలో చూసాము. కాని అది వాస్తవం కాదని రిపోర్ట్‌లో ఉంది.

సింగరేణి స్కూల్స్, జ్యుడీషియరీలో ఇతరత్రా ప్రమోషన్స్ ఉన్నట్లుగా చెబుతున్నారు. ఈ ఇంబ్యాలెన్స్‌కి సంబంధించి ఇప్పుడున్న పరిస్థితిలో ఈ 20 శాతం మించలేదు అంటే ఎవరు ఒప్పుకుంటారు. కాబట్టి ఈ వివరాలన్నీ పగడ్బందీగా బయటకు తీసుకురావాలి. ఒక్కవిషయం గుర్తుకు చేసుకోవాలి. రెసిడెన్షియల్ కళాశాలలకు సంబంధించి ఈ సభలో పెద్దలు బోడేపూడి వెంకటేశ్వరరావు, నర్రా రాఘవరెడ్డిగారు ఆరు సూత్రాల కార్యక్రమాన్ని నిబంధనలను అనుసరించి తీసుకోండి, ఆ రకమయిన

మంజూరు ఇవ్వమంటే, కొంత మంది పెద్దలు నవ్వారు. అశోక గజపతిరాజు నవ్వారు. కావాలంటే రికార్డ్ చూపిస్తాము. ఇంకొక విషయం ముఖ్యమంత్రి ఈ విషయాలన్నింటిని పరిశీలించవలసిన అవసరం ఉంది. 130 రోజుల వరకూ రిపోర్ట్ రాలేదు. వచ్చిన రిపోర్ట్సక్రమంగా లేదు. రేపు ఒక ప్రొఫార్మా ఇస్తామన్నారు. ఈప్రొఫార్మావల్ల కూడా వాస్తవ విషయాలు బయటకు రావు. ఆ ప్రొఫార్మానింపేది వారే కాబట్టి సరిగ్గా ఉండదు. దొంగకు తాళం చేతులు ఇచ్చినట్లుగా ఉంటుంది.

ఉదాహరణకు నా దగ్గర ఒక ఉద్యోగి తన ట్రాన్స్ఫర్‌కోసం తన సర్వీస్ బుక్‌లో ఆయన అడ్రస్‌ను ట్యాంపర్ చేసుకునే శక్తితో ఉన్నవాడు తన స్వార్థం కోసం ఏ పని అయినా చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. ప్రొఫార్మా ఇచ్చిన తరువాత మొత్తం ఆ ప్రొఫార్మాలోని వివరాలన్నింటిని జిల్లా కలెక్టర్, జిల్లాపరిషత్ ఛైర్మన్, మండల ప్రెసిడెంట్, మండల ఆఫీస్, యంఆర్వొ ఆఫీసులకు పంపించి వాటన్నింటిని వారం రోజులు స్క్రుటిని చేయించమనండి. వాస్తవాలు ఉన్నాయో లేదో పూర్తి వివరాలు రావడానికి అవకాశం ఉంది. అది చూస్తే 610 జి.వొ అమలు అయిందోలేదో తెలయడానికి వీలు ఉంది. ఇది ఆలోచించాలని తమద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ప్రత్యేకించి కోరేదేమంటే, 11 డిపార్ట్‌మెంట్స్ మాత్రమే కమీషన్ ముందుకు వచ్చి వారు కొద్దో, గొప్పోచెప్పారు. 11 డిపార్ట్‌మెంట్స్‌తప్ప మిగిలినవి రాలేదు. కాబట్టి సమగ్రంగా రికార్డ్ లేదు. దీనికి సంబంధించి సం జాయిషీ కోరాలి. ఇప్పుడే చంద్రశేఖరరావుగారు చెప్పారు. ఏదో ఒక అభిమానంతో లేకపోవడం, ఉన్న రికార్డ్‌లో లోపాలు ఉండవచ్చు. ఆ ప్రిజంషన్ తీసుకోవడానికి వీలు ఉంది. కాబట్టి ఆ విధమయిన పద్ధతిలో జరగడానికి వీలు లేదు. ఖచ్చితంగా సంజాయిషీ కోరండి. వారు ఎందుకు కోఆపరేట్ చేయలేదు, వారి బాధ్యత కాదాఅని అడుగుతున్నాను.

ఎస్‌పిఎఫ్, జిఎడి పేరుతో ఇప్పటివరకూ సహాయ నిరాకరణవల్ల ఉద్యోగులు ఎవరు, ఎక్కడ వాళ్ల పత్తా లేని పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిగారినిఅడిగేదేమంటే, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజి పెరిగిందని అంటున్నారు. నక్లెస్ రోడ్డు దగ్గర స్క్రీన్ మీద మన మొత్తం ప్రోగ్రామ్స్ వివరాలు వస్తున్నాయి. ఆ విధంగా ఇచ్చిన వివరాలను కూడా ఒక నెల వరకూ పెట్టమనండి. దానితోబాటు ఇంటర్‌నెట్‌లో వారు ఇచ్చిన వివరాలతో ఇవ్వమనండి. దానితోబాటు ఎవరు ఎక్కడివారనేది చూడడానికి వీలుందని చెబుతున్నాను. ఈ లోకల్, నాన్‌లోకల్‌కి సంబంధించి 1 నుండి 10వ తరగతి వరకు వారి చదువు, పాఠశాలల వివరాలతో ఇస్తే, ఎక్కడ ఎవరు వాస్తవంగా చదివిందనేది అర్థమవుతుంది. ఒక్కవిషయం స్పష్టంగా చెబుతాను. ఆక్రందన ఉందని చెప్పారు. ఆందోళన అంతకన్నా ఎక్కువ ఉంది. ఆంధ్ర దేశం ఏర్పడినప్పటి నుండి తప్పు జరగడం, ఫలితంగా 1963 నుండి 73 వరకు అనేక రకాల ఆందొళనలు జరిగాయి. వీరిది తీసుకువచ్చారు. అమలు కావడం లేదు. ఈ పేరుతోఅమలు చేయలేదని ప్రభుత్వానికి వస్తే ప్రభుత్వానికి పూర్తిగా చిత్తశుద్ధి లేదని వస్తుంది. మేము సూచనలు చేశాము. వాటిని ఎనలైజ్ చేస్తే, ఏ ఉద్యోగి ఎక్కడ , ఏమి అనేది తెలుస్తుంది.

లక్షలాది ఉద్యోగాలు వస్తాయని తెలంగాణా ప్రజలు అనుకుంటున్నారు. ఇది వాస్తవం కాదాఅనేది తేల్చి చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందా లేదా? ఉన్నట్లయితే ఒక హౌజ్ కమిటిని ఏర్పాటు చేసి మేము ఇంతకు ముందు చెప్పిన పద్ధతిలో సూచనలను దృష్టిలో పెట్టుకొని వాస్తవ విషయాలు బయటకు రావడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా చెబుతున్నాను. ఎంతో మంది ఈనాడు యువత పెడదారి పట్టింది. అందరూ మాకు ఒక రాష్ట్రం ప్రత్యేకంగా అయితే ఉద్యోగాలు వస్తాయని చెప్పే ఆలోచనలో ఉన్నారు. అది కాదు. ఈ ఉద్యోగాలు స్వయంగా ఉన్నాయనే బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉందా, లేదా? ఆ ప్రిజంషన్ ఉందా, లేదాఅని చెప్పవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు అన్ని పార్టీలను పిలిచిన రోజు మా అభిప్రాయాలను చెప్పాము.

ఇప్పటికయినా తెలంగాణా ప్రాంతంలో ఉన్న ఈ10 జిల్లాలకు సంబంధించి చూస్తే, అన్ని జిల్లాలకన్నా బాగా వెనకబడినతనం ఉంది. ఇది అందరూ ఒప్పుకోవలసినదే. ఎవరూ కాదనలేరు. దీనికి సంబంధించినంతవరకూ ప్రత్యేకించి అన్ని

వనరులు ఉన్నాయి కానీ ఆ వనరులను వినయోగించుకోవాలి. వాటిని వినియోగించుకోవడం కోసం ప్రభుత్వం ముందుకు రాలేదు, పాలకులు ముందుకు రాలేదు. కాబట్టేవెనకబడిన తనం వచ్చింది. దీనిని ఏ విధంగా అయినా అధిగమించామంటే ముందు మనం అనుకొన్న 610 జీ.వోకి సంబంధించిన అంశాలను తేల్చమనండి. దాని తరువాత ఈ తెలంగాణా వెనకబడినతనానికి సంబంధించి సాగునీరు ద్వారా ఉపాధి కల్పన చేయడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. చిత్తశుద్ధితో అమలు చేయమనండి. ఉపాధి కల్పించాలని కోరుతున్నాను. ఈ 610 జి.వోకి సంబంధించి ఎవరు ఎన్ని రకాలు చెప్పినాఇది ఏ ఒక్కరి వల్ల జరిగిన దోషం కాదు. ఆంధ్ర దేశాన్ని పరిపాలించిన పాలకుల దోషము. దీనిని కాపాడుకోవడం కోసం ముఖ్యమంత్రిగారు పరిశుద్ధాత్మతో ఉండాలని, అంటే మేము చెప్పిన సూచనలను పాటించి ఇప్పటికయినా ప్రాణాలు అర్పించి సాధించిన ఈ విశాలాంధ్రను రక్షించాలని, మేమంతా చెప్పిన విషయాలను పెడచెవిన పెడితే ఖచ్చితంగా ఈ రాష్ట్రాన్ని ముక్కలు చేసిన వారవుతారు. అంతేగాక ఆందోళన చేసిన ఉద్యోగులు, నిరుద్యోగులకు ఊతం ఇచ్చిన వారవుతారని విజ్ఞప్తి చేస్తూ ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 12.30

SRI ASADUDDIN OWAISI: Sir, I thank you for giving me this opportunity.

GO.Ms.No.610 is just a horse story. The real story starts when the State of Andhra Pradesh was bifurcated from the Composite State of Madras merging with the erstwhile State of Hyderabad with its Capital at Kurnool. We are starting this story after the interval of a film. The real story starts when Hyderabad was financially viable. It had numerous resources. It had good assets. When Hyderabad State existed, private RTC was there. Electricity Board was there. The basic flaw of Telangana people, I believe, is that they are very short-sighted people whereas the people of Andhra region had the vision. They knew what will be after 50 years. That's why, you see, all the canal areas in Telangana are occupied by settlers. The agricultural lands here are all fertile ones. Nagarjunasagar Left Bank canal who is benefiting? It is not the Telangana region. The story goes through when the Chief Minister was Mr. Brahmananda Reddy. He had given assurance in this august House in 1963-64. I exactly don't know the year. There were 33,000 excess non-local employees working in the Telangana region in 1969. GO.36 was issued. One Mr. Narayana Swamy went to High Court. The matter went to the Supreme Court also where it was thoroughly dealt with. That is the whole episode Sir.

This 610 GO is a tip of ice-berg. One Man Commission has said. It is an indictment of Government's inaction. One Man Commission report - interim report is an indictment of Government's not favouring or not ensuring the real interests of Telangana. My colleague from Siddipet has just now mentioned figures. From the figures my good friend has quoted, it can be seen that how many sweepers are there in Hyderabad. Not even one per cent they belong to the Muslim minority community. For 58,000 or 40,000 whatever it is, from 1985 to 1995 - because one Man Commission talks about census. Let us calculate injustice. All these employees are getting Rs.3000/- per month towards basic salary. The whole figure you get is nearly Rs.7,000 crores. That is the loss of Telangana employees. Rs.7,000/- cores they have lost. It was rightfully theirs. But still we are procrastinating this particular issue.

Out of 137 departments, only eleven departments have responded. This shows the interest and non-seriousness of this Government. I want to know from the Hon'ble Chief Minister. I am very thankful to him. He has shown some interest towards this issue in this august House. Is there any responsibility or accountability on the Government Departments or not?

Moreover these Government departments do not even possess the required information. What intimation has been given to One Man Commission? Day in and day out we hear about E Commerce, E Seva, E Governance, Hi-tech city, Fibre optic lines. But when it goes to real justice, technologies should be used not only for furtherance of one' image, but for eradication of injustice done to a particular region. Unfortunately that technology has not been used to see how many excess employees are there. This is the fate of technology.

Out of 23 SPs, only one SP is found from Telangana. Out of 23 Collectors, none is there from Telangana. What kind of responsibility you will get? What kind of co-operation will this Commission get when not even Single Collector is from Telangana. How we can expect. How can we dream? Moreover I want to know from the Hon'ble Chief Minister. Who has prepared this Questionnaire? Because, we are relying on whatever you have said. We are relying on whatever that has been printed. We want to know where the original questionnaire is. We want that copy. Please give us that copy.

As already stated, in 23 districts, only one SP is there. Out of 23, no Telangana Collector is there. Even in CM's Seven Ministers' dream cabinet, none is there. Even in his peshi, not even a single one from Telangana. It does not mean that we are short of wise-men. We have more wise-men. We have many intellectuals. The Commission, in the absence of proper co-operation from the concerned quarters, has to depend upon census.

I would like to know how the departments and Collectors don't possess the information on the appointments made in violation of Six Point Formula. you know about GO 564? Do you know what is GO 36? This GO 564 puts burden on the Government. And this was done sixteen years ago. Why the information is not readily available? They don't even have the information on the number of employees repatriated in this report. Let the Hon'ble Minister - Sri Ashok Gajapathi Raju - please show us how many have been repatriated apart from 574 Irrigation employees. They don't even have the information about the employees repatriated.

Another indictment of the Government by the Commission is that GAD has left action on page 2 paragraph 3.6. GAD has left action to be taken on the concerned departments, but has not monitored the action taken. At the same time, the Commission has not been furnished with the information. They relied on census. Almost this is a very faulty exercise. They are almost equating native with non-native as an indicator. Native and non-native are not equivalent to local and non-local. This is a mis-leading exercise. The presumption itself is faulty. Anything worked out on this basis is also faulty. The Commissioner at the same time pointed out at page 12 - violations would strictly be viewed only recruitment-wise. Until that is done and Government provides us data department-wise, all these conclusions we cannot take. Let the Hon'ble Chief Minister go through Page 127. The Commission clearly expressed its helplessness. When it says, in the absence of any other source, it is understandable that this employees census is only available source. It stresses the need for statistical transparency which is already lacking in such a sensitive matter. At page 28, the Commission has said. It is asking for case-wise details based on facts of each case and not in any aggregate which the Government has failed to provide. Please read page 2 paragraph 13.1. I also request - please read paragraph 15. 2. On page 34 Commission says that the Commission has information only about 574 employees repatriated from Telangana zones in Irrigation Department. Is that all the Government can provide by way of information to the Commission. That has been working for the last five months. Only about 574 employees information was given. Page 40 paragraph 27.2. Whether all the posts which were earlier non-gazetted posts before the Presidential Order which have been subsequently gazetted have been subsequently brought under Presidential Order. Whether the Government have any information on this Sir? Page 44 of the Commission's report 30.1 last three lines says, the Commission would like to take up with the Departments and with the Collectors. At least for the last one or two years to give any specific recommendation in the matter, you don't have even information for the last two years. You talk about his so called hi-tech image. Even for the last two years you don't have information. This Government has been in power for six and a half years. Even for the last two years you don't have information. On page 45 - in the light of GO.Ms.539, the memo also states that any such orders issued in violation of the proviso of Presidential Order are liable to be cancelled with immediate effect and persons who are transferred have to be sent back to their respective local cadres. Government also wants that any lapse in this regard shall be seriously viewed. Please give us details. What action has been taken so far?

మ.12.40

Commission says, the post may be gazetted or non-gazetted cadre, but that shall not take it outside the purview of the Presidential Order. Any modification in violation of the Presidential Order -

has the Government followed this principle? Moreover at page 11 a very important remark has been made by One Man Commission. Presidential Order is a Constitutional order. Hence it should not be tampered with. Any administrative changes must conform to the basic frame-work only if inevitable. This word 'inevitable' has to be kept in mind. Has this inevitability taken into consideration? Page 44 - transfer in respect of non-locals to local posts - no norms are being followed. Bogus school certificates - he has clearly mentioned at page 48. RR District and Medak district have the highest number. Unfortunately we have three ministers from both these districts.

Another point - page 48, 49 from zones 5, 6 and 8. I disagree with the point that has been made by the Commission here. That from zones 5, 6 and 7 hardly any candidate applies to other zones but vice versa is a common practice. It is the Government who is encouraging all these inflows. How can the people go from one region? If that is the case, let the Government provide how many Telangana people are working as non locals in Andhra region? Let them give all the figures. They cannot give those figures. The 20%, 30% and 40% limit for open competition to local and non-local candidates in direct recruitment is being treated as reservation. It is an open category. It is your own category. It is not a reservation for non-locals. On the other day when I was in the meeting with the Hon'ble Finance Minister, he was saying that this reservation is an open competition based on merit. It is not a reservation for non-locals.

Out of 13.00 lakh Government employees, only 2.00 lakh are Telangana employees. What should be the exact figure? I am weak in Mathematics. When the Chief Minister stands up, he can categorically tell us. Out of 13.00 lakh Government employees, how many should be the Telangana employees? At least, say how many are there. We don't know the figure. Nobody knows. But the Chief Minister has all the information. On a press of button every thing comes out. So, he will be able to know.

Till 1995 the Bureau of Economics and Statistics had all the figures. They had done this exercise of all the employees till 1995. Why was this stopped? Was it stopped because it was the communal statistics. Let the Government once again specify on this point. Bibinagar mandal in Nalgonda district, there are 30 people working on deputation. If you want, I will give their names also. 30 people are working in one school and college. When will you stop this? How are you going to stop?

As regards the surplus staff - it is the biggest problem. Other regions surplus staff are being dumped here. Why cannot the surplus staff be put to other regions? That has not been done.

The next point is with regards the Presidential Order. The Government of India has evolved it. The Government of India is the custodian of the Presidential Order. It should ensure that injustice should not be done to the people of Telangana. It is high time that the Government of India itself established Commission. My good Friend - the Hon'ble MLA from Malakpet can take up this matter with the Central Government. We know their stand. But at least he can do this. Let them constitute a Commission. Let them go into the injustice that has been perpetrated on the Telangana people.

During the last six and half years, appointments were made in Education, Health and Police departments. Blatantly, there has been violation of Six Point Formula. Nobody has followed the norms. If the Government want to prove me wrong, they can please give all the records. We are here.

In conclusion, I would reiterate our demand. Let the Government constitute a House Committee. Let the terms of reference be made to the House Committee not only on 610 GO but also on all the actions from 1960 onwards so that how much fund has been given and utilised for the developlment of Telangana will come out.

Sri N.T.Rama Rao is like a God to you. He is your Mentor. You are his political son. If you have really left anything for your leader, for God's sake, implement GO 610 in toto.

Thank you.

శ్రీ ఆర్. ప్రకాశ్‌రెడ్డి (నరసంపేట) :- అధ్యక్షా, ప్రాధమికంగా రావలసిన అవకాశాన్ని జి.ఓ. 610 ఇంపార్టెన్స్ గురించి తమరు ప్రతిపక్ష పార్టీలకు అవకాశం కల్పించారు. నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. వాస్తవంగా కొన్ని స్టాటిస్టిక్స్ రిపోర్ట్స్‌ను నేను లాస్ట్ రెండు రోజుల నుంచి కలెక్టు చేశాను. అయితే ఇప్పుడు మాట్లాడిన సహచర శాసన సభ్యులలో నేననుకోవడం చెన్నారెడ్డిగారు మొట్టమొదటిసారిగా ఈ శాసన సభలోకి వచ్చారు.

మ.12.50

చిన్నారెడ్డిగారు రెండవ సారి శాసన సభ్యులుగా రావడం జరిగింది. చంద్రశేఖర్‌గారు అయితే 1985 నుంచి శాసన సభ్యులుగా ఉన్నట్టుగా నాకు తెలుసు. ఇంద్రసేనారెడ్డిగారు 2,3 సార్లు శాసన సభ్యులుగా ఉన్నారు. ఇంత సీనియారిటీ వుండి తెలంగాణా మీద ప్రేమ వుండి తెలంగాణా మీద ప్రేమ ఉన్న వ్యక్తులు ఇన్ని రోజులు ఏమి చేశారో నాకు అర్థం కావడం లేదు.

(అంతరాయం)

ఇప్పటివరకు మాట్లాడిన శాసనసభ్యుల స్పీచ్ వింటే రాజకీయం గురించే మాట్లాడారని పిస్తుంది. వాస్తవాలు ప్రజల దృష్టికి తీసుకొనిపోవాలి. వాస్తవాలు ప్రభుత్వ దృష్టికి తీసుకొని పోవడం ద్వారా ఈ ప్రాంతానికి మన వంతు న్యాయం చేసిన వారిమౌతామనే విషయం వారి స్పీచ్‌లో కనిపించడం లేదని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

మనం జిఒఎంఎస్ నెం .610 గురించి మాట్లాడే ముందు సిక్స్ పాయింట్ ఫార్ములా ఏ విధంగా వచ్చిందో ఒక్క నిముషంలో మీ దృష్టికి తీసుకొని వస్తాను. 1969లో తెలంగాణా యాజిటేషన్ 1973లో ఆంధ్ర ఉద్యమం తరువాత రాజకీయ పెద్దలు ఈ ప్రాంతం నుంచి విడిపోకుండా సమైక్యంగా ఉండి అన్నీ ప్రాంతాలు కూడా సమస్థాయిలో అభివృద్ధి చెందాలని విద్యా, రవాణా, ఉద్యోగ పరంగా ఏ పరంగా చూసినా కాని సమంగా అభివృద్ధి చేస్తామని ఉద్దేశ్యంతోటి సిక్స్ పాయింట్ ఫార్ములా తీసుకురావడం జరిగింది. మనందరికి తెలిసిన విషయము. దానిని కూడా పెద్దలయొక్క ఒప్పందానికే కాకుండా 32 కానిస్ట్యూషన్ ఎమెండుమెంటు ద్వారా 1974లో దీనికి ఎమెండుమెంటు చేయడం జరిగింది. దానికి అనుగుణంగానే ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వచ్చింది. దాని ఫలితంగానే రాష్ట్రాన్ని 6 జోనులుగా విభజించడం జరిగింది. ఉద్యోగాలలో జోన్ వైజ్‌గా చూసినప్పుడు ఎల్.డి.సి. స్థాయిలో 80: 20, ఎన్‌జిఒల స్థాయిలో 70:30 గజిటెడ్ ఉద్యోగాలకు చాలా స్పష్టంగా నిర్దిష్టంగా మెన్షన్ చేయడం జరిగింది. దానికి సంబంధించి 60:40 లోకల్ నాన్‌లోకల్ ఉండవలసిన అవసరం వుంది చెప్పి ఉంది. దీనికి ఎవరు విబేధించలేదు. అన్నీ ప్రాంతాల ప్రజాప్రతినిధులు ఆమోదంగానే ఆ రేషియో నిర్ణయంచడం జరిగింది. సిక్స్ పాయింట్ ఫార్మలా విషయంలో సోదరుడు చంద్రపశేఖరరావు ఒక వాస్తవాన్ని చెప్పారు ఆ విషయంలో వారిని అభినందించి దల్చుకున్నాను. 1975 నుంచి 1985 వరకు కాంగ్రెస్ పరిపాలనలో వైలేషన్ జరిగిందని చాలా స్పష్టంగా చెప్పారు. దానికి వారికి ధన్యవాదాలు తెలియచేస్తు న్నాను. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చాలామంది అంటున్నారు. ఆ రోజు టిఎన్‌జిఒల నాయకులు సిక్స్ పాయింట్ ఫార్మలాకు విరుద్ధంగా ఇక్కడ అపాయింట్‌మెంటు జరుగుతున్నాయి తెలంగాణా ప్రాంతంలో ఉన్నటువంటి ఉద్యోగస్థులకు న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదని అన్నప్పుడు స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు మా నాయకులు, వారు ఏమి ఆలోచించకుండా నిర్మొహమాటంగా వెంటనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. సిక్స్ పాయింట్ ఫార్మలాకు విరుద్ధంగా ఏ కాస్త జరిగినా చట్ట పరంగా తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పడమే కాకుండా అప్పుడు ఇప్పుడు ఉన్న ఉద్యోగస్థులకు వారికి అవకాశం కల్పించే విధంగా ఈ జిఓను తీసుకురావడం జరిగింది. సిక్స్ పాయింట్ ఫార్మాలకు విరుద్ధంగా ఎవరు ఉన్నారో వారియొక్క రెస్పెక్టివ్ జోన్సుకు పంపించి అవసరం అయితే సూపర్‌న్యూమరీ పోస్టులు క్రి

యేట్ చేసి వాళ్లకి  అవకాశలు కూడా  కల్పిస్తామని చెప్పి చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.  మేము చాలా గ ర్వంగా చెప్పగల్గుతాము ఎలాంటి లొసుగులు ఉన్నా  కూడా తప్పకుండా రెక్టిఫై చేస్తామని చెప్పి  ఆ రోజు 1985లో  తెలుగు దేశం పార్టీ ప్రభుత్వమే  స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు 610 జిఒను  తీసుకొచ్చిన విషయాన్ని  మర్చిపోవద్దు  అని చెప్పి  మీద్వారా సభకు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.  ఆ రోజు 610 జిఒ  మూల కారణం అయినది.  టిఎన్‌జిఒలను మీదగ్గర రికార్డ్సు వుంటే  ఇవ్వండి మీ దగ్గర ఎలాంటి  సమాచారం ఉన్న ఇవ్వండి తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పినపుడు  వారు కూడా సరైన సమాచారం ఇవ్వకపోవడం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ప్రభుత్వానికి సంబందించిన  ఉద్యోగాలకు మాత్రమే సిక్స్ పాయింట్ ఫార్మలా వుంది కాని  నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ పబ్లిక్ సెక్టార్సుకు  సంబంధం లేదు అనే విషయాన్ని  చాలా స్పష్టంగా అర్థం చేసుకోవలసిన అవసరం వుంది.     ఇవాళ మాట్లాడిన వాళ్లు అందరు  కూడా  నాన్‌గవర్నమెంటు ఆర్గనైజేషన్సు , పబ్లిక్ అండర్ టేకింగ్ ఆర్గనైజేషన్సు  ఉద్యోగాలను లెక్కలోకి తీసుకొని  తెలంగాణా ప్రజలను  మభ్యపెట్టే విధంగా  లెక్కలను చూపించడం  జరుగుతోంది అనే విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.  ఇవాళ కాంగ్రేస్ పార్టీ వాళ్లు  తెలంగాణా మీద చాలా ప్రేమ చూపిస్తున్నారు.  వాళ్ల పరిపాలనలో చాలా స్పష్టంగా 1975 నుంచి 1985వరకు సిక్ పాయింట్ ఫార్మాలా వైలేషన్  జరిగిందనే  విషయం చాలా స్పష్టంగా ఎస్టాబ్లిష్ అయినది.   1989 నుంచి 1994వరకు కూడా  వారు అధికారంలో  ఉన్నారు.  ఆ విషయం మర్చిపోతున్నారు.   ఆ రోజు మాత్రం వాళ్లకు గుర్తు లేదా?     తిరిగి 1994 తరువాత అధికారంలోకి వచ్చాము. అప్పటి నుంచి అసమానతలు తొలగించాలనే ఉద్దేశ్యంతోటి  ఈ ప్రభుత్వం మండలాల వారిగా  వివరాలు తెప్పించడం జరిగింది.  అభివృద్ధి కార్యక్రమాలు ఏవిధంగా జరిగాయో అసమానతలు  ఏ విధంగా ఉన్నాయో  మండలాల వారిగా  వివరాలు తీసుకొచ్చి  వెనుకబడిన ప్రాంతాలను  అన్నీ విధలుగా  అభివృద్ధి చేయడానికి   ఈ ప్రభుత్వం కృషి చేస్తున్న విషయం  మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.  దీని గత చరిత్ర తమ దృష్టికి  తీసుకొని వస్తున్నాను.   తెలంగాణా మీద ప్రేమ ఏ విధంగా పుట్టుకొస్తుంది అంటే  పొల్టికల్ అన్‌ఎంప్లాయిమెంటు వచ్చినప్పుడు,  పదవులు రానప్పుడు  ఈ తెలంగాణా విషయం గుర్తుకు వస్తుంది.

( ట్రెజరీ బెంచీల నుంచి'' షేమ్, షేమ్''  )

చాలా ఆవేదనగా చెబుతున్నాను.   మమ్ములను అమాయకులను చేస్తున్నారు,  తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు.   ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

( ట్రెజరీ బెంచీల నుంచి '' షేమ్, షేమ్'')

నేను ఎక్కడో పుట్ట లేదు, నర్సంపేటలో పుట్టాను, వరంగల్‌లో చదువుకున్నాను,  తెలంగాణా గడ్డ మీదనే పుట్టాను.  తెలంగాణా అభివృద్ధి గురించి కాని తెలంగాణాకు  అన్యాయం  జరిగితే  ప్రాణాన్ని ఫణంగా పెట్టడానికి సిద్దంగా ఉన్నాము.   తెలుగుదేశం పార్టీలో ఉన్న  శాసన సభ్యులు అందరు కూడా  ఉన్నారని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.   మా నాయకుడి మీద పూర్తి విశ్వాసం ఉన్నది గత 7 సంవత్సరాలుగా   మానాయకుడి యొక్క  పనితనం ఏ విధంగా వుందో చూస్తున్నాము . వెనుకబడిన ప్రాంతాలలో  ఏవిధంగా అభివృద్ధి చేస్తు న్నారో చూస్తున్నాము.   దానితోటి పూర్తి విశ్వాసం తోటి ఇవాళ  తెలుగుదేశంపార్టీ శాసన సభ్యునిగా  నేను చెబుతున్నాను,  మీకు పొల్టికల్  అన్‌ఎంప్లాయిమెంటు వచ్చినప్పుడు  పదవులు రానప్పుడు తెలంగాణా విషయం గుర్తుకు వస్తుంది.  మా సహచర సోదరుడు చెబుతున్నాడు  మంత్రి పదవులు రానప్పుడే గుర్తుకు వస్తాయని.  ఈ తెలంగాణా ప్రాంత ప్రజలు మోసపోవడానికి సిద్దంగా లేరు. అయితే వాస్తవాలు ప్రజల దృష్టికి రావలసిన అవసరం ఎంతో వుంది.  ఇవాళ చాలా మంది కాకి లెక్కలు  చెబుతున్నారు.  గిర్ గ్లానీ కమీషన్ వేశాము.  తిరిగి  మీరు ప్రభుత్వ దృష్టికి  తీసుకొచ్చారు.   జిఒఎంఎస్ నెం . 610 సక్రమంగా  ఇంప్లిమెంటు కాలేదని  అన్నారు.   మేము  చిత్తశుద్ధితోటి వాస్తవాలు ప్రజల దృష్టికి రావాలి. ఎక్కడైనా ల్యాప్సు జరిగితే  ల్యాప్సు సరిచేసుకొనే  అవసరం వున్నది.  గిర్గిలానీ కమీషన్ వేసింది తెలుగు దేశం పార్టీ అనే విషయాన్ని  ప్రతి ఒక్కరు దృ

ష్టిలో పెట్టుకోవలసిన అవసరం వున్నది. అంతే కాని ఎప్పుడు కూడా రాజకీయాల గురించి ఈ పార్టీ పనిచేయలేదు. ఎప్పుడు కూడా ప్రజలయొక్క శ్రేయస్సు గురించే ఈ పార్టీ పనిచేస్తుంది. ప్రజలకు వాస్తవాలు చెప్పి ప్రజలందరిని మంచి చేయాలనే ఆలోచనతోటి ఉంది కనుకనే ధైర్యంగా గిర్ గ్లానీ కమీషన్ వేయడం జరిగింది. ఒక్కటి బాధ అనిపిస్తుంది ఇంత ఆవేదనతో ఇక్కడ మాట్లాడారే కమీషన్ ముందుకు పోయి కూడా బాయికట్ చేసిన పార్టీలు ఇక్కడ ఉన్నాయి.

( ట్రెజరీ బెంచీల నుంచి '' షేమ్, షేమ్'')

గిర్‌గ్లానీ కమీషన్ చాలా స్పష్టంగా అడిగింది అయ్యా మీదగ్గర ఎలాంటి రిపోర్టు ఉన్న ఇవ్వండి... ......

(అంతరాయం)

మ.1.00

శ్రీ కె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, వాస్తవాలు మాట్లాడితే బాగుంటుంది. కమిషన్ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేశారనేది పూర్తిస్థాయిలో తప్పు. ఏ జీట్ట టఙజీజ్జా జఙ్టుజ్ఛిట ఝజీటజ్ఝుఛ్ఫీ జ్ఛి ఏౌఙ్ఛు. కమిషన్ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేయలేదు. అవాస్తవాలు మాట్లాడటం ఎందుకు? ఇంత సత్యదూరమైన మాటలు ఎందుకు?

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి: అధ్యక్షా, ఒకవేళ చంద్రశేఖరరావుగారు చెప్పినట్లు నేను మాట్లాడింది తప్పు అయితే సరిదిద్దుకోవటానికి సిద్ధంగా ఉన్నాను. రికార్డ్ చూస్తాను, వెరిఫై చేసుకుంటాను. అధ్యక్షా, 22వ తేదీనాటి పేపర్ కటింగ్ ఇది ( ఒక పేపర్‌ను సభకు చూపిస్తూ). ''గిర్‌గ్లాని కమిషన్ సమర్పించిన ప్రాథమిక నివేదికపై చర్చించటానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంనుండి కాంగ్రెస్, టి.ఆర్.ఎస్. పార్టీలవారు నేడు వాకౌట్ చేశారు'' అని పేపర్లో వచ్చింది.

శ్రీ కె. చంద్రశేఖరరావు: వారు మాట్లాడేది ఏమిటి? He is trying to further mislead the House.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, ...........

(అంతరాయం)

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: మా పార్టీ పేరు చెప్పాడు. మాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి.

శ్రీ కె. వెంకటరెడ్డి (నల్గొండ) : అధ్యక్షా, మాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి: అధ్యక్షా, వీరికి బాగా అలవాటైపోయింది. రాష్ట్రంలోని సమస్యలను మేము ఈ హౌస్‌లో ప్రస్తావించేప్పుడు లేచి గొడవచేయటం, మాట్లాడే స్పీకర్‌ను డిస్టర్బ్ చేయటం వీరికి అలవాటైపోయింది. ఈ సబ్జక్ట్‌పైన వారు మాట్లాడారు. మా నాయకుడిపైన, మా ప్రభుత్వంపైన కావలసినంత బురదచల్లారు. మేము ఎక్కడా మాట్లాడలేదు. ఇది చాలా డెలికేట్ ఇస్యూ. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశ్యంతోనే ఈ విషయాలు ప్రస్తావించాను. ఓపికతో వినవలసిన అవసరం

ఉన్నది. ఈవిధంగా డిస్టర్బ్ చేయటం పద్ధతి కాదు. ఇది సభా మర్యాద కాదు. కావాలంటే తమరి ద్వారా ఈ పేపర్ కటింగ్ పంపిస్తాను, వారిని పరిశీలించమనండి.

Dr. G. CHINNA REDDY: He is misleading the House. I am on a Point of Order.

CHAIRMAN: What is your Point of Order?

*డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, 610 జి.ఓ.పై చర్చ జరుగుతుంది. ప్రకాష్‌రెడ్డిగారు గౌరవనీయులైన శాసనసభ్యులు. వారు మాట్లాడాలనుకుంటే 610 జి.ఓ.కు సంబంధించిన అంశంపైన మాట్లాడమని చెప్పండి. తెలంగాణా డెవలప్‌మెంట్‌కు సంబంధించిన విషయంగురించి అంటారా, దానిపైన ప్రత్యేక చర్చపెట్టండి, తప్పకుండా మాట్లాడుకుందాము. ప్రస్తుతం 610 జి.ఓ.పైన చర్చ జరుగుతోంది కాబట్టి దాని గురించి మాట్లాడమనండి.

SRI K. VIDYADHARA RAO: Chinna Reddy has a doctorate. డెవలప్‌మెంట్‌తోపాటే ఎంప్లాయ్‌మెంట్ కూడా వస్తుంది. What he is telling? Are they not interlinked?

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి: అధ్యక్షా, ఏ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి అయినా కావచ్చు. మన మీద ఎంతో నమ్మకంతో మనల్ని ప్రజలు గెలిపించి ఈ సభకు పంపించారు. వాస్తవాలను వారి దృష్టికి తీసుకుపోవలసిన బాధ్యత మనందరిపైన ఉన్నది. మీరు కూడా మాట్లాడాలనుకుంటే కొంతసేపు ఓపికపట్టి మీకు టైమ్ ఇచ్చినప్పుడు మాట్లాడితే బాగుంటుంది. తెలంగాణా ప్రజలయొక్క అమాయకత్వాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయలబ్ధి కోసం ఎవరెవరు ఏవిధంగా చేశారో అనే దానికి కొన్ని ఉదాహరణలు చెప్పాను. ఎవరికైతే పొలిటికల్ అన్‌ఎంప్లాయ్‌మెంట్ వస్తుందో, ఎప్పుడైతే అధికారం ఉండదో అటువంటి సందర్భాలలోనే తెలంగాణా గుర్తుకువస్తుంది, అప్పుడు మాత్రమే మా దురదృష్టం గుర్తుకువస్తుంది. ఒక్కసారి చరిత్ర చూస్తే మర్రి చెన్నారెడ్డిగారు అధికారంలో లేనప్పుడు 260 మంది విద్యార్థులయొక్క మరణానికి కారణమైనప్పటికీ అమాయక తెలంగాణా ప్రజలు 11మంది ఎమ్.పి.లను గెలిపిస్తే గాంధీభవన్‌కు వారిని పంపించి ఉత్తరప్రదేశ్‌కు వీరు గవర్నర్‌గా వెళ్లారు. ఇది మా అమాయకత్వం ఫలితమే అధ్యక్షా. మదనమోహన్‌గారు, మల్లిఖార్జున్‌గారు ఉన్నారు. పదవులకోసం ఏవిధంగా వారు తెలంగాణాను వాడుకున్నారో మీకు తెలుసు. ఈరోజు మాట్లాడిన పెద్దలగురించి కూడా మీకు తెలుసు.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

CHAIRMAN: He has been permitted by me. You please don't interfere.

SRI D. SRINIVAS: I have the right. నాకు రైట్ లేదా? I am on Point of Order.

CHAIRMAN: Please resume your seat. Please don't interfere.

SRI D. SRINIVAS: I am on Point of Order. నేను ఒకటి మనవిస్తున్నాను. మేము ఇంతకుముందు మాట్లాడాము. మేము ప్రభుత్వాన్నిగాని, ఎవరినిగాని ఏమీ తప్పుగా అనలేదు. వారి పార్టీలో 20% కాంగ్రెస్‌నుండి వెళ్లినవారే ఉన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రిగారే మా పార్టీనుండి వెళ్లినవారు. దయచేసి వినండి. చర్చకు తీసుకున్న అంశంపైన మాట్లాడమనండి. ఆ అంశానికి సంబంధించిన విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగలిగితే తీసుకురండి. మంచి చేస్తే మంచి

చేశారని చెప్పాలి, పొరపాట్లు చేసే పొరపాట్లు చేశారని చెప్పాలి. వారు ఈ విషయంలో చాలా నేర్చుకోవాలి. Let him talk properly. అంశంపైన మాట్లాడమని చెప్పండి. ఇది కాంగ్రెస్, తెలుగుదేశం అనే సమస్య కాదు. దీనిని ఎవరు వయొలేట్ చేసినా తప్పే. సమస్య అది కాబట్టి సమస్యపైన స్పందించమని చెప్పండి. తెలంగాణా ప్రజలకు న్యాయం జరగటానికి ఏమిచేస్తే బాగుంటుందో సూచించమని చెప్పండి. ఈ అనవసరమైన మాటలువద్దు.

ను.1.10

అధ్యక్షా, రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు చెప్పకతప్పదు. ఆ బాధ్యత నా మీద ఉంది. తెలంగాణాకు చెందిన శాసనసభ్యునిగా నాకు కూడా తెలంగాణా అభివృద్ధి మీద బాధ్యత ఉంది. ఈ ప్రభుత్వంతో పనులు చేయించుకోవలసిన బాధ్యత ఉంది. అదేవిధంగా ఎదుటి పార్టీ వారు బురద చల్లే ప్రయత్నం చేస్తే నేను కూడా వాస్తవాలు చెప్పవలసివస్తుంది. తెలంగాణా నుండి శ్రీ పి.వి.నరసింహారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ తరువాత దేశ ప్రధాని కూడా అయ్యారు. ఆంధ్రుడు అని ఆయన మీద తెలుగుదేశం పార్టీ కనీసం పోటీ కూడా పెట్ట లేదు. అదేవిధంగా తెలంగాణా నుండి శ్రీ జలగం వెంగళ రావు గారు, అంజయ్య గారు, చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రులుగా చేశారు. తెలంగాణాను సర్వనాశనం చేశారు ఈ కాంగ్రెస్ పార్టీవారు. వారికి ఈ రోజున 16 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీలో వుండి ఈనాడు వేరే పార్టీ పెట్టిన మొన్నటి వరకు మా మిత్రుడు.... ఇప్పుడు కూడా మా మిత్రునిగానే భావిస్తున్నామనుకోండి.... ఆయనకు వంత పాడుతున్నారు.

(కాంగ్రెస్ సభ్యుల నుండి అభ్యంతరం)

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, ఈ లాంగ్వేజిని రికార్డులలోకి పోనిస్తున్నారా?.....పి.వి.నరసింహారావు గారు ఏం చేశారు...చెన్నారెడ్డి గారు ఏం చేశారు... వారేం చేశారు... వీరేం చేశారు... అటున్నారు. అసలు ఏ ఒక్క ముఖ్యమంత్రిని ఒక సంవత్సరం పాటైనా ఉండనిచ్చారా ఈ ఆంధ్ర ముఖ్యమంత్రులు? He should know as to what he is speaking. Let him confine to the subject. కాబట్టి ఒక పద్ధతి ప్రకారం డిస్కషన్ జరిగితే బాగుంటుంది. సభ సజావుగా జరగాలంటే రూలింగ్ పార్టీపై ఎక్కువ బాధ్యత ఉంటుందన్న విషయం గుర్తుంచుకుంటే మంచిది.Otherwise, extend for a day. Let us discuss on all aspects of Telangana.

శ్రీ ఆర్.ప్రకాష్ రెడ్డి: అధ్యక్షా, ఈ తెలంగాణా ప్రజలకు ఇపపుడు నేను గుర్తు చేయనవసరం లేదు. ఏ పార్టీ ఎంత అభివృద్ధి చేసింది.. ఏ నాయకుడు ఏ విధంగా అభివృద్ధి చేశాడు అన్న విషయాలు వాళ్లకు బాగా తెలుసు. ఈ జన్మ భూమి పుణ్యమా అని ప్రజలు వాస్తవాలు తెలుసుకోగలుగుతున్నారు. కాబట్టి నేను మళ్లీ ప్రత్యేకంగా గుర్తు చేయవలసిన అవసరం లేదు. అధ్యక్షా నేను ఇంతకుముందే చెప్పాను. నాకు ఈ తెలుగుదేశం ప్రభుత్వం మీద పూర్తి విశ్వాసముంది. గత 17 సంవత్సరాల నుండి చూస్తున్నాను. అభివృద్ధి కార్యక్రామాలలో కాని సంక్షేమ కార్యక్రమాలలో గాని ఎవరు ఏమి చేశారో ఎంత చేశారో అన్నది తెలుసుకోలేనంత అమాయకులు కారు తెలంగాణా ప్రజలు. కాని ఇంతకు ముందు వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారి పాలనలో తెలంగాణాను పూర్తిగా నిర్లక్ష్యం చేసి రాజకీయ లబ్ది పొందాలని వివిధ రకాలైన వ్యక్తులు వివిధ రకాలుగా వివిధ సందర్భాలలో చేసిన ప్రయత్నాలను తెలంగాణా ప్రజలు ఎన్నటికీ మరచిపోరన్న విషయాన్ని జ్ఞాపకం ఉంచుకోవలసిన అవసరముందని అన్ని పార్టీలకు చెందిన నా సహచర శాసనసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, మనందరికీ తెలుసు. మన రాష్ట్రం భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన నాటి నుండి మనందరం అన్నదమ్ముల లాగా కలిసి మెలిసి ఉన్నాము. అయితే ఒకటి వాస్తవం . ఆయా ప్రాంతాల నైసర్గిక స్వరూపాన్ని బట్టి కొన్ని ప్రాంతాలు ముందుగా అభివృద్ధి చెందాయి. దానికి నేను ఒప్పుకుంటాను. అయితే ఈ ప్రభుత్వం గత ఆరు సంవత్సరాల నుండి అభివృద్ధి చెందిన

ప్రాంతాలతో సమానంగా వెనుకబడిన ప్రాంతాలను కూడా అభివృద్ధి చేయడం జ్జరిగింది. ఇంతకు ముందు మాట్లాడిన గౌ.సభ్యులు తెలంగాణా అభివృద్ధి విషయంలో వెనుకబడిందని చెప్పారు. అదేవిధంగా ఆంధ్ర ప్రాంతంలోని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు వెనుకబడ్డాయి. అదేవిధంగా రాయలసీమ కూడా. నిన్ననే మనం చర్చించుకున్నాం రాయలసీమ జిల్లాల వెనుకబాటు గురించి. మరి రాయలసీమ అభివృద్ధి గురించి మరచిపోదామా?

ఈ రోజు వెనుకబడి వున్న అన్ని ప్రాంతాల అభివృద్ధి గురించి ఆలోచించవలసిన అవసరముంది. ఈ 610 జి.ఒ.కు సంబంధించి తగిన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. గతంలోనిర్లక్ష్యం చేయబడి వారు తప్పు చేశారని మనమూ తప్పు చేయకుండా గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకొని దానిని మరింత సమర్ధవంతగా అమలు జరపడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్న నమ్మకం నాకుంది. ఈ జి.ఒ. అమలు విషయంలో తెలంగాణా ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని వారిని తప్పుదారి పట్టించి రాజకీయ లబ్ది పొందాలన్న ఉద్దేశంతో అన్నదమ్ములను, భార్యాభర్తలను విడదీసే ప్రయత్నాలను తెలుసుకోలేని అమాయకులు కారు ఈ తెలంగాణా ప్రజలు అన్న విషయాన్ని గుర్తుంచుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ జి.ఓ. అమలు విషయమై ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలైన ఇంకా కొన్ని సెక్టార్లలో అనగా సింగరేణి కాలరీస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తదితర సంస్థలను కూడా ఈ జి.ఓ. అమలు పరిధి క్రిందకు తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ ప్రాంతంలోని ఉద్యోగాల గురించి ఒకరొకరు ఒక్కొక్కరకంగా మాట్లాడుతున్నారు. ఒకరు 50 వేలు అంటారు. మరొకరు 58 వేలు అంటారు. ఖమ్మం ప్రెస్ మీట్‌లో టి.ఆర్.ఎస్.నాయకులు మొత్తం రాష్ట్రంలో 58,920 అని, ఖమ్మంలో 10,342 అని చెబుతూ ప్రజలను వివిధ రకాలుగా కన్‌ఫ్యూజన్‌కు గురి చేస్తున్నారు. మా పార్టీ తెలంగాణా ఎమ్మెల్యేల తరఫున నేను డిమాండ్ చేసేది ఏమంటే ఈ 610 జి.ఓ. అమలు విషయంలో ఎవరెవరు ఏ మేరకు అమలు చేశారన్న వాస్తవాలు బయటకు వచ్చి ప్రజలకు తెలియాలంటే ఒక హౌస్ కమిటీ వేయవలసిన అవసరముందని విజ్ఞప్తి చేస్తున్నాను. లేకపోతే ఇతర రాజకీయ పార్టీలు తమ రాజకీయ లబ్ది కోసం తెలుగుదేశం పార్టీని బద్నాం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలంటే వాస్తవాలు ప్రజలకు తెలియాలంటే ఒక హౌస్ కమిటీ ద్వారా కాని లేకపోతే ఒక హైకోర్టు జడ్జి చేత కాని న్నినిజాలు బయటకు తీయించవలసిన అవసరముంది.

తెలంగాణా ప్రాంతానికి గోదావరి జలాలను కొన్ని కోట్ల రూపాయలతో తీసుకురావడానికి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను కూడా విస్మరించి రాజకీయ లబ్ది కోసం ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తూ అభివద్ధికి అడ్డుగా నిలుస్తున్న ఇలాంటి మేక తోలు కప్పుకొని పులిలా యాక్ట్ చేస్తున్న కొంతమంది రాజకీయ పార్టీల, నాయకులకు మరియు తెలంగాణా ప్రాంత ప్రజలకు వాస్తవాలు తెలియజెప్పడానికి ఒక హౌస్ కమిటీని వేయవలసిందిగామా పార్టీకి చెందినం తెలంగాణా ఎమ్మెల్యేల తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటు సెలవు తీసుకుంటున్నాను.

జైహింద్... జై జన్మభూమి....

శ్రీ ఆర్.పాపారావు (సిరిసిల్ల) : అధ్యక్షా, ఆ హౌస్ కమిటీకి అపోజిషన్ పార్టీకి చెందిన వారిని చైర్మన్‌గా నియమించండి.
మ 1.20

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఈరోజు ఎంతో ప్రధానమైన అంశంపైన చర్చకు మీరు అనుమతించారు. అన్ని రాజకీయ పార్టీల వారు వారివారి అభిప్రాయాలు చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తరపున చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ, టోటల్ హిస్టరీ అంతా చెప్పారు. ఏవిధంగా తెలంగాణా ఫార్మేషన్ జరిగింది, ఏవిధంగా దానికి అన్యాయం జరిగింది మొదలైన విషయాలన్నింటినీ

కూడా చెప్పారు. మాట్లాడిన మిగతా పెద్దలు కూడా ఈ నిరుద్యోగ సమస్యపైన, 610 జీఓ పైన, దాన్ని ఏవిధంగా సరిచేసుకోవాలనే విషయంపై డిబేట్ చేయడం జరిగింది.

అధ్యక్షా, ఇది ఒక సెంటిమెంటల్ ఇష్యూ . ఈ అంశం పైన రాష్ట్రంలో ఎజిటేషన్ వచ్చింది. దీనికి పరిష్కార మార్గం దొరకకపోతే రాష్ట్రం నుంచి విడిపోతామని చెప్పి ఉద్యమాలు వచ్చాయి. చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. కొన్ని రోజులు స్కూల్స్ అన్నీ మూసివేయబడ్డాయి. మేమందరమూ కూడా అప్పుడు స్టూడెంట్స్‌గా వున్నాం . చాలా ఉద్యమాలు జరిగి ఆ తర్వాత మళ్లీ అడ్జెస్ట్‌మెంట్సు చేసుకున్నారు. మళ్లీ ఉద్యమం వస్తే ఆ తర్వాత కొన్ని అగ్రిమెంట్సు వచ్చాయి. ఆ తర్వాత కొన్ని కమీషన్స్ వచ్చాయి. ఈవిధంగా అనేక రకాలైన పరిణామాలను మనం చూస్తూనే వున్నాం . దురదృష్టమేమంటా ఈ తెలంగాణా సాయుధ పోరాటం మొత్తం ప్రపంచ దృష్టినే ఆకర్షించింది. ఈ పోరాటాన్ని చైనాలో వచ్చిన సాయుధ పోరాటంతో పోల్చి చెప్పడం జరిగింది. అధ్యక్షా, ఆ తర్వాత వచ్చిన ఉద్యమాలను చూస్తే, రాష్ట్రంలో నక్సలిజం ప్రవేశించింది. ఎక్కడో శ్రీకాకుళంలో మొదలై ఈనాడు తెలంగాణా ప్రాంతంలో ఇది సెటిల్ అయింది. దీని మూలంగా ఈ ప్రాంత ప్రజలు ఇప్పటికీ సఫర్ అవుతున్నారు. నేను మాట్లాడితే రాజకీయం అంటారు గాని వాళ్ల (కాంగ్రెస్) నాయకుల పాలనలోనే తెలంగాణాకు అన్యాయం జరిగిందని ఒక ఉద్యమం లేవనెత్తారు. అప్పుడు చాలా ఉద్రిక్తత పెరిగింది. చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది ఎడ్యుకేషన్ పాడైపోయింది. చాలా సన్నివేశాలు జరిగాయి, ఏదో ఒక విధంగా, ఏదో ఒక రూపంలో ఈ ప్రాంతంలో అన్‌రెస్ట్ వస్తోంది. ఇది వాస్తవం . ఈ వాస్తవాన్ని గ్రహించి దాన్ని ఏవిధంగా సాల్వ్ చేసుకోవాలన్నదే మన ముందున్న సమస్య . ఈ ప్రాంతానికి సంబంధించి గతంలో వున్న ప్రభుత్వ కాలంలో బేసిక్ ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ లేక, కనీస అవసరాలు లేక అణగద్రొక్కబడి వుండడం, బేసిక్ ఫండమెంటల్ రైట్స్ కూడా లేకుండా పోవడం తదితర కారణాల వల్ల ఈ తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి నోచుకోకుండా పోయింది. జియోగ్రఫికల్ కండిషన్స్ కూడా ఈ ప్రాంత వెనుకబాటుతనానికి కారణాలై కూర్చున్నాయని మనవి చేస్తున్నాను. ఈ ప్రాంత అభివృద్ధి గురించి, ఈ ప్రాంతాన్ని ఏవిధంగా పూర్తి స్థాయిలో ముందుకు తీసుకెళ్లాలనే విషయంపై ప్రతి ఒక్కరూ గుండె మీద చేయి వేసుకుని, మనసు పెట్టి ఆలోచించి చర్యలు తీసుకుని వుంటే ఈ రోజు ఇక్కడ దానిపై చర్చ వుండేదే కాదు.

ఈ ప్రాంతంలో అక్షరాస్యత లేదని మొదటి నుంచీ చెబుతూనే వున్నాం . అక్షరాస్యతను ఇంప్రూవ్ చేయడానికి ఎవ్వరూ ప్రయత్నించలేదు. ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగాలు కూడా సరిగా వుండేవి కావు. మొదటి నుంచీ ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. మా చిన్న నాటి కాలంలో మా తల్లిదండ్రులు ఎప్పుడూ చెప్పేవారు, మంచిగా చదువుకో, ఉద్యోగాలు వస్తాయి బాగు పడతావు అని చెప్పేవారు. ఆవిధంగా ఎంకరేజ్ చేస్తూ వచ్చినప్పటికీ లిటరసీ పెరగలేదు. నేను కొత్తగా జిల్లా పరిషత్‌కు ఛైర్మన్‌గా ఎన్నికైన తర్వాత మొదటసారి నేను ఒక గ్రామానికి వెళ్లాను, ఆ గ్రామంలో ఒక ఎస్.సి. హాస్టల్ శాంక్షన్ అయింది, అప్పుడు ఆ గ్రామస్తులందరినీ పిలిచి హాస్టల్ కట్టడానికి అందరూ సహకరించాలని కోరితే, This experience I never forget in my lifie time, అక్కడికి వచ్చిన గ్రామస్తులు నాతో ఏమన్నారంటే, ఏమయ్యా, చాలా బాగా కొత్తగా ఛైర్మన్ అయి వచ్చావు, వీళ్లందరినీ(పిల్లలను) హాస్టల్‌లో చేరిస్తే ఇక మా పనులు ఎవరు చేస్తారన్నారు. This is the situation of the Telangana people. చదువు లేక, వసతి లేక ఎంతో బాధపడుతున్న ఆ ప్రాంతంలో ఏవో నాలుగు ఉద్యోగాలు ఆ ప్రాంతానికి వస్తాయనుకుంటే, ఆ ఉద్యోగాలను ఇవ్వమని కోరడం వారి నైతిక హక్కు అని , ఇది ఎవ్వరూ కూడా కాదనలేరని తెలియజేస్తున్నాను. ఏ ఒక్కరికీ ఉద్యోగం లేదు, రకరకాలైన బాధలు పడుతూ చాలా సందర్భాలలో చాలా విషయాలపై ఉద్యమాలు చేయడం జరిగింది. హైదరాబాదుకు సరౌండింగ్‌లో వున్న మేము మా జిల్లా పరిస్థితి చెబుతున్నాం . 42శాతం నాన్ లోకల్స్ వున్న విషయాన్ని ఆనాడు ఎవ్వరూ గుర్తించలేదు. Nobody discovered it. I discovered it in 1987. I have objected to it in 1987 itself. ఏదో అన్యాయం జరుగుతోందని చెప్పి మేము ఆనాడు Six point formula అమలును మేము స్టడీ చేశాం . ఈవిధంగా ఈప్రాంతంలో అన్యాయం జరుగుతోందని చెప్పి నేను ప్రభుత్వానికి వ్రాశాను. ఈనాటి వరకు Six point formula

అంటే ఏమిటి? అందులో ఏముంది? 610 జీ.ఓ.లో ఏముంది? 20శాతం రిజర్వేషన్ అంటే ఏమిటో చాలా మందికి తెలియదు. ఏదో రాజకీయాలు మాట్లాడుతున్నాం తప్ప వాస్తవాల్లోకి వెళ్లి, సమస్యలుంటే పరిష్కారం చేయాలనే చిత్తశుద్ధితో ఎవ్వరూ కూడా ప్రయత్నం చేయలేదని తెలియజేస్తున్నాను. We never tried sincerely. ఈరోజు నేను మాట్లాడితే కాంగ్రెస్ వాళ్లకి కోపం రావచ్చు, రాజకీయం మాట్లాడుతున్నానని అనవచ్చు. వారి పీరియడ్‌లోనే దీన్ని నెగ్లెక్ట్ చేశారు, మహానుభావులు మీరు చేసిన చరిత్రే ఇది.

అధ్యక్షా, ఇప్పటికే 1.30 అయింది. ఒక రోజంతా తెలంగాణా ప్రాంతం డెవలప్‌మెంటు మీద చర్చ పెట్టాలి. తెలంగాణా అభివృద్ధి విషయంపై ప్రతిసారీ వాళ్లు సవాలు విసురుతున్నారు. ఇదే శాసనసభలో ఆవిషయంపై ఒకనాడంతా చర్చించాలి. ఎవరి పీరియడ్‌లో ఏమి చేశారు? ఎవరు అన్యాయం చేశారు? ఎవరు న్యాయం చేశారు? అన్యాయం జరిగితే అది ఏవిధంగా సరిచేయబడింది? వీటన్నింటిపై చర్చ జరగాలి. వీటన్నింటినీ తెలుసుకునే హక్కు తెలంగాణా ప్రజలకు వుందని మనవి చేస్తున్నాను. ఏ పీరియడ్‌లో పొరపాట్లు జరిగాయి, వాటిని సరిదిద్దడానికి ఎవరు ప్రయత్నం చేశారు అనే విషయాలను ఈ ప్రాంత ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నాను.

610 జీ.ఓ. చూస్తే, దీనికి సంబంధించి చాలా వాయిలేషన్స్ జరిగాయి. I agree. పొరపాట్లు జరిగాయి. ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు టిఎన్‌జీఓ నాయకులు వచ్చి ఉద్యోగ నియామకాలలో మా ప్రాంతానికి అన్యాయం జరిగిందని చెప్పి ఒక రెప్రజెంటేషన్ ఇస్తే ఆయన ఒక్క నిముషం కూడా ఆలోచన చేయకుండా, ఏవిధంగా అన్యాయం జరిగిందో పరిశీలించి సరిచేయండని అధికారులకు చెప్పి 610 జీ.ఓ. ను జారీ చేయడం జరిగింది. అధ్యక్షా, బేసికల్‌గా 1975లో ఈ ప్రాంతానికి ముల్కీ వుండేది. I myself had a Mulki Certificate. స్కూల్ టైమ్సులో ఈ ముల్కీ సర్టిఫికేటును తెచ్చుకునే వాళ్లం . ఇప్పుడు ఆ ముల్కీ పోయింది, ఆ తర్వాత ఎటువంటి పరిణామాలు వచ్చాయో I don't want to go into depth, I don't want to open it now. జరిగిందేదో జరిగింది, ఆ సదరు జీ.ఓ. ను ఈరోజు ఏవిధంగా అమలు చేస్తున్నామనే విషయం గురించి ఆలోచించాలి. అధ్యక్షా, ఎవరైనా నాలుగు సంవత్సరాలు ఒక ప్రాంతంలో కంటిన్యూగా నివసిస్తే లోకల్ క్యాండిడేట్ అయిపోతున్నాడు. 1975లో ఆరోజు ఒక డెసిషన్ తీసుకున్నారు. ఆరోజు వరకు ఆప్షన్స్ ఇవ్వమని ఎంప్లాయిస్‌ను కోరారు. ఆప్షన్స్ ఇచ్చిన తర్వాత 5,6 జోన్లలో against their wishes 40వేల మందికి పోస్టింగ్ ఇచ్చారని ఎన్‌జీఓ నాయకులు ఐడెంటిఫై చేశారు. దాన్ని రెక్టిఫై చేయాలని ఎన్.టి.ఆర్‌గారు చెప్పారు.
మ. 1.30

దానిని వెరిఫై చేయమని, 610 జిఓ ప్రకారం రెక్టిఫై చేయాలని ఎన్‌టి రామారావుగారు అన్నారు. 75లో పల ఆప్షన్సు ఇచ్చారు. ఎవరెవరు ఎలా ఇచ్చారని ఫాలోఅప్ చేసిన పాపాన పోలేదు.ఆ తరువాత మరల రెండు బేసిక్స్ వచ్చాయి. 75లోపల ఏ క్యాడర్‌లో జనరలైజేషన్ జరిగింది? ఏ క్యాడర్‌లో లోకలైజేషన్ జరిగింది? ఏక్యాడర్ ఎలా మెయింటెయిన్ చేయవలసి ఉందో, , రకరకాల అప్‌గ్రేడేషన్సు పే కమిషన్సు వచ్చాయి. శాలరీ పెరిగింది. శాలరీ పెరిగినప్పుడు ఆ పోస్టును అప్‌గ్రేడేషన్ చేశారు. The spirit of the Six Point Formula never agrees for that. ఆరోజు వారు జూనియర్ అసిస్టెంట్సుగా జీతం తీసుకున్నారు. కాబట్టి సడన్‌గా నెక్స్ట్ పోస్టు పర్సెంటేజ్ మార్చారు. దానిలో మరల కొంతవరకు డిస్టార్షన్సు వచ్చాయి. దానిని సరిచేయాలి. దానికి సంబంధించి లోతుగా వెళ్లాలని కోరుతున్నాను. అదే విధంగా 20 శాతం, 30 శాతం, 40 శాతం రిజర్వేషన్సుఉన్నాయి. వీటి గురించి చాలామందికి అవగాహన లేదు. ఈ ఫండమెంటల్ ఇష్యూపైన కూడా జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఫైట్ చేశాము. మొన్న రిజర్వేషన్ ఇష్యూలో క్యాబినెట్‌లో మాట్లాడినప్పుడుఈ విషయం గురించి, ఇంజనీరింగ్ కాలేజి స్టూడెంట్సు విషయం వచ్చింది . ది సేమ్ సఫరర్స్ 610 జిఓలో రెక్టిఫై చేయడానికి జనరలైజేషన్ రిజర్వేషన్ 20 శాతం ఎలా ఇంటర్‌ప్రిట్ చేశారో ఆ పద్ధతిలో వీకర్ సెక్షన్సు సఫర్ అయ్యారని తెలియచేస్తున్నాను. The same methods they have adopted for weaker

sections also. Finally, we suffered. 20% reservation is there for non-locals. It is wrong. It is open category. ఎస్‌సిలు, బిసిలు సఫర్ అయ్యారు. మొన్న దాని మీద మరల రెక్టిఫై చేశాము. మూడువేల మందికి వీకర్ సెక్షన్సు పిల్లలకు ఓపెన్ క్యాటగిరీలో సీట్లు దొరుకుతున్నాయని తెలియచేస్తున్నాను. ఓపెన్ క్యాటగిరీలో లోకల్ మరియు నాన్ లోకల్ They are also eligible for competition. Then, they must start reservation. ఆ విధంగా చాలా డిపార్ట్‌మెంట్సు ఫాలో కాలేదు. నేను బిఎస్‌సిలో ఉన్నప్పుడు I started responding on it and many of the people are given. Finally, I went to the APPSC. ఆ రోజులలో ఎపిపి ఎస్‌సికి వెళ్లితే వారు చెప్పిన పద్ధతి కన్‌విన్స్ చేయలేకపోయాను. దీనిలో ప్రాక్టికాలిటీస్ ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి. దాని లోతుగా వెళ్లి ప్రయత్నం కాని, అర్థం చేసుకునే ప్రయత్నం కాని ఎవరూ సిన్సియర్ గా చేయలేదని తెలియచేస్తున్నాను. క్రిటికల్‌గా ఉంటుంది. లాస్ట్‌టైమ్ మా వద్దజరిగిన డిఎస్‌సిలో లోకల్ పీపుల్ దొరకలేదు. ఒక్కరిని కూడా నాన్ లోకల్ లేకుండా చాలా పకడ్బందీగా వాటిని ఫిలప్ చేశాము. నేను అనకూడదు, పెద్ద మనిషి చనిపోయాడు, అనకూడదు కాని చెన్నారెడ్డిగారు రెండవసారి ముఖ్యమంత్రిగా అయిన తరువాత He also started giving orders. మా జిల్లాలోని పోస్టులు వేరేవారితో ఫిలప్ కావడం జరిగేది. ఆవిషయం ఎన్.టి.రామారావుగారి దృష్టికి తీసుకువెళితే, దానిని స్టాప్ చేయమని ఇమ్మీడియట్‌గా ఆర్డర్స్ ఇచ్చారు. మా జిల్లాలో ఏదైనా పోస్టు వస్తే వేరే వారితో ఫిలప్ చేయడం జరిగితే, దానిని ఎన్.టి.రామారావుగారి దృష్టికి తీసుకువెళితే, దానిని స్టాప్ చేయమని ఇమ్మీడియట్‌గా ఆర్డర్స్ ఇచ్చారు. గవర్నమెంట్‌కి ఉండే ఎక్స్‌టర్నల్ సిట్యుయేషన్ ఒక జిల్లా నుంచి ఇంకొక జిల్లాకు, ఒక జోన్ నుండి ఇంకొక జోన్‌కు మార్చడం మంచి పద్ధతి కాదు. మిత్రులు ఒవైసీగారు మెన్షన్ చేసినట్టు బీబీనగర్‌లో కాని, We stopped in Ranga Reddy district. They started coming to other districts. ఆవిధంగా స్టాప్ చేసేడానికి ప్రయత్నం చేశాము. ఆ విధంగా ఎక్కడికక్కడ నిలుపుకుంటూ రావడానికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేశాము. ఇది తప్ప రాజకీయ ం కాదు. ఇది ఒక బ్రతుకుదెరువు సమస్య. సిన్సియర్ ఎఫర్ట్స్ పెట్టమని మీ అందరికీ తెలియచేస్తున్నాను. దీనిలో 3, 4 పాయింట్ల మీద క్లారిటీ రావలసిన అవసరం ఉంది. దాని కోసం మొన్న జరిగిన సమావేశంలో వీటి మీద చాలా చర్చలు చేశాము. గౌరవ ముఖ్యమంత్రిగారికి అయామ్ థాంక్‌ఫుల్ టు హిమ్. He gave a lot of opportunities to us. మీరు ఈ ప్రాంతవాసులు కాబట్టి గిర్‌గ్లానీ గారితో మీరే డిస్కస్ చేయండని అన్నారు. దాని మీద మీరు వెళ్లి మాట్లాడండి, మనకు చెడ్డపేరు అనవసరమండి. ఎవరు వచ్చినా సరే. గవర్నమెంట్ అనేది ఒక పెద్ద సముద్రం . దీనిలో అనేక డిపార్ట్‌మెంట్సు ఉన్నాయి. We are unable to get information from the departments. ఏ గవర్నమెంటులో అయినా డిపార్ట్‌మెంట్సు అనేవి ఐరావతం లాంటివి. Then, we circulated the format. జనవరి లోపల ఇవ్వకుంటే శాలరీ కూడా ఇవ్వమనే కండిషన్ పెట్టవలసి వచ్చిందని పరిస్థితి అంత దూరం వరకు వచ్చిందని తెలియ చేస్తున్నాను. ఒక ఫార్మేట్‌కూడా అడిగాము. ఫార్ములా అడిగాము. దాపరికం చేయవలసిన అవసరం లేదు. అది కూడా ఎడ్యుకేషన్‌లో ఎంప్లాయ్ ఎక్కడెక్కడ చదివాడనే డౌట్ వచ్చింది. ఆ డౌటు మీకంటే మాకే ముందు వచ్చింది. మీకు ఈ రోజు డౌట్సు వచ్చాయి. రాజకీయంగా ఇంకో అంశం లేదు కనుక ఇది పట్టుకోండి. రాజకీయాలలో ఏదో సాధించుకుందామని మీరు అనుకుంటున్నారు. 1975లో జనరలైజేషన్ వచ్చినా ఎస్‌పిఎఫ్ వచ్చిన తరువాత 1978లో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యారు. రాష్ట్రంలో పెద్ద ఉద్యమం లేపి, మీరు అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయ్యారు. జనరలైజేషన్‌లో ఈ విధమైన ఇన్ఫర్మేషన్ రాష్ట్రాలతో ఈ విధంగా నలభై వేల మంది. ఆ రోజు ఒక జోన్ నుండి ఇంకొక జోన్‌లో వచ్చారని ఆయన ఎందుకు కనుక్కోలేకపోయారు? ఆనాడే సరిచేసినట్లయితే, పదహారు సంవత్సరాల తరువాత, ఈనాడు ఈ శాసనసభలో ఎందుకు చర్చ జరిగేది? ఇప్పటికి ఎంతోమంది రిటైర్ అయ్యారు. రకరకాల సమస్యలు వచ్చాయి. 75లో జనరలైజేషన్ అలాట్‌మెంట్ జరిగిందా? లేదా? అని తెలుసుకునే అవకాశం ఆ రోజు మీకుంది. 78లో ఈ గవర్నమెంట్ 75లో తెలంగాణా ఉద్యమం చేసిన నాయకులు ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భం . ఆ రోజు ఎందుకు సరిచేయలేకపోయారు? అని మిమ్ములను అడగదలచుకున్నాను. 85లో 610 జిఒ వచ్చిన తరువాత కొన్ని ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో, కొన్ని డిపార్ట్‌మెంట్సులో సరి చేశారు. మరల చెన్నారెడ్డిగారు 89లో ముఖ్యమంత్రి అయ్యారు. మీరంతా పెద్ద మనుష్యులు అంతా క్యాబినెట్‌లో ఉన్నారు. అప్పుడెందుకు ఇన్ఫర్మేషన్ తెప్పించలేకపోయారు? ఎందుకు సరి చేయలేక పోయారు. ఒక రాత్రికి రాత్రి, ఈనాటికి ఈనాడు ఎవరో ఒకరు బజారులో వెళ్లినంత మాత్రాన ఉత్పన్నమైన సమస్య కాదని

తెలియచేస్తున్నాను. తెలంగాణాకు మీ పిరియడ్‌లో అన్యాయం జరిగింది. అన్ని విధాలుగా దోపిడి జరిగింది. అన్ని విధాలుగా తెలంగాణాను సర్వనాశనం చేశారు. ఈరోజు మీరు మాట్లాడితే ఎలా? ఎంతైనా చిత్తశుద్ధితో కొంత ప్రయత్నం చేస్తున్నాము, చేయడమే కాదు, 85లో ఎన్.టి.రామారావుగారు వచ్చిన తరువాత ఈ ప్రాంతాన్ని చైతన్యవంతం చేశాము. ఈ ప్రాంతానికి సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచాలని చిత్తశుద్ధితో మహానుభావుడు ఆయన ప్రయత్నం చేశాడు. ఈ రోజు మేము మంచి ఎడ్యుకేషన్ ఇప్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో బెస్ట్ మెడికల్ ఫెసిలిటీస్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. మేము వచ్చిన తరువాత ఇరిగేషన్ ఫెసిలిటీస్ ఎక్కువ చేశాము. మీ పిరియడ్‌లో ఏమి జరిగిందో, మా పిరియడ్‌లో ఏమి జరిగిందో చర్చ జరగాలి. కాకపోతే టైమ్ సరిపోవడం లేదు. దానికి ఒప్పుకుంటాము. ఇంకా చేయవలసిన అవసరం ఉన్నది. మేము ఏదో అన్యాయం చేశాము, మీరేదో సత్యహరిశ్చంద్రులులాగ మాట్లాడితే ఎలా? అన్ని కార్యక్రమాలు చేసింది మీ మహానుభావులు, మీకు ఎక్కడిది అధికారం అడగడానికి? If you permit me I will quote all the details. The Congress Party has no moral right to talk about Telangana. రాష్ట్రం మొత్తం ఫార్మ్ అయిన తరువాత ఈ ప్రాంతానికి ఎవరి పిరియడ్‌లో ఎంత అన్యాయం జరిగిందో డిబేట్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియ చేస్తున్నాను.
మ.1 .40

గౌరవ ముఖ్యమంత్రిగారు – మేమందరం కూడా, ఆ సందర్భంలో ఆలోచించాము . ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ . కాబట్టి అనుమానం వుండాల్సిన అవసరం లేదు . సిక్సుపాయింటు ఫార్ములా కోసం ఆ విధంగా 610 జీవో అమలుకు హౌసు కమిటికి ఒప్పుకోండి? ఎవరు ఏ విధంగా చేశారు? ఎట్లా చేయాలి . ఏ ఇన్‌ఫర్‌మేషన్ కావాలి , అన్ని వివరాలు నేను తెప్పించడానికి ఈ ప్రభుత్వం సిద్దంగా వుంది . రాజకీయాలు శాశ్వతం కాదు . ప్రజానీకానికి అన్యాయం జరిగితే, ఒక్క రోజు కూడా రాజకీయంలో వుండము . పదవుల కోసం ప్రాకులాడాల్సిన అవసరం లేదు . సిన్సియర్‌గా ప్రయత్నం చేస్తున్నాము . మన పరిస్థితులు మన చేతుల్లో వుండకపోవచ్చు . యంత్రాంగం, సిస్టమ్‌లో అలా చేయకపోతే అన్యాయం జరిగితే ఊరుకునే పరిస్థితి లేదు . ఒప్పుకునే పరిస్థితి లేదని తెలియచేస్తున్నాను . నా గొంతులో ప్రాణం ఉన్నంతవరకు ఈ ప్రాంతంలో అన్ని ప్రాంతాలతో సమగ్రంగా అభివృద్ధి సాధించి తీరుతాము . న్యాయం చేస్తామని, ఎలాంటి పద్ధతులకు అయినా సిద్ధమేనని మీద్వారా తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ జె .సి . దివాకర్‌రెడ్డి (తాడిపత్రి) : మంత్రిగారు హౌసు కమిటి వేయడానికి ఒప్పుకున్నారు . రాయలసీమలో కూడా జరిగిన అవకతవకల గురించి కూడా ప్రస్తావన చేయవలసిన అవసరం వుంది . ఆ ప్రాంతానికి హౌసు కమిటి రావాలి . అది వస్తుందా లేదా చెప్పండి?

శ్రీ గద్దె బాబూరావు : అధ్యక్షా, శ్రీ దివాకర్ రెడ్డిగారు చెప్పింది సమంజసమే . వెనుకబడిన రాయలసీమ, ఉత్తర కోస్తా ఆంధ్రలో – శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపటం కాకుండా ఆంధ్రలో వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి కాబట్టి, అన్నిటికి హౌసు కమిటిలు వేయండి?

(మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు .)

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : శ్రీ దివాకర్ రెడ్డిగారు అనుభవం వున్న వ్యక్తి అధ్యక్షా . నాకు అర్థం అయినకాడికి సిక్సుపాయింటు ఫార్ములా ఏ విధంగా అమలు చేయాలి? సిక్సు పాయింటు ఫార్ములా నాట్ ఓన్లీ కన్‌ఫైన్డ్ టు ఎనీ రీజియన్ .

సిక్సుపాయింటు ఫార్ములా ఏ విధంగా అమలు చేయబడింది, ఎక్కడ అన్యాయం జరిగింది అనే దానిపై రావాలి . ఆ విధంగా వేసుకోండి? ఆ విధమైన రిఫరెన్సుతో పెట్టుకోండి?

The Six Point Formula is not confined to any region. We are requesting the samething. I think everybody is requesting the samething.

ఆ విధమైన హౌసు కమిటిని వేసుకొని చర్చించుకుంటె అభ్యంతరం లేదు . మీరందరూ మెంబర్సుగా వుండండి?

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా ......

MADAM SPEAKER: What do you want to say?

శ్రీ డి. శ్రీనివాస్ : ఒక విషయం నాకు అర్థం కావడం లేదు . ఇప్పుడు మినిష్టరుగారు చర్చకు జవాబు చెప్పినట్లా? ముఖ్యమంత్రిగారు హౌసులో వున్నారు . బహుశః ముఖ్యమంత్రిగారి తరఫున సర్వీసెస్ మీద రిప్రజెంట్ చేస్తున్న మంత్రిగారున్నారు . ముఖ్యమంత్రిగారు కూడా వున్నారు . ఇద్దరు వుండగా, శ్రీ టి . దేవేందర్ గౌడ్‌తో జవాబు చెప్పించారు అంటె,

(ఇంటరప్షన్స్)

SRI K. VIDYADHARA RAO: Madam Speaker, I am on a Point of Order.

SRI D. SRINIVAS: I cannot object. How can there be a Point of Order?

SRI K. VIDYADHARA RAO: Why not? The Chief Minister is there and he will reply to the debate. స్పీకరుగారి రూలింగును వక్రీకరించి మాట్లాడడం సమంజసం కాదు . 610 పై ప్రతిపక్షాలు మాట్లాడిన దానికి ఈనాడు తెలుగు దేశం పార్టీలో జవాబు చెప్పారా అనడం, జిఎడి. సర్వీసెస్ మంత్రిగారు వున్నారు-- వారిని చెప్పమనండి? హోం మినిష్టరుగారు మాట్లాడారు అని అనడం సమంజసం కాదు . ఇది ఆన్సర్ కాదు . గవర్నమెంటు తరఫున మాట్లాడారు . The Chief Minister will give reply.

శ్రీ డి . శ్రీనివాస్: మేము తప్పు పట్టడం లేదు. లైటర్ వీన్‌లో ఆబ్జర్‌వేషన్ చేశాము . దానికి నేను ఏమి అనలేదు . నేను అడిగింది ఏమిటి? హోం మినిష్టరుగారు జవాబు ఇచ్చినట్లు అనుకోవాలాయని అడిగాను . ఒకవేళ జవాబు ఇస్తే క్లారిఫికేషన్ అడుగుతాము . ఒక విషయం చెప్పుతున్నాను అధ్యక్షా I would like to make it amply clear to this august House. అది కాంగ్రెసు కాని, తెలుగుదేశం కాని, ఏ ముఖ్యమంత్రి అయినా గాని, ఏది అయితే అన్యాయం ఈ ప్రాంతానికి జరిగిందో దానిని రెక్టిఫై చేయాలని కోరుతున్నాను .

(ఇంటరప్షన్స్)

శ్రీ కడియం శ్రీహరి: మేమూ అదే చెపుతున్నాము . .....

శ్రీ డి. శ్రీనివాస్ : మంచి మాటలు కూడా అర్థం కాకపోతే ఎట్లా? మంత్రులు కూడా అడ్డు పడితె ఎట్లా? ఈ సందర్భంలో నేను ఒక విషయం మాత్రం చాలా క్లియర్‌కట్‌గా చెప్పదల్చుకున్నాను . ఎవరు తప్పు చేసినా, ఎవరు ఒప్పు చేసినా, ఫైనల్‌గా బాధ్యత అనేది ఈ రోజు ఉన్న ప్రభుత్వంపై వుంటుంది . మీరు కావచ్చు, మేము కావచ్చు . ఎవరు అయినా కావచ్చు . మా వల్ల తప్పు అయితే మేము తప్పకుండా ఒప్పుకుంటాము .

(ఇంటరప్షన్స్)

1956 నుంచి తెలుగుదేశం ప్రభుత్వం వుందని చెప్పడం లేదు . కాంగ్రెసు పార్టీ వారు బాధ్యులు అందులో అనుమానం ఏమీ లేదు . ఈరోజు ప్రాంతీయతత్వాన్ని, అన్యాయాన్ని, ఆ ప్రాంతంలో వున్న యువకులు, సర్వీసెస్ మాత్రమే – 610 జీవో గురించి డిస్కస్ చేయడం జరిగింది . ఒక విషయం మాత్రం నేను అడుగుతున్నాను . I would like to make it very, very clear that on behalf of the Congress Party తెలంగాణా పారీకి జరుగుతున్న అన్యాయానికి 40 మంది శాసనసభ్యులు ఒకే కంఠంతో స్పందిస్తున్నారు . ప్రతి ఇష్యూ మీద స్పందిస్తున్నారు . ఎలాంటి అనుమానం లేదు .

(ఇంటరప్షన్స్ )

అధ్యక్షా, నేను ఒక మాట క్లియర్ చేస్తున్నాను . రాగద్వేషాలు లేకుండా, రాష్ట్ర సమస్య వచ్చినప్పుడు ఐక్యమత్యంతో స్పందిస్తున్నాము అధ్యక్షా .... గిర్‌గ్లాని అన్నారు . మీరు ఆ స్థానంలో వుండగానే వెనుకబడిన ప్రాంతాల గురించి డిస్కషన్ చేస్తూ, 610 జీవోను అమలు గురించి అడగడం .... కమిషన్ వేసింది అన్నారు . వి ఆర్ థ్యాంక్‌ఫుల్ టు హిం . ఆ కమిషన్‌తో ప్రభుత్వం సహకరించకపోతే ఏమి లాభం? హౌసు కమిటి ప్రభుత్వ పరంగా హోం మినిష్టరుగారు సూచించారు . చాలా సంతోషం . హౌసు కమిటి వేస్తూ, సిక్సుపాయింటు ఫార్ములా అన్నారు. The Six Point Formula pertains to the whole State. It protects the services throughout the State. 610 జీవో 1985లో ఇచ్చి, 1986లో మార్చి 31 లోపల ఇంప్లిమెంటు చేస్తామన్నారు . అది గుర్తించాలని చెప్పుతున్నాను . ఆ జీవో ఎన్‌టి. రామారావుగారు ఇచ్చారు . వారి ఆత్మకు గౌరవం, శాంతి కలుగాలంటె, దానినితొందరగా ఇంప్లిమెంటు చేయాలని కోరుతున్నాను .

మ. 1.50

హౌస్ కమిటీ వేశారు. ఎంత ఎమోషనల్ ఇష్యూ ఇది? కనుక నాన్ బి.జె.పి మెంబర్‌ని కమిటీ ఛైర్మన్‌గా వెయ్యాలి. సర్వీసెస్‌కు సంబంధించి మాత్రమే కాకుండా తెలంగాణాకు కావలసిన డెవలప్‌మెంటల్ ఇష్యూస్ కూడా చూడాలి. 1950 నుంచీ ఎంత వరకూ చేశారో ప్రపోర్షనేట్‌గా చూడడానికి సిద్ధంగా ఉన్నాము. ఎవరు ఎక్కువ పని చేస్తే వారిని అభినందిస్తాము. తక్కువ పని చేసిన వారిని తప్పుపడతాము. ప్రజలకు నివేదిక సమర్పించవలసిన అవసరం ఉంది. కనుక ఆ రకంగా హౌస్ కమిటీని వెయ్యడానికి సిద్ధంగా ఉన్నారా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, శ్రీనివాస్ బుద్ధి మాత్రం పోదు. ఎంతసేపూ బి.జె.పిని తప్పుపట్టి మాట్లాడడం తప్ప మరొక సబ్జెక్ట్ మాట్లాడడం తెలియదు. ఆయని సీనియర్ మెంబరే కానీ ఏం చేస్తాం? నేను ఇంతకు ముందు మాట్లాడాను. 610 జి.వొ సందర్భంలో 6 పాయింట్ ఫార్ములా విషయంలో అవసరం లేదని, అవుట్ డేటెడ్ అయిందని, దాని విషయంలో 1993లో కాంగ్రెస్ వారు అధికారంలో ఉండగా జి.వొ తీశారా? దానికి సంబంధించి 6 పాయింట్ ఫార్ములా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు పంపారా అంటే సమాధానం చెప్పలేదు. సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఈ మిగతా వివరాలు ఎప్పటికి ఇస్తారు? వన్ మ్యాన్ కమిషన్‌కు ఎప్పుడు ఇస్తారు? మాకు ఎప్పుడు ఇస్తారు? కమిషన్‌కు, హౌస్ కమిటీకి లింక్ పెట్టే విధంగా ఉండరాదు. ఎవరికి ఇచ్చే స్టాటస్టిక్స్ వారికి ఇవ్వాలి. హౌస్ కమిటీ కావాలంటే డీటెయిల్డ్‌గా పోవచ్చు. అవసరమయితే క్రొత్త వాటి మీద కూడా పోవచ్చును. దానికీ, దీనికీ లింకేజి చేసి అదీ, ఇదీ కూడా పని చెయ్యకుండా చెయ్యవద్దు. హౌస్ కమిటీ వేసినందుకు సంతోషం. స్పెసిఫిక్‌గా 610

జి.వొ, మిగతా జి.వొలు, కాంగ్రెస్ వారు రికమెండ్ చేసినవి, ఎందుకు 6 పాయింట్ ఫార్ములా అవుట్ డేట్ అని వ్రాశారు, అప్పుడు ఎందుకు చర్చకు వచ్చింది అనేవి ప్రజలకు తెలియాలి. అవి కూడా ఇంక్లూడ్ చేస్తే బాగుంటుంది. నేను అడిగిన విధంగా ప్రభుత్వం స్పందించాలి.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రిగారు చాలా విషయాలు ఆందోళనతో చెప్పారు. నేను కేటగారికల్‌గా అడిగాను. ఉద్యోగ అవకాశాలకు సంబంధించి 610 జి.వొ అమలు కాలేదు. దాని వల్ల తెలంగాణా ఉద్యోగస్థులకు అన్యాయం జరిగింది అనేది వాస్తవం అని అన్నారు. ఈ ఫేజ్-11, ప్రపంచ బ్యాంక్ యాక్షన్ ప్లాన్ ప్రకారం,నిజాం షుగర్స్ అజంజాహి మిల్స్ మూసివేయబోతున్నారు. దీని వల్ల తెలంగాణా ప్రాంత ఉద్యోగాలు పోతాయి. ముఖ్యమంత్రిగారు ప్రకటన చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, ఉన్న ఉద్యోగాల సంగతేమిటి?

శ్రీ నోముల నర్సింహయ్యః ఉన్న ఉద్యోగాలను తగ్గించడంతో పాటు ఉద్యోగ అవకాశాల విషయంలో చెప్పాను. పొరపాటయితే మాట వెనక్కి తీసుకుంటాను. వెనుకబాటుతనం గురించి ఈ మాట చెప్పాను. నిజాం షుగర్స్‌ను, అజంజాహి మిల్స్‌ను మూత వెయ్యకుండా చూడండి. హౌస్ కమిటీ అన్నారు. అపోజిషన్ ద్వారా వెయ్యండి. అపోజిషన్ మెంబర్స్ ఎక్కువ ఉండేట్లు చెయ్యండి. ప్రత్యేక దృక్పథంతో పని చెయ్యాలని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, there should be specific terms of reference for the House Committee. In the opinion of our party, it should go into the non-implementation of Six Point Formula and G.O.No.610. That should be proper terms of reference. Let us examine all these things. The discussion took place was on non-implementation of G.O.No.610. Interim report was submitted by the one man Commission. Let us have the terms of reference, so that it will help the House Committee. Concrete suggestions will come if the House Committee is constituted with the Hon'ble Members of the august House.

శ్రీ కె. చంద్రశేఖర రావుః అధ్యక్షా, మంత్రిగారు దేవేందర్‌గౌడ్‌గారు చర్చకు సమాధానం ఇస్తూ, తెలంగాణాకు జరిగిన అన్యాయం గురించి ఒప్పుకున్నారు. హౌస్ కమిటీ వేసి నిజానిజాలు బయటకు తీసి జరిగిన నష్టానికి న్యాయం చెయ్యడం కోసం ప్రయత్నించడం చాలా సంతోషం. చాలా పాజిటివ్‌గా వచ్చారు. గవర్నమెంట్ డెసిషన్‌ను నేను ఆహ్వానిస్తున్నాను. నేను కోరేది ఒకటే. ఒవైసీగారు చెప్పారు. హౌస్ కమిటీ వేస్తే ఆటోమేటిక్‌గా గిర్‌గ్లానీ కమిటీ వస్తుంది. కమిషన్ పేరలల్‌గా పని చెయ్యడం ఉండదు. గవర్నమెంట్ హౌస్ కమిటీకి అగ్రీ అయింది. హౌస్ కమిటీ డిమాండ్‌కు స్పిరిట్ ఏమంటే, చిన్న ఉదాహరణ, గురుకుల విద్యాలయాల సంస్థ ఉంది దాని ఆధ్వర్యంలో 98 విద్యాసంస్థలు పని చేస్తున్నాయి. 6 పాయింట్ ఫార్ములాను ఇంప్లిమెంట్ చెయ్యడం విషయంలో వారు ఏ మాత్రం పట్టించుకోలేదు. దివాకర రెడ్డిగారు తమ ప్రాంతానికి అన్యాయం జరిగిందని అన్నారు.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం )

నేను కాదనడం లేదు. పూర్తి చెయ్యనివ్వండి. నేను అనేది ఎవరికయినా సరే, ఒక ప్రాంతానికి అన్యాయం జరిగిందని చెప్పేవారు, మరొకరికి అన్యాయం జరగాలని కోరుకోవడం కాదు. అందరికి సమానంగా న్యాయం జరగాలి. అందులో అభ్యంతరం లేదు. కానీ ఈ చర్చ రెలెవెన్స్ 610 జి.వొ గురించి. గిర్‌గ్లానీ కమిషన్ కూడా ఈ జి.వొ ఇంప్లిమెంటేషన్ గురించే వెయ్యబడింది. దానిని డైల్యూట్ చేస్తే మళ్లీ తెలంగాణా సమస్య వెనక్కి పోతుంది. టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లు క్లియర్‌గా ఉండాలి. మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతా ఎంక్వయిరీ చెయ్యవచ్చు. అభ్యంతరం లేదు. టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఖచ్చితంగా ఉండాలి. లేకపోతే న్యాయం జరగదు. ఇష్యూ డైల్యూట్ అవుతుంది. మళ్లీ కొత్తగా వస్తుంది. జి.వొ 610 మీద వచ్చింది కనుక స్పెసిఫిక్‌గా ఉండాలి. ప్రాంతీయమని, పార్టీల పేర్లు

పెట్టి చెప్పడం కరెక్ట్ కాదు. ఇష్యూకు న్యాయం జరగాలంటే టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సెస్, టైం లిమిట్ ఫిక్స్ చేసి, అధికారులు సహకరించకపోతే వారి మీద చర్య తీసుకునేట్లు ఉండాలి. నేను డిమాండ్ చేశాను. హౌస్ కమిటీకి ఛైర్మన్‌గా ఎవరినయినా సరే ప్రతిపక్షం నుండి పెట్టండి. తెలంగాణా ప్రతిపక్ష సభ్యుడయితే ఏ రకమైన అనుమానాలు ఉండవు. టైం బౌండ్‌గా ప్రత్యేకంగా ఫిక్స్ చెయ్యాలని కోరుతున్నాను.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః అధ్యక్షా, 6 పాయింట్ ఫార్ములా రాష్ట్రానికి సంబంధించినది. అన్ని జిల్లాలకు వర్తిస్తుంది. రాయలసీమ కానీ నార్త్ కోస్టల్ కానీ ఎక్కడయినా సరే సక్రమంగా అమలు కావాలి. 610 జి.వొను ఇచ్చారు. దానిని ఇంప్లిమెంట్ చెయ్యాలి. అన్ని జిల్లాలలో చెయ్యాలి. అవకతవకలు జరిగాయని ఒక ప్రాంతం వారు అడిగారు కనుక ఆ జి.వొను ఇచ్చారు. ఎక్కడ తప్పు జరిగినా సవరించాలి. నేను కాదనడం లేదు.

మ 2.00

610 జీఓ ప్రకారం గిర్‌గ్లాని కమీషన్ ఐడెంటిఫై చేసినది ఉంటే రెక్టిఫై చేయండి. కాదనడం లేదు. కానీ ఇతర ప్రాంతాలలో జరిగినవి రెక్టిఫై కాకూడదు అంటే ఎలా? 6 సూత్రాల పథకంలో ఎక్కడ వయొలేషన్ జరిగాయో అక్కడ రెక్టిఫికేషన్ జరిగి తీరవలసిందే. అది పర్యవసానంగా 6 పాయింట్ ఫార్ములా మాత్రమే తప్పకుండా ఉండాలి. రెక్టిఫికేషన్ జరగాలి.

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి (నందికొట్కూరు) :- అధ్యక్షా, హౌస్ కమిటీ కాన్‌స్టిట్యూట్ చేస్తున్నారు కాబట్టి మీ దృష్టికి ఒక విషయం తీసుకు వస్తున్నాను. ఇప్పుడు వాస్తవంగా జోనల్ సిస్టంలో న్యూట్రల్ జోన్ చాలా ఇంపార్టెంట్. ఈ న్యూట్రల్ జోన్‌లో దాదాపుగా రాయలసీమ వారు ఎంతమంది ఉన్నారో లెక్కలు తీయాలి. ఎందుకంటే మా లెక్కల ప్రకారం 0.5 శాతం మాత్రమే ఈ హైదరాబాదులోని డిపార్టుమెంటులలో పని చేస్తున్నారు. వారు కూడా రెండు, మూడు సంవత్సరాలలో రిటైర్ అవుతున్నారు. దానిని కూడా పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఇంకో విషయం తెలంగాణా వారు ఎంతసేపు ఎంప్లాయ్‌మెంట్ విషయం, గవర్నమెంట్‌లో ఉన్నటువంటి ఉద్యోగుల విషయం మాట్లాడుతున్నారు కాని ఈ రోజు తెలంగాణాలో ఉన్నటువంటి ఇండస్ట్రీస్ అబ్జార్బ్ చేస్తున్న ఎంప్లాయీస్ గురించి మాట్లాడడం లేదు. ఈ రోజు తెలంగాణా ఇండస్ట్రీస్‌లో, మెదక్, రంగారెడ్డి, హైదరాబాదు, నల్గొండ, నిజామాబాద్ జిల్లాల్లో వేలాది లక్షలాది మందికి ఉపాధి కలిగిస్తున్నాయి. తెలంగాణాలో ఇండస్ట్రీస్ ఒకవైపు, ఇంకోవైపు అగ్రికల్చర్, ఇరిగేషన్ ద్వారా ఉపాధి కల్పిస్తున్న ఆంధ్ర, సర్కారు జిల్లాల్లో ఉండదా? మధ్యన నలుగుతున్నది రాయలసీమ వాసులే. ముఖ్యంగా మీ దృష్టికి తీసుకువచ్చేది విశాల ఆంధ్ర ఏర్పడిన తరువాత ప్రతి జిల్లాలో ఎంత ఖర్చు పెట్టారు? ఏ స్కీముకు ఎంత ఖర్చు పెట్టారు? ఏ డెవలప్‌మెంట్ కోసం ఎంత ఖర్చు పెట్టారు? లెక్కలు చెప్పవలసిన అవసరం ఉంది. ఉన్న ఇండస్ట్రీస్ రాయలసీమలో మూతపడ్డాయి. ఉన్న ఒకటి, రెండు క్లోజ్ అయ్యి బజారున పడుతూ మళ్లీ హైదరాబాదో, బెంగుళూరో పోయి బ్రతికే పరిస్థితి మా యువకులకు వచ్చింది. దానిని కూడా ఇన్‌క్లూడ్ చేసి మొత్తం హౌస్ కమిటీలో చేర్చి క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం చేయవలసిందిగా రాయలసీమ నిరుద్యోగుల తరఫున కోరుకుంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- అధ్యక్షా, ఈ సభ ఈ రోజు 610 జీఓ మీద జరిగిన చర్చ సందర్భంగా వివిధ ప్రాంతాలలో జాబ్ ఆపర్చ్యునిటీస్ గురించి అక్కడ జరిగే అన్యాయం గురించి మాట్లాడారు. ప్రభుత్వం తరఫున హోం మినిస్టర్ గారు ఆన్సర్ చేశారు. ఒక చిన్న సున్నితమైన విషయాన్ని మాత్రం సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఏదైతే క్యాపిటల్ ఉన్నదో హైదరాబాదు ఉమ్మడి రాష్ట్రం ఏర్పడిన తరువాత దీనిలో నైసర్గిక పరిస్థితుల దృష్ట్యా, అవసరాల దృష్ట్యా ఆంధ్ర ప్రాంతం నుంచి , తెలంగాణా ప్రాంతానికి, రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడడం కాని, ఉద్యోగాలలో చేరడం గాని జరిగింది. ముఖ్యంగా ఇక్కడ ఉన్న రవాణా సదుపాయాలు, విమానాశ్రయం దృష్టిలో పెట్టుకుని పరిశ్రమలు హైదరాబాదులో చుట్టు పక్కల, రంగారెడ్డి జిల్లాలో స్థాపించబడ్డాయి. ఇక్కడున్న వారికి ఉద్యోగాలు రావాలంటే దిక్కు లేని పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఆంధ్రప్రాంతం వారు దోపిడీ చేస్తున్నారని మాట్లాడే విధానాన్ని నేను ఖండిస్తున్నాను. అక్కడ జరుగుతున్న అన్యాయం కూడా నేను చెప్పడానికి వెనుకాడేది లేదు. నేను చెబుతున్నాను. డీ సెంట్రలైజ్ కావాలి. ఈరాష్ట్రంలో డీసెంట్రలైజ్ జరిగి అనేక పట్టణాలను అభివృద్ధి చేయకపోతే మాత్రం ఇక్కడ చాలా అన్యాయం జరుగుతుంది. ఉద్యోగ అవకాశాలు రావు. 6 పాయింట్ ఫార్ములా వల్ల రాష్ట్రం అంతా సమగ్రంగా అభివృద్ధి కావాలి. సమగ్రంగా అన్ని ప్రాంతాలు అభివృద్ధి జరగాలని మేము చెబుతున్నాము.

SRI ASADUDDIN OWAISI: Let us have three Regional Boards for Telangana, Andhra and Rayalaseema. We are agreeable for that. We want Regional Boards to be constituted.

(అంతరాయం)

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి (బాల్కొండ) :- హౌస్ కమిటీ అక్కర లేదు. మూడు రీజియనల్ బోర్డులు పెట్టమనండి.

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి:- 610 జీఓ మీద జరిగిన చర్చను డైల్యూట్ చేస్తున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, హౌస్‌లో ఈ రోజు మనం ప్రధానంగా మాట్లాడేది 6 పాయింట్ ఫార్ములా అందులో 610 జిఓ గురించి మాట్లాడుతున్నాము.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- మీకు ఏమయిందండి? ఎందుకు అందరూ ఒక్కసారి లేచి మాట్లాడతారు? నేను ఎవరికి ఇస్తాను? నేను సిఎమ్ గారిని పిలిచాను. వారు మాట్లాడుతున్నారు. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ప్లీజ్. అధ్యక్షా, దీని ఆరిజన్ ఒక్కసారి చూసుకుంటే మనం అందరమూ ఈ ఇష్యూకి ఎందుకు వచ్చామంటే 6 పాయింట్ ఫార్ములా పొలిటికల్ అగ్రిమెంట్ క్రింద యాజిటేషన్ తరువాత చేయడం 21 సెప్టెంబర్ 1973 లో ఇది ఎనౌన్స్ చేయడం అదే విధంగా 1974 లో 32 కాన్స్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్ ప్రకారం మే 3 వ తేదీన దీనిని చేయడం అదే విధంగా ప్రెసిడెన్షియల్ ఆర్డర్ జిఓ నెంబరు మొత్తం ఇవన్నీ కూడా 1975 లో చేయడం ఇవన్నీ జరిగిన తరువాత 1985 లో ఎవరైతే టిఎన్‌జిఓస్ అందరూ కూడా ఇదంతా కూడా అన్యాయం జరిగింది కాబట్టి రెక్టిఫై చేయాలన్నప్పుడు 610 జీఓ వచ్చింది. ఆరిజన్ ఇది వచ్చిన తరువాత ఇటీవలి కాలంలో మళ్లీ అనుమానం వచ్చింది. అయితే ఆ మధ్య కాలంలో అందరూ వచ్చారు. వెళ్లారు. ఎవరూ మాట్లాడలేదు. ఇప్పుడు మాట్లాడిన మా మిత్రులు చంద్రశేఖర రావు గారు కూడా ఎప్పుడూ చెప్పలేదు. చెప్పినట్లయితే రెక్టిఫై చేసేవారం. వారు ఎప్పుడూ కూడా నా దృష్టికి తేలేదు. ఈ రోజు హోం మినిస్టర్ గారుచెప్పారు. ఇది వాస్తవం. ఇటీవలి కాలంలో గవర్నమెంట్ అన్నప్పుడు చాలా యాక్టివిటీస్, క్రైసిస్ ఉంటాయి. బహుశా అన్ని జీఓలు మన దగ్గరకు వచ్చే

పరిస్థితి ఉండదు.  ఇటీవల రిజర్వేషన్స్ విషయంలో కోర్టులో ఒక డైరెక్షన్ ఇచ్చారు.  మెడికల్ అడ్మిషన్స్ రిజర్వేషన్స్ ఓపెన్ కాంపిటీషన్‌లో వచ్చేది కూడా రిజర్వేషన్‌లో తీసుకోవడం ఆ విధంగా ఏదైతే మేము చేసినది తప్పు అని కోర్టు చెప్పింది.  అధికారులు చెప్పింది మనం చేసింది కరక్టు అన్నప్పుడు హోం మినిస్టర్ గారికి చెప్పి ఒక కమిటీ వేసి మొత్తం వెళ్లండి చేయండి అన్నాము. ఇమీడియట్‌గా వారు చెప్పింది ఇది కరక్టు కాదు కోర్టు చెప్పింది కరక్టు . ఇది చేయాలన్నప్పుడు నేను ఒక్క నిముషం ఆలోచించ లేదు.  క్యాబినెట్‌లో చెప్పాము.  స్పష్టంగా ఆ రోజు డెసిషన్ తీసుకుని వీకర్ సెక్షన్స్‌కు న్యాయం జరగాలి ఇది ఇంప్లిమెంట్ చేయాలి అని ఒక్క కనిముషం కూడా ఆలోచించకుండా ఇమీడియట్‌గా ఇంప్లిమెంట్ చేశాము.

మ. 2.10

అదేమాదిరిగా ఇంజనీరింగ్ కాలేజెస్‌కు సంబంధించి, మెడికల్ కాలేజెస్ విధానంలో రిజర్వేషన్స్ వారు పాటించకుండా  ఓల్డ్ సిస్టమ్ ఫాలో అవుతూ వుంటే, ఆ యిస్యూ క్యాబినెట్ ముందుకువస్తే , అంతకుముందే  మెడికల్ కాలేజెస్ వారు చేసి వున్నందున, ఆలోచించవలసిన పనిలేదని, వారి నుండి గైడ్‌లైన్స్ తీసుకొని, ఇంజనీరింగ్ కాలేజెస్‌లో కూడా  రిజర్వేషన్స్ అదే పద్ధతిలో అమలుచేయవలసిందిగా ఫైనలైజ్ చేశాము.  ఒక్క నిముషం ఆలోచించండి.  ఇటీవల కాలంలో నా దృష్టికి వచ్చింది. గిర్‌గ్లాని గారు కూడా అదే చెప్పారు.  సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం కొన్ని పోస్ట్ డిస్ట్రిక్ట్ పోస్ట్సుగా , కొన్ని పోస్ట్స్ జోనల్‌పోస్ట్సుగా చేయడం, 80 : 20, 70:30, 60: 40,  ఈ రకంగా నిష్పత్తి పెట్టడం జరిగింది.  యల్‌డిసిలకు సంబంధించి ఈక్వల్‌గా ఏ పోస్టులయితే వున్నాయో, అవన్నీ కూడా 80 : 20 క్రింద పెట్టారు.  వోవర్ ఎ పీరియడ్ ఆఫ్ టైమ్  టీచర్స్ శాలరీస్ బాగా పెరిగాయి.  యల్‌డిసికి ఈక్వల్‌గా శాలరీస్ పెరిగాయి.  సెకండరీ గ్రేడ్ టీచర్స్ జోనల్‌గా పోయే పరిస్థితి వస్తే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వ్రాసి, జోనల్‌గా పోకుండా డిస్ట్రిక్ట్ పోస్ట్ క్రింద పెట్టాము.  ఆరోజు రిజర్వేషన్స్‌లో సమస్య వచ్చింది.  70 : 30 శాతం విషయం మా దృష్టికి వస్తే ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా, నేను పర్సనల్‌గా హోం మినిస్టర్ దగ్గరకు పోయి, నాలుగైదు సార్లు రిజర్వేషన్స్ గురించి మాట్లాడి, 32 వేల టీచర్స్ పోస్టులను  ఇందులో యివ్వాలని ఆర్డర్స్ తెప్పించి ఈ రోజు పోస్టింగ్స్ యిస్తున్నామని తెలియజేస్తున్నాను. ఎవరికీ అన్యాయం జరగదు.  80 : 20  పెడితే అన్ని ప్రాంతాలకు న్యాయం జరుగుతుంది.  అన్ని జిల్లాలకు న్యాయం జరుగుతుంది.  ఒక జిల్లాలోని బ్యాక్‌వార్డ్ ప్రాంతాలకు కూడా న్యాయం జరుగుతుంది.  హోంమినిస్టర్‌గారు చెప్పారు, టెక్నికల్‌గా 80 : 20 పెట్టినప్పుడు 20 శాతం రిజర్వ్డు ఫర్ నాన్‌లోకల్స్ అని యింటర్‌ప్రెట్ చేస్తున్నట్లుగా చెప్పారు.  అవగాహన లేకనో, కావాలనో తెలియదు గాని, చాలాచోట్ల అవగాహన లేకనే చేశారు.  ఆసమస్య నా దృష్టికి వస్తే ఆరోజే క్లారిఫికేషన్ యిచ్చి  అందరిని సెన్సిటైజ్ చేయమని , వయొలేట్ చేసిన వారిపై యాక్షన్ తీసుకుంటామని చెప్పి రిమైండర్స్ పంపించాము.  ప్రభుత్వం ఈ యిస్యూలో సిన్సియర్‌గా, సీరియస్‌గా  వుంది.  కొందరు కొన్ని సజెషన్స్ యిచ్చారు.  కొందరు కొన్ని ఐడియాస్ యిచ్చారు. చంద్రశేఖరరావుగారు ఒక మాట చెప్పారు.  అపోజిషన్ పార్టీస్ ముందు పెట్టవలసిందిగా వారు చెప్పారు.  తెలుగుదేశం వారు తక్కువగా ఏమీ ఫైట్ చేయడం లేదు.  మావారు స్పష్టంగా వున్నారు.  ఎక్కడ అన్యాయం జరిగినా వదిలిపెట్టే పరిస్థితి లేదు. హోంమంత్రిగారు చెప్పింది, మిగతావారు చెప్పింది మీరు చూశారు.  నేను పంతాలకు, పట్టింపులకు పోవడంలేదు.  అందరం ఆలోచిద్దాము.  ఎవరికి అన్యాయం జరిగినా రెక్టిఫై చేద్దాము.  సిక్స్ పాయింట్ ఫార్ములాను, 610 జీవోను సిన్సియర్‌గా యింప్లిమెంట్ చేయడానికి గిర్‌గ్లానీ కమిషన్‌ను వేశాము. 2001 సంవత్సరానికి సంబంధించి 34 అంశాలకు సంబంధించి ఎంప్లాయిస్ నుండి డాటా కలెక్ట్ చేయండని అన్నాము.  ఎంప్లాయిస్ స్కూల్ ఎడ్యుకేషన్ నాలుగవ తరగతి నుండి పదవ తరగతి దాకా, ఇంటర్‌మీడియేట్, ఇతర డిటెయిల్స్ మొత్తం, ప్లేస్ ఆఫ్ స్టడీ, డిస్ట్రిక్ట్ , ఊరిపేరు మొదలైనవి అడిగాము.  కొంతమంది వక్రీకరించి పేపర్‌లో వ్రాశారు.  చాలామంది సమాచారం యివ్వలేదు.  నేను ఒకటే చెప్పాను.  ఈసారి శాలరీస్ తీసుకునే ముందు యిన్‌ఫర్‌మేషన్ కలెక్ట్ చేసిన తరువాతనే శాలరీస్ యివ్వండని అన్నాము.  ఆ రకంగా డ్రాయింగ్ అండ్ డిజ్‌బర్సింగ్ అధికారులకు ఆదేశాలిచ్చాము.  సీరియస్‌గా తీసుకుంటే తప్ప సమాచారం రాదని అది కూడా చేశాము.  ఈనెలలోనే సమాచారం అంతా వస్తుంది.  సమాచారం తెప్పించి, కంప్యూటరైజ్  చేసి, హౌస్ కమిటీకి కూడా యిస్తాము.  హౌస్ కమిటీకి గిర్‌గ్లాని కమిషన్ రిపోర్టు, సమాచారం, బయటి సమాచారం కూడా కలెక్ట్ చేసి యిస్తాము. ఎక్కడ అన్యాయం జరిగినా రెక్టిఫై చేస్తున్నాము.  ఈ ప్రభుత్వం

సిన్సియర్‌గా యింప్లిమెంట్ చేసి తీరుతుందని తెలియజేసుకుంటున్నాను. ఇందులో ఎవరికీ అనుమానం వుండవలసిన అవసరం లేదు. చాలా స్పష్టంగా చెప్పాను. వెనుకబడినప్రాంతాలను ముఖ్యంగా అభివృద్ధి చేయవలసిన అవసరం వుంది. రాజకీయాలకు పోకుండా, ఆవేశాలకు పోకుండా అందరం కలిసి ఈ సమస్యకు న్యాయం చేద్దామని, దయచేసి అందరు సహకరించండని మరొకసారి అందరినీ కోరుతున్నాను.

డా. జి. చిన్నారెడ్డి: మేడం స్పీకర్, చిన్న క్లారిఫికేషన్‌కు అవకాశం యివ్వండి.

మేడమ్ స్పీకర్: హౌస్ కమిటీ వేశాము కదా. ఇంకా ఏమి కావాలండీ! నేను అవకాశం యివ్వను.ఇప్పటికే మధ్యాహ్నం 2. 15 అయింది.

*డా. జి. చిన్నారెడ్డి: చిన్న క్లారిఫికేషన్. అవకాశం యివ్వండి అధ్యక్షా. గౌరవ హోం శాఖా మంత్రిగారు, గౌరవ ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పడం జరిగింది. ఏదయితే 20, 30, 40 శాతం నిష్పత్తిలో ఓపెన్ క్యాటగిరీ వుందో, దాన్ని నాన్‌లోకల్‌గా గతంలో ప్రభుత్వ అధికారులే నోటిఫై చేయడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలో కానీ, నల్గొండ జిల్లాలో గాని గత సంవత్సరం జరిగిన డియస్‌సి ద్వారా 30 శాతం పై చిలుకు పోస్టులను నాన్‌లోకల్స్‌కు యివ్వడం జరిగింది. ఈ సంవత్సరం డియస్‌సి జరిగింది. ఫలితాలు రాబోతున్నాయి. నేను ప్రభుత్వాన్ని ఒక విషయం కోరుతున్నాను. క్లియర్‌గా నోటిఫై చేయండి. 20 శాతం మెరిట్ లిస్టుతో నింపిన తరువాతనే మిగతా 80 శాతం ఖాళీలను నింపవలసిందిగా మనవి చేస్తున్నాను. హోం మినిస్టర్ గారు మాట్లాడుతూ యస్‌టిలకుట అన్యాయం జరుగుతున్నందువల్ల 3 వేల యస్‌టి విద్యార్థులకు అడ్మిషన్స్ యిచ్చినట్లుగా చెబుతున్నారు. హైదరాబాదులో 157 యస్‌సి, యస్‌టి బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ ఎయిడెడ్ కాలేజెస్‌లోను, స్కూల్స్‌లోను ఫిలప్ చేయబోతున్నారు. గిర్‌గ్లానీ కమిషన్ రిపోర్టు ప్రకారం బ్యాకలాగ్ పోస్టులన్నీ లోకల్ పీపుల్‌కే యివ్వవలసి వుంది. ఆ రకంగా యివ్వవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారేమో తాము చాలా సిన్సియర్‌గా వున్నట్లుగా చెబుతున్నారు. వారి పేషీలో ఎంతమంది తెలంగాణా పీపుల్ వున్నారో చెప్పమనండి. అంతేకాకుండా ఒక్క విషయం అధ్యక్షా. వారి పేషీ నుండి మొదలుపెడదాము. అక్కడి నుండి యింప్లిమెంట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, 1993లో సిక్స్ పాయింట్ ఫార్ములా అవుట్ డేటెడ్ అయిందని, తీసివేయాలని, ర్యాటిఫికేషన్ కొరకు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు పంపిన మాట వాస్తవమా? ఆ విషయానికి సమాధానం చెప్పమంటే చెప్పకపోతే ఎలా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మేడం స్పీకర్, ఇంద్రసేనారెడ్డిగారు రెయిజ్ చేసిన అంశానికి సమాధానం చెప్పడం మరచిపోయాను. కాంగ్రెస్ వారు మాట్లాడుతున్నారు. 1993లో సిక్స్ పాయింట్ ఫార్ములా అవసరం లేదని చెప్పి మహానుభావులు యిన్‌ఫర్మేషన్ తెప్పించారు. అప్పటి ఛీఫ్ సెక్రటరీ సంతకం కూడా వుంది. 1993లో దాన్ని స్టాల్ చేయాలని చేసి , ఈ రోజు మాట్లాడుతున్నది ఏమిటి? మీకు నైతికతవుందా? మీకు ఆ అర్హత లేదు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: చిన్నారెడ్డిగారు అడిగిన దానికిసంబంధించి గిర్‌గ్లాని కమిషన్ వారు కొన్ని రికమండేషన్స్ యిచ్చారు. హౌస్ కమిటీ రిపోర్టు కొరకు వెయిట్ చేసే పని లేకుండా ఈ ప్రాంతంలో వున్న అసమానతలను కరెక్ట్ చేయడం కోసం

డైరెక్షన్ యిచ్చి యింప్లిమెంట్ చేస్తాము. మిగతావి అనుకున్న ప్రకారం అమలుచేసే అవకాశం వుంటుంది, చేస్తాము అని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: అధ్యక్షా,

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: గోవర్ధనరెడ్డిగారూ, వినండి. మీకు వినే అలవాటు లేదు. కాంగ్రెస్ పార్టీ వారికి మాట్లాడే అలవాటు తప్ప వినే అలవాటు లేదు. వింటే వాస్తవాలు తెలుస్తాయి. ఈ సంవత్సరం కొన్ని టీచర్ పోస్ట్సుకు సంబంధించి ట్రాన్స్‌ఫర్ చేయాలనుకుంటే, అన్నీ క్యాన్సిల్ చేశారు. ఇంటర్‌జోన్ ట్రాన్స్‌ఫర్ ఒక్కటి కూడా కాలేదు. ఆ అనుమానం అవసరం లేదు. నా పేషీలో ఎవరున్నారనేది, ఏ ప్రాంతం వారనేది నేను తెలుసుకోలేదు. మంచి వ్యక్తులను పెట్టుకున్నాను. ఉమామహేశ్వరరావు గారు వరంగల్‌కు చెందిన వారు. ఓవైసీ గారు 24 గంటలు రాజకీయం చేస్తున్నారు. అంతకుతప్ప మరేమీ కనబడడం లేదు. ఓవైసీ గారూ, ఓపెన్ మైండ్‌తో వుండండి. చిన్నారెడ్డిగారు యిప్పుడు మాట్లాడుతున్నారు. సమస్య ఏ విధంగా పరిష్కారం చేయాలి? ఈ ప్రాంతానికి ఎట్లా న్యాయం చేయాలి? రాజకీయాలకు పోకుండా ఎలా ముందుకు పోవాలి? ఇవన్నీ ఆలోచిస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి. దయచేసి యిప్పటికైనా ఆలోచించవలసిందిగా కాంగ్రెస్ పార్టీ వారిని ముఖ్యంగా కోరుతున్నాను.
మ. 2.20

MADAM SPEAKER : All papers deemed to have been laid on the table.

## సభాసమక్షంలో ఉంచిన పత్రము

A copy of the amendment to the A.P. Factories Rules, 1950, issued in GO Ms. No.59, Labour, Employment, Training and Factories (Lab-II) dt. 8-9-2001, as required under Section 115 of the Actories Act, 1948.

MADAM SPEAKER : Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

( The House then adjourned at 2-24 PM to meet again at 8-30 AM on Sunday, the 30th of December, 2001 )